సాక్షి

# నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

## ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి



విద్యార్థులు, అధ్యాపకులతో వీసీ, బాలకిష్టారెడ్డి

**ఏజీవర్సిటీ:** ఉద్యాన వన విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, దీంతో పాటు కృత్రిమ మేధస్సును కూడా ఉపయోగిస్తే తప్పనిసరిగా అనుకున్నది సాధిస్తారని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అన్నారు. గురువారం రాజేంద్రనగర్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'ఉన్నత విద్యలో సాంకేతికత, కృత్రిమ మేధస్సు' అనే అంశంపై సదస్సు జరిగింది. ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ, సమయపాలన కలిగి ఉండాలని, ముఖ్యంగా ఎప్పటికప్పుడు వచ్చే అధునాతన అంశాలపై క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వీసీ దండా రాజిరెడ్డి మాట్లాడుతూ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉన్నత విద్యలో ఆధునిక సాంకేతికతను జోడిస్తూ నూతన బోధన పద్ధతులను మెరుగుపరుచుకుంటూ విద్యార్థులకు కావలసిన అన్ని అంశాలను బోధిస్తుందని అన్నారు.

24/07/2026 | Rajendranagar | Page : 9
Source : https://epaper.sakshi.com/

తెలుగుప్రభ
మన భాష, మన పత్రిక

# అప్‌డేట్ కాకుంటే అవుట్‌డేట్ అవుతారు

## మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు స్కిల్స్ పెంచుకోవాలి

## ఏఐ, సాంకేతికతను అందిపుచ్చుకుని ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలి

## ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి పిలుపు



హైదరాబాద్, జూలై 23 (తెలుగుప్రభ) : వేగంగా మారుతున్న సాంకేతిక ప్రపంచంలో విద్యార్థులు నిరంతరం తమను తాము అప్‌డేట్ చేసుకుంటూ, విభిన్న రంగాల్లో స్కిల్స్ పెంపొందించుకోవాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి పిలుపునిచ్చారు. అప్‌డేట్ అవ్వండి... లేకపోతే అవుట్‌డేట్ అవుతారంటూ ఆయన విద్యార్థులకు సూచించారు. గురువారం శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లోని ఉద్యాన కళాశాల ఆడిటోరియంలో 'ఉద్యాన విద్య: ఉన్నత విద్యలో సాంకేతికత, కృత్రిమ మేధస్సు' అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ సాంకేతికత వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు కాలానికి అనుగుణంగా తమ విజ్ఞానాన్ని నిరంతరం పెంచుకోవాలని బాలకృష్ణా రెడ్డి సూచించారు. ఆవిష్కరణలు, వ్యవస్థాపకతకు ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థులు ఉద్యోగాల కోసం ఎదురు చూసే వారిగా కాకుండా ఉద్యోగాలను సృష్టించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఉద్యాన, వ్యవసాయ రంగాలతో పాటు విమానయానం, అంతరిక్ష సాంకేతికత, కృత్రిమ మేధస్సు, ఆధునిక సాంకేతిక రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఉద్యాన విద్య పూర్తిచేసిన అనంతరం వినూత్న స్టార్టప్‌లను స్థాపించి సమాజానికి సేవలందించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. యూనివర్సిటీ వీసీ దండా రాజిరెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్యలో ఆధునిక సాంకేతికతను సమన్వయం చేస్తూ విశ్వవిద్యాలయం నూతన బోధనా విధానాలను అమలు చేస్తోందన్నారు. సిద్ధాంతపరమైన జ్ఞానంతో పాటు క్షేత్రస్థాయి ప్రాయోగిక శిక్షణను అందిస్తూ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. సదస్సులో రిజిస్ట్రార్ భగవాన్, ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డా.పి. ప్రశాంత్, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయక్రాంతి
VOICE OF TELANGANA

# బహుళ రంగాల్లో నైపుణ్యం సాధించాలి

- ఉద్యోగాలను సృష్టించేవారుగా ఉండాలి
- ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి



హైదరాబాద్, జూలై 23 (విజయక్రాంతి) : వేగంగా మారుతున్న సాంకేతిక ప్రపంచంలో విద్యార్థులు నిరంతరం తమను తాము అప్డేట్ చేసుకుంటూ, బహుళ రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ. బాలకిష్టా రెడ్డి పిలుపునిచ్చారు. కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లోని ఉద్యాన కళాశాల ఆడిటోరియంలో గురువారం నిర్వహించిన ‘ఉద్యాన విద్య: ఉన్నత విద్యలో సాంకేతికత, కృత్రిమ మేధస్సు’ అంశంపై జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్రమశిక్షణ, అంకితభావం, సమయపాలన విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చే ప్రధాన లక్షణాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని, ముఖ్యంగా కృత్రిమ మేధస్సును సమర్థవంతంగా వినియోగించుకుని తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఉద్యాన, వ్యవసాయ రంగాలతో పాటు విమానయానం, అంతరిక్ష సాంకేతికత, ఆధునిక సాంకేతిక రంగాలు, కృత్రిమ మేధస్సు వంటి విభాగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఉద్యోగాల కోసం ఎదురుచూసే వారిగా కాకుండా, ఉద్యోగాలను సృష్టించే వ్యవస్థాపకులుగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యాన విద్యను పూర్తిచేసిన అనంతరం స్టార్టప్లను స్థాపించి, ఆవిష్కరణల ద్వారా సమాజానికి సేవలందించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన విజయానికి మూల సూత్రాలని ఆయన పునరుద్ఘాటించారు.

# అప్‌డేట్ కాకపోతే.. అవుట్‌డేట్ అవుతారు

○ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, వెలుగు:** ఆధునిక యుగంలో విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ తమను తాము అప్‌డేట్ చేసుకుంటూ ఉండాలని, లేదంటే అవుట్‌డేట్ అవుతారని హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకిష్టారెడ్డి సూచించారు. హార్టికల్చర్ వర్సిటీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లో నిర్వహించిన "ఉద్యాన విద్య: ఉన్నత విద్యలో సాంకేతికత, కృత్రిమ మేధస్సు" సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్రమశిక్షణ, అంకితభావం, సమయపాలనతో ఏఐ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కొత్త టెక్నాలజీపై పట్టు సాధించాలన్నారు. కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, పదిమందికి ఉద్యోగాలిచ్చే వ్యవస్థాపకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. హార్టికల్చర్ విద్యతో పాటు వ్యవసాయం, అంతరిక్షం, విమానయానం, ఆధునిక సాంకేతిక రంగాల్లో ఉన్న అపార అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ వర్సిటీ వీసీ దండా రాజిరెడ్డి, రిజిస్ట్రార్ భగవాన్, అసోసియేట్ డీన్ ప్రశాంత్, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# Engg college & 3 biz schools shut in T in 2025-26: TGCHE

Manvi.Vyas@timesofindia.com

**Hyderabad:** Four educational institutes — an engineering college and three business management schools — in Telangana were closed "progressively" by All India Council for Technical Education (AICTE) in the 2025-26 academic year. In other words, these institutes cannot enrol students from the new academic year. However, students already enrolled will be allowed to complete their degrees, officials said on Monday.

Low enrolment, faculty shortage, inadequate infrastructure and failure to meet regulatory standards reportedly pushed the four institutions — Priyadarshini Institute of Science and Technology in Medak, Avanthi's School of Business Management in Hyderabad, NICMAR Institute of Construction Management and Research in Rangareddy, and Sana PG College in Kodad, Nalgonda district —into AICTE's list of institutions approved for "progressive closure" for the 2025-26 academic year, the officials added. Speaking to **TOI**, Telangana Council of Higher Education (TGCHE) chairman Prof V Balakista Reddy said the closures were mainly driven by changing student preferences and the"inability of some institutions to keep pace with quality expectations."

## REGULATORY GAPS: AICTE

- Four Telangana institutes closed by AICTE (2025-26)
- No fresh admissions from new academic year
- Existing students to complete courses
- Closure due to low enrolment & staff shortage
- Infrastructure and compliance gaps cited
- TGCHE to focus on quality reforms (NEP 2020)

**'Multiple challenges'**

"Students today look for good placements, quality faculty, infrastructure and industry-oriented education. If colleges fail to provide these, admissions naturally decline. Once student strength falls, institutions face multiple challenges in sustaining themselves," he said.

He said AICTE typically weighs low enrolment, faculty shortages, poor laboratory and infrastructure standards, and other regulatory gaps before approving a closure. He added that only one engineering college from Telangana figured in the list and said that should not be read as a sign of weakness in the state's engineering education sector.

A representative of one of the affected management institutes told **TOI** the institution did not apply for closure, but received the order after failing to attract any fresh students. The TGCHE chairman clarified that progressive closure does not affect students already enrolled, who would be allowed to complete their courses. He added that TGCHE would continue to focus on curriculum modernisation, industry partnerships, faculty development, research, innovation and skill development in line with the National Education Policy 2020 to improve quality and employability in higher education.

సాక్షి
శుక్రవారం
31-7-2026

# డిగ్రీలో 2 లక్షల సీట్లు ఖాళీ

- ప్రభుత్వ కాలేజీల్లోనూ అంతే..
- వచ్చే వారం స్పాట్ అడ్మిషన్లు
- స్థానికేతరులకు అవకాశం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో డిగ్రీ కళాశాలల్లో సీట్లు భారీగా మిగిలిపోయాయి. ఇప్పటికే 'దోస్త్'అన్ని దశల కౌన్సెలింగ్ పూర్తయింది. తాజాగా ప్రత్యేక కౌన్సెలింగ్ కూడా చేపట్టారు. అయినా నామమాత్రపు స్పందనే వచ్చింది. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీలు 783 ఉన్నాయి. వీటిలో 3,73,149 సీట్లు ఉండగా, మూడు దశల కౌన్సెలింగ్‌ల్లో 1,15,433 మంది ప్రవేశాలు పొందారు. ప్రత్యేక కౌన్సెలింగ్‌లో 53,967 మందికి సీట్లు కేటాయించారు. అయితే ఎంతమంది చేరతారో మరో వారం రోజులైతేగానీ తెలియదు. ప్రత్యేక దశలో కేటాయించిన సీట్లను కలుపుకుంటే, మొత్తంగా 1,69,400 సీట్లు భర్తీ అయినట్టు. ఇంకా 203749 సీట్లు మిగిలిపోయాయి.

**ప్రభుత్వ కాలేజీల్లోనూ అంతంతే..**

ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోనూ ప్రవేశాలు సాధారణ స్థాయిలోనే ఉన్నాయి. 152 కాలేజీల్లో 95,940 సీట్లు ఉంటే, ప్రత్యేక కౌన్సెలింగ్‌తో కలుపుకుని 56,839 మంది చేరారు. ఇంకా 39,101 సీట్లు మిగిలిపోయాయి. ప్రభుత్వం డిగ్రీ కోర్సులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినా ఫలితం కన్పించలేదు. ఈ ఏడాది నుంచి డిగ్రీ సిలబస్ మారుస్తామని, ఇంజనీరింగ్ విద్యతో సమానంగా ప్రాక్టికల్ నాలెడ్జ్ అందిస్తామని ప్రభుత్వం తెలిపింది. క్షేత్రస్థాయిలో ఇది కార్యాచరణలోకి రాకపోవడంతో విద్యార్థులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లోని డిగ్రీ కాలేజీల్లో మౌలిక వసతుల కొరత, లేబొరేటరీలు సరిగా లేకపోవడంతో సైన్స్ గ్రూపుల్లో ప్రవేశాలు మందకొడిగానే ఉన్నాయి. డిగ్రీ చదువుతూనే ఉపాధి అవకాశాలు కల్పించే కోర్సులను ఎంచుకునేందుకు రాజధాని పరిసర ప్రాంతాలు అనువుగా ఉంటాయని భావిస్తుండటంతో గ్రామీణ ప్రాంతాల్లోని కాలేజీల్లో ప్రవేశాలు 40 శాతానికి పడిపోయాయి.



**బీకాంకే డిమాండ్**

విద్యార్థులు ఎక్కువగా బీకాం కోర్సుల్లో చేరుతున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకూ 1,15,433 సీట్లు కేటాయిస్తే, 42,019 మంది బీకాంలోనే చేరారు. ప్రత్యేక కౌన్సెలింగ్‌లో మరో 17,335 సీట్లు కేటాయించారు. బీకాంలో కంప్యూటర్ అనుసంధానం కూడా ఉండటంతో ఈ కోర్సులో చేరేవారు పెరుగుతున్నారు. తర్వాత స్థానంలో బీఎస్సీ లైఫ్ సైన్స్, ఫిజికల్ సైన్స్ కోర్సులున్నాయి.

### స్థానికేతరులకూ అవకాశం

డిగ్రీలో సీట్లు మిగిలిపోతున్న నేపథ్యంలో స్థానికేతరులకూ అవకాశం కల్పిస్తాం. ప్రత్యేక దశ ముగియడంతో, సీట్లు పొందిన వాళ్లు ఎంత మంది చేరతారో చూస్తాం. వచ్చే వారం స్పాట్ అడ్మిషన్లు ఉంటాయి. ఈ దశలో స్థానికేతరులు కూడా చేరొచ్చు. దీనివల్ల గత ఏడాది 23 వేలకుపైగా స్థానికేతరులకు డిగ్రీ కోర్సుల్లో చేరే వీలు కలిగింది.

– ప్రొ. వి.బాలకిష్టారెడ్డి,
ఉన్నత విద్యామండలి చైర్మన్

FRIDAY 31 JULY 2026 | THE HANS INDIA | HYDERABAD

# DOST special phase allotments released

HANS NEWS SERVICE
HYDERABAD

**TGCHE releases degree seat allocations for 53,967 candidates, instructing successful applicants to complete online self-reporting by August 1**

TELANGANA Council of Higher Education (TGCHE) and the Commissioner of Collegiate Education (CCE), Degree Online Services, Telangana (DOST), announced the special phase seat allotment on Thursday. TGCHE Chairman and DOST Convener V Balakista Reddy, alongside Commissioner of Collegiate Education A Sridevasena, declared the special phase allocations. Officials stated that 44,179 candidates were allotted seats based on their first priority choices, while 9,788 candidates secured seats against their second and lower priorities. However, 3,723 applicants exercised web options but failed to secure seat allotment due to specifying limited web options.

Out of 57,690 candidates who exercised web options in the Special Phase, Commerce emerged as the most sought-after stream with 23,516 students opting for it, followed by Physical Sciences with 10,988, Life Sciences with 10,316, Arts with 9,116, and other streams accounting for 31 candidates, bringing the total number of allocated seats to 53,967.

TGCHE informed that candidates allotted seats will receive an SMS on their registered mobile numbers. Applicants can access seat allotment details through candidate logins on the DOST website and via WhatsApp on demand.

All candidates securing seats in the Special Phase must reserve their allotment through online self-reporting between 30 July and 1 August by paying Rs 500 or Rs 1,000 in the DOST candidate login portal. Students allotted to Government Degree Colleges or University Colleges who are provisionally eligible for ePASS fee reimbursement following caste and income certificate verifications need not pay any amount during online self-reporting.

Furthermore, self-reported candidates will receive a CCOTP via SMS on their registered mobile numbers. TGCHE instructed candidates who have self-reported online during the Special Phase to physically report to their respective allotted colleges from 31 July to 1 August by submitting their CCOTP. Candidates failing to report physically within the stipulated timeframe shall forfeit their allotted and self-reported degree seats.

దిశ
శుక్రవారం, జులై 31, 2026

# నేటి నుంచి కౌన్సెలింగ్

- టీజీఈఏపీసెట్ ఫైనల్ ఫేజ్..
- 22,972 సీట్ల భర్తీ కోసం




**దిశ, తెలంగాణ బ్యూరో:** టీజీఈఏసీసెట్ ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ నేటి నుండి ప్రారంభం కానుంది. గతంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి కాని వారి కోసం ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, స్లాట్ బుకింగ్ కు అవకాశం కల్పించారు. ఆగస్టు1న సర్టిఫికెట్ వెరిఫికేషన్, ఆగస్టు 1, 2 తేదీల్లో వెబ్ ఆప్షన్ల నమోదు, ఆగస్టు 5న సీట్ల కేటాయింపు ఉంటుందని కన్వీనర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ముగిసిన రెండో విడత కౌన్సెలింగ్ వివరాలను పరిశీలిస్తే.. మొత్తం 94,424 ఇంజినీరింగ్ సీట్లు అందుబాటులో ఉండగా, రెండో విడతలో 80,167 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించారు. అయితే సీట్లు పొందిన వారిలో 71,452 మంది మాత్రమే సంబంధిత కాలేజీల్లో రిపోర్ట్ చేసి తమ అడ్మిషన్లను కన్ఫర్మ్ చేసుకున్నారు. దీంతో మిగిలిపోయిన 22,972 సీట్లను ఈ తుదివిడత కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయనున్నారు. విద్యార్థులు మంచి కళాశాల, నచ్చిన కోర్సులో సీటు పొందేందుకు వీలుగా వీలైనన్ని ఎక్కువ వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకోవాలని కన్వీనర్ శ్రీదేవసేన సూచించారు. హెల్ప్ లైన్ కేంద్రాల వివరాలు, పూర్తి సమాచారం కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ https://tgeapcet.nic.in ను సంప్రదించాలని పేర్కొన్నారు.

మన తెలంగాణ
శుక్రవారం 31, జులై 2026

# దోస్త్ ప్రత్యేక విడతలో 53,967 సీట్ల కేటాయింపు

## పరిమితంగా ఆప్షన్లు ఇవ్వడంతో 3,723 మందికి లభించని సీట్లు

మన తెలంగాణ/హైదరాబాద్: దోస్త్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్‌లో కొత్తగా 53,967 మంది విద్యార్థులకు డిగ్రీ కాలేజీల్లో సీట్లు కేటాయించారు. సీట్లు పొందిన విద్యార్థులు ఆగస్టు 1వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడంతోపాటు ఆయా కళాశాలల్లో అవసరమైన సర్టిఫికెట్లు అందజేసి రిపోర్ట్ చేయాలని ఉన్నత విద్యామండలి చైర్మన్, దోస్త్ కన్వీనర్ వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. రిపోర్ట్ చేయని విద్యార్థుల సీటు రద్దవుతుందని స్పష్టం చేశారు. దోస్త్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్‌లో 57,690 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. పరిమితంగా వెబ్ ఆప్షన్లు నమోదుకున్న 3,723 మంది విద్యార్థులకు సీట్లు లభించలేదని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో 3,73,149 సీట్లు అందుబాటులో ఉండగా, మూడు విడతల్లో కలిపి 1,15,433 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. ప్రత్యేక విడత కౌన్సెలింగ్‌లో 53,967 మందికి సీట్లు కేటాయించారు.

| ఫ్యాకల్టీ వారీగా డిగ్రీ సీట్ల కేటాయింపు వివరాలు | | |
|---|---|---|
| కామర్స్ | : | 23,516 |
| ఫిజికల్ సైన్స్ | : | 10,988 |
| లైఫ్ సైన్సెస్ | : | 10,316 |
| ఆర్ట్స్ | : | 9,116 |
| ఇతర కేటాయింపులు | : | 11 |
| **మొత్తం సీట్ల కేటాయింపు** | : | **53,967** |

# నేటినుంచి తుదివిడత ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

## అందుబాటులో 22,972 సీట్లు

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో ఇంజనీరింగ్ తుది విడత కౌన్సెలింగ్ నేటి నుంచి ప్రారంభం కానున్నది. అర్హులైన విద్యార్థులు 31న స్లాట్ బుకింగ్ చేసుకుని ఆగస్టు 1న సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకావాలి. ఆగసు 1,2 తేదీల్లో వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. 5న తుది విడత సీట్లు కేటాయించనున్నట్లు టిజి ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన వెల్లడించారు. రాష్ట్రంలో కన్వీనర్ కోటా కింద 94,424 సీట్లు అందుబాటులో ఉండగా, రెండో విడతలో 80,167 సీట్లు కేటాయించారు. అందులో 71,452 మంది విద్యార్థులు రిపోర్టింగ్ చేయగా, 22,972 సీట్లు ఖాళీగా మిగిలాయి. ఈ సీట్లను తుది విడత కౌన్సెలింగ్‌లో భర్తీ చేయనున్నారు.

నవతెలంగాణ
శుక్రవారం 31 జులై 2026

# దోస్త్ స్పెషల్ ఫేజ్ లో 53,967 సీట్లు కేటాయింపు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

దోస్త్ స్పెషల్ ఫేజ్ లో 53,967 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించారు. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మెన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమీషనర్ ఎ.శ్రీదేవసేన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వీరిలో మొదటి ప్రాధాన్యత ద్వారా సీట్లు పొందిన అభ్యర్థులు 44,179. రెండవ ప్రాధాన్యత, ఇతర ప్రాధాన్యత ద్వారా సీట్లు పొంది అభ్యర్థులు 9,788 మంది ఉన్నారు. విద్యార్థులు తమ వాట్సప్ ద్వార సీట్ల కేటాయింపు వివరాలను పొందవచ్చు. సీట్లు పొందిన అభ్యర్థులందరూ ఈ నెల 30 నుంచి ఆగస్టు ఒకటి వరకు అభ్యర్థుల రూ.500 లేదా రూ.1,000 చెల్లించి ఆన్ లైన్ సెల్ఫ్-రిపోర్టింగ్ పూర్తి చేసి తమ సీటును రిజర్వ్ చేసుకోవాలి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు/ విశ్వవిద్యాలయ కళాశాలల్లో సీటు పొందిన అభ్యర్థులు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. ఆన్ లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ అనంతరం అభ్యర్థులు ఈ నెల 31 నుంచి ఆగస్టు 1వ తేదీ వరకు సంబంధిత కళాశాలలో తప్పనిసరిగా హాజరై (రిపోర్ట్ చేసి)ప్రవేశ ప్రక్రియను పూర్తి చేయాలి. ఆ లోపు కళాశాలకు రిపోర్ట్ చేయని పక్షంలో, అభ్యర్థికి కేటాయింపుంచిన సీటు రద్దు చేయబడుతుంది.

# నేటి నుంచి ఐసెట్ కౌన్సెలింగ్

## సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఐ సెట్-2026 కౌన్సెలింగ్‌ను శుక్రవారం నుంచి ప్రారంభించనున్నారు. ఆగస్టు 5 వరకు ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి ఆగస్టు 5 వరకు వివరాలను తెలుపుతూ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. సీటు పొందిన విద్యార్థులు ఆగస్టు 11 నుంచి 14 వరకు కాలేజీల్లో చేరాలని ఆమె సూచించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరంలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌ను నేటి(శుక్రవారం) నుంచి ప్రారంభించనున్నారు. శనివారం సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. ఆగస్టు 1, 2 తేదీల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించినట్టు శ్రీదేవసేన తెలిపారు. ఆగస్టు 5న సీట్లు కేటాయిస్తారు.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, బుధవారం 29 జూలై 2026

# అదనపు ఫీజులు వసూలు చేసే అధికారం కాలేజీలకు లేదు

## ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులే తీసుకోవాలి • ఇంజినీరింగ్ కాలేజీలకు టీఏఎఫ్ఆర్సీ వార్నింగ్

హైదరాబాద్, జూలై 28 (నమస్తే తెలంగాణ): నిబంధనలు ఉల్లంఘించి అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న ఇంజినీరింగ్ కాలేజీలకు తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) గట్టి హెచ్చరికలు జారీచేసింది. విద్యార్థుల నుంచి అదనపు ఫీజులు వసూలు చేయడం చట్ట విరుద్ధమని, ఇలా వసూలు చేసే కాలేజీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ మేరకు రాష్ట్రంలోని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ ఇంజినీరింగ్ కాలేజీలకు మంగళవారం టీఏఎఫ్ఆర్సీ నోటీసులు జారీచేసింది. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కన్నా అదనంగా వసూలు చేయరాదని కమిటీ స్పష్టంచేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే రూ. 2లక్షలు (ప్రతి విద్యార్థి) వరకు జరిమానా విధిస్తామని టీఏఎఫ్ఆర్సీ హెచ్చరించింది.

### 'నమస్తే' కథనంతో కదలిక

రాష్ట్రంలో ఇంజినీరింగ్ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుండగా, సీట్లు వచ్చిన విద్యార్థులు కాలేజీల్లో రిపోర్ట్ చేస్తున్నారు. రిపోర్టింగ్ చేసేందుకు వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి కాలేజీలు అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. అడ్మిషన్ ఫీజు, ఎన్‌బీఏ ఫీజు, స్పెషల్ ఫీజు, కెరీర్ డెవలప్‌మెంట్ ఫీజు, యూనిఫామ్ ఫీజు, క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ఫీజుల పేరిట అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నాయి. కనిష్ఠంగా రూ.10, గరిష్ఠంగా రూ.49వేలు గుంజుతున్నాయి. ఇదే విషయంపై ఈ నెల 26న 'ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజులుం' శీర్షికతో కథనం ప్రచురితమయ్యింది. పలు కాలేజీల్లో ఎలా దోపిడీ జరుగుతున్నదో కొన్ని ఉదాహరణలు ప్రస్తావించింది. దీంతో టీఏఎఫ్ఆర్సీ స్పందించి మంగళవారం కాలేజీలకు నోటీసులు జారీచేసింది. విద్యార్థుల నుంచి ఏ పేరుతోను అదనపు రుసుములు వసూలు చేసే అధికారం కాలేజీలు, విద్యాసంస్థలకు లేదని టీఏఎఫ్ఆర్సీ స్పష్టం చేసింది. ఇలా వసూలు చేసే ఫీజులను క్యాపిటేషన్ ఫీజులుగా పరిగణిస్తామని హెచ్చరించింది. ఒకవేళ అదనపు ఫీజులు వసూలు చేస్తే తల్లిదండ్రులు, విద్యార్థులు తగు ఆధారాలు, డాక్యుమెంట్లతో టీఏఎఫ్ఆర్సీ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నది.

## ఎడ్‌సెట్ వెబ్ కౌన్సెలింగ్ పొడిగింపు

హైదరాబాద్, జూలై 28 (నమస్తే తెలంగాణ): రెండేండ్ల బీఈడీ కోర్సుల్లో సీట్ల భర్తీకి నిర్వహించే ఎడ్‌సెట్ మొదటి విడత వెబ్ కౌన్సెలింగ్‌ను పొడిగించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు ఆగస్టు 3 వరకు అవకాశం కల్పించారు. ఆగస్టు 7 నుంచి 10 వరకు వెబ్ ఆప్షన్లు ఎంచుకోవచ్చని, 11న వెబ్ ఆప్షన్ల ఎడిటింగ్, ఆగస్టు 16న సీట్ల కేటాయిస్తామని ప్రవేశాల కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి తెలిపారు. సీట్లు పొందిన వారు ఆగస్టు 17 నుంచి 20 లోగా కాలేజీల్లో రిపోర్ట్ చేయాలన్నారు.

దిశ మంగళవారం, జులై 28, 2026

# 31 నుంచి ఐసెట్ కౌన్సెలింగ్

- అగస్టు 11న మొదటి విడత సీట్ల కేటాయింపు

**దిశ, తెలంగాణ బ్యూరో:**

రాష్ట్రంలోని యూనివర్సిటీలు, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీఐసెట్-2026 అడ్మిషన్ల కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది. సోమవా రం రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో షెడ్యూల్ ను ఖరారు చేశారు. మొదటి విడతలో భాగంగా జులై 31 నుంచి ఆగస్టు 5 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, స్లాట్ బుకింగ్‌కు అవకాశం కల్పించారు. ఆగస్టు 1 నుంచి 5 వరకు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్, ఆగస్టు 3 నుంచి 8 వరకు వెబ్‌ఆప్షన్ల ఎంపిక ఉంటుంది. ఆగస్టు 11న లేదా అంతకు ముందు మొదటి విడత సీట్ల కేటాయింపు చేయనున్నారు. ఆగస్టు 11 నుంచి 14 వరకు ట్యూషన్ ఫీజు చెల్లింపు, సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం కల్పించారు. యూనివర్సిటీలు, ప్రైవేట్ అన్-ఎయిడెడ్ కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ స్పాట్ అడ్మిషన్ల మార్గదర్శకాలను ఆగస్టు 24న అధికారిక వెబ్‌సైట్‌లో విడుదల చేయనున్నారు. అభ్యర్థులు మరిన్ని వివరాలకు అధికారిక వెబ్‌సైట్ https://tgicet.nic.inను చూడాల్సిందిగా సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన కోరారు. మొదటి విడతలో హాజరుకాని వారి కోసం ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్, ఫీజు చెల్లింపు ఆగస్టు 17న, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆగస్టు 18న, వెబ్ ఆప్షన్ల నమోదుకు ఆగస్టు 18 నుంచి 19 వరకు అవకాశం కల్పించారు. ఆగస్టు 22న లేదా అంతకు ముందు చివరి విడత సీట్ల కేటాయింపు ఉంటుంది.

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, మంగళవారం 28 జూలై 2026

## 31 నుంచి ఐసెట్ వెబ్ కౌన్సెలింగ్

హైదరాబాద్, జూలై 27 (నమస్తే తెలంగాణ) : ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించే ఐసెట్ వెబ్ కౌన్సిలింగ్ ఈ నెల 31 నుంచి ప్రారంభంకానున్నది. మొత్తం రెండు విడతల్లో కౌన్సిలింగ్ నిర్వహించనుండగా, మొదటి విడత కౌన్సిలింగ్ 31 నుంచి, తుది విడత కౌన్సిలింగ్ ఆగస్టు 17 నుంచి నుంచి ప్రారంభంకానున్నాయి. ఐసెట్ అడ్మిషన్స్ కమిటీ సమావేశాన్ని ఇటీవలే నిర్వహించగా.. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీ దేవసేన సహా పలువురు ఉన్నతాధికారులు కౌన్సెలింగ్‌పై సమగ్రంగా చర్చించి, షెడ్యూల్ ఖరారుచేశారు. రెండు విడతల కౌన్సెలింగ్ పూర్తయిన విద్యార్థులు ఆగస్టు 22 నుంచి 25 వరకు కళాశాలల్లో రిపోర్ట్ చేయాలని సూచించారు. ఆగస్టు 24న స్పాట్ అడ్మిషన్ల మార్గదర్శకాలను https ://tsicet. nic. in వెబ్‌సైట్‌లో విడుదలచేస్తామని ప్రకటించారు.

## 31 నుంచి ఐసెట్ కౌన్సెలింగ్

### ఆగస్టు 3 నుంచి వెబ్ ఆప్షన్లు ప్రారంభం

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో ఎంబీఏ, ఎంసీఏ సీట్ల భర్తీకి ఈ నెల 31వ తేదీ నుంచి ఐసెట్ కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. రెండు విడతల కౌన్సెలింగ్ ద్వారా కన్వీనర్ కోటా సీట్లను భర్తీ చేస్తారు. ఈ మేరకు ఐసెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన సోమవారం షెడ్యూల్ విడుదల చేశారు. తొలి విడత కౌన్సెలింగ్ ఈ నెల 31న ప్రారంభమై.. ఆగస్టు 14వ తేదీతో ముగుస్తుంది. చివరి విడత కౌన్సెలింగ్ ఆగస్టు 17-25వ తేదీ వరకు కొనసాగనుంది. ఆగస్టు 24న స్పాట్ ప్రవేశాలకు మార్గదర్శకాలు జారీ చేస్తారు. ఐసెట్‌లో ఈ సారి 46,654 మంది కౌన్సెలింగ్ ద్వారా సీట్లు పొందనున్నారు. గత విద్యా సంవత్సరం(2025-26)లో 287 ఎంబీఏ కళాశాలల్లో మొత్తం 40,601 సీట్లు ఉండగా... కన్వీనర్, బీ కేటగిరీ కలిపి 35,141 సీట్లు భర్తీ అయ్యాయి. ఇక 80 ఎంసీఏ కళాశాలల్లో 9,360 సీట్లుండగా.. వాటిల్లో 5,420 సీట్లు నిండాయి. ఈ సారి ఓయూ అధికారులు తమ పరిధిలోని 12 కళాశాలల్లో సుమారు 1,400 ఎంబీఏ సీట్లకు కోత పెట్టడంతో.. ఈ సీట్ల సంఖ్య కొంత తగ్గవచ్చని సమాచారం.

**తొలి విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ ఇదీ...**

- ★ ఈ నెల 31 నుంచి ఆగస్టు 5 వరకు: ధ్రువపత్రాల పరిశీలనకు స్లాట్ బుకింగ్
- ★ ఆగస్టు 1–5వ తేదీ వరకు: ధ్రువపత్రాల పరిశీలన
- ★ 3–8వ తేదీ వరకు: వెబ్ ఆప్షన్ల నమోదు
- ★ 11వ తేదీ లోపు: సీట్ల కేటాయింపు
- ★ 11–14 వరకు: ఫీజు చెల్లింపు, సెల్ఫ్ రిపోర్టింగ్

## జేఎన్‌టీయూహెచ్‌లో 21 అత్యాధునిక ప్రయోగశాలల ఏర్పాటు

ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రయోగాత్మక బోధన అందించాలన్న లక్ష్యంతో హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం(జేఎన్‌టీయూ) అధికారులు వినూత్న పంథాను అనుసరిస్తున్నారు. మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగం విద్యార్థులకు అంతర్జాతీయ నైపుణ్యాలు నేర్పించేందుకు అత్యాధునిక ప్రయోగశాలలను అందుబాటులోకి తీసుకురానున్నారు. జేఎన్‌టీయూలో కొనసాగుతున్న పరిశోధనలను పరిశీలించిన బజాజ్ ఆటో సంస్థ రూ.18 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన 21 ప్రయోగశాలల ఏర్పాటుకు ముందుకొచ్చింది. ఈ మేరకు జేఎన్‌టీయూలో బజాజ్ ఆటో సంస్థ ప్రతినిధులు, జేఎన్‌టీయూ అధికారులు ఈ నెల 29(బుధవారం)న అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నారు.

**ఆటోమొబైల్ రంగంపై శిక్షణ..:** చదువులో భాగంగా ఆటోమొబైల్ రంగంలో వివిధ యంత్రాలు, వస్తువులు, విద్యుత్ బ్యాటరీలతో నడిచే ఆటోల తయారీ పరిజ్ఞానాన్ని కొత్తగా ఏర్పాటు చేయబోయే ప్రయోగశాలల్లో నేర్పిస్తారు. ఆటోల విడిభాగాలు సహా విద్యుత్ బ్యాటరీల సర్క్యూట్లు, డిజిటల్ సాంకేతికతకు సంబంధించిన పరికరాలు, వస్తువులతో నిపుణుల ఆధ్వర్యంలో విద్యార్థులతోనే ప్రయోగాలు చేయించనున్నారు.

మన తెలంగాణ
సోమవారం 27, జులై 2026

# 4,221 ఎంటెక్ సీట్లు భర్తీ

## తొలి విడత పిజిఇసెట్ సీట్ల కేటాయింపు పూర్తి

మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో ఎం.టెక్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన పిజిఇసెట్ తొలి విడత కౌన్సెలింగ్‌లో 4,221 సీట్లు కేటాయించారు. కన్వీనర్ కోటాలో మొత్తం 5,338 సీట్లు అందుబాటులో ఉండగా, 7,750 మంది వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నట్లు ప్రవేశాల కన్వీనర్ ఐ.పాండురంగారెడ్డి పేర్కొన్నారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 27 నుంచి 30 వరకు కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాలని అన్నారు. రిపోర్టింగ్ సమయంలోనే ఆయా కాలేజీల్లో విద్యార్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

మన తెలంగాణ
శనివారం 25, జులై 2026

## యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీల్లో

# భారీగా మిగులుతున్న సీట్లు

### ఈసారి మూడో వంతు సీట్లు ఖాళీ

మనతెలంగాణ/హైదరాబాద్ : ఒకప్పుడు ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల లేదా విశ్వవిద్యాలయ పరిధిలోని ప్రాంగణంలో (యూనివర్సిటీ క్యాంపస్) సీటు వస్తే అదొక గొప్ప గుర్తింపు. కానీ ఇప్పుడు కాలం మారింది. ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలల్లో చేరేందుకు విద్యార్థులు పెద్దగా ఆసక్తి చూపకపోవడం తీవ్ర చర్చనీయాంశమవుతోంది. ఏటా కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తవుతున్నా.. సర్కారీ కళాశాలల్లో వందలాది సీట్లు ఖాళీగా ఉండిపోతున్నాయి. రెండో విడత ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో మొత్తం 21 యూనివర్సిటీ కళాశాలల్లో 6,437 సీట్లు అందుబాటులో ఉండగా, 4,853 సీట్లు (75.4 శాతం) కేటాయించారు. 1584 సీట్లు ఖాళీగా మిగిలాయి. అలాగే ఒక ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో 214 సీట్లు అందుబాటులో ఉండగా, 56 సీట్లు (26.2 శాతం) మాత్రమే భర్తీ అయ్యాయి. 158 సీట్లకు కేటాయింపు జరగలేదు. ప్రస్తుతం విద్యార్థులు, తల్లిదండ్రులు ఎక్కువగా కంప్యూటర్ సైన్స్ (సిఎస్ఇ), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ వంటి ఐటీ అనుబంధ కోర్సులపైనే ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రైవేటు కళాశాలల్లో వేల సంఖ్యలో సిఎస్ఇ సీట్లు అందుబాటులో ఉండటం, కోర్సు పూర్తికాగానే క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా ఐటీ ఉద్యోగాలు వస్తుండటంతో ఎక్కువ మంది అటువైపు మొగ్గు చూపుతున్నారు. కాగా, రెండో విడత కౌన్సెలింగ్‌లో రెండు ప్రైవేట్ యూనివర్సిటీలలో 1,386 సీట్లు అందుబాటులో ఉండగా, 1,384 సీట్లు(99.9 శాతం) కేటాయించగా, 2 సీట్లు మాత్రమే ఖాళీగా మిగిలాయి. 152 ప్రైవేట్ కళాశాలల్లో 86,387 సీట్లు అందుబాటులో ఉండగా, రెండు విడతల్లో 73,874 సీట్లు(85.5 శాతం)కేటాయించారు.

నవతెలంగాణ
శనివారం 25 జులై 2026

# చాకలి ఐలమ్మ వర్సిటీ రిజిస్ట్రార్ గా మల్లేశం



**నవతెలంగాణ-ఉస్మానియాయూనివర్శిటీ**

తెలంగాణ ఉన్నత విద్యా రంగంలో విశిష్ట ముద్ర వేసిన ప్రొఫెసర్ గడ్డం మల్లేశం చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఓయూ విద్యుత్ ఇంజినీరింగ్ విభాగనికి చెంధిన ప్రొ. గడ్డం మల్లేశం 24 ఏండ్లు బోధన, పరిశోధన, పరిపాలనా, పారిశ్రామిక అనుభవంతో అధ్యాపకులకు మార్గదర్శిగా ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, బొల్లేపల్లి గ్రామంలోని నిరుపేద రైతు కుటుంబంలో గడ్డం. ఎల్లయ్య, ముత్తమ్మ దంపతులకు ప్రొ. మల్లేశం జన్మించారు. తన చిన్నతనం నుంచే కృషి, పట్టుదల, క్రమశిక్షణ, అంకితభావం, ప్రతిభతో ప్రపంచ స్థాయి విద్యావేత్తగా ఎదిగి వేలాది మంది యువతకు స్ఫూర్తిగా నిలిచారు. పాఠశాల విద్యను సర్వేల్ ఆశ్రమ పాఠశాలలో పూర్తి చేశారు. ఉన్నత విద్య కోసం ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలో చేరి బీఈ పూర్తి చేశారు. భారతదేశ అత్యున్నత విద్యాసంస్థ ఐఐటీ ఢిల్లీలో ఎం.ఈ, పీహెచ్.డి. పూర్తిచేశారు. అమెరికాలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన, ప్రతిష్ఠాత్మక యేల్ యూనివర్సిటీలో పోస్ట్-డాక్టరల్ ఫెలోషిప్ పూర్తి చేసి అంతర్జాతీయ స్థాయిలో తన పరిశోధనా ప్రతిభను చాటుకున్నారు. బొల్లేపల్లి నుంచి కనెక్టికట్ యేల్ యూనివర్శిటీ దాకా తన విద్య, పరిశోధనా ప్రస్థానం ఎంతో మంది పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ క్రీడాకారుడిగా, జాతీయ స్థాయి అథ్లెట్‌గా పలు పోటీల్లో పాల్గొని ప్రశంసలు అందుకున్నారు. విశ్వవిద్యాలయ పరిపాలనలో సమర్థ నాయకత్వం ఓయూలో అనేక కీలక పరిపాలనా బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారు. ప్రొఫెసర్ మల్లేశం.. డీన్, డెవలప్మెంట్ అండ్ యూజీసీ అఫైర్స్, డైరెక్టర్, యూనివర్సిటీ ఎలక్ట్రికల్ డివిజన్, చైర్‌పర్సన్, బోర్డ్ ఆఫ్ స్టడీస్, విభాగాధిపతి, విద్యుత్ ఇంజినీరింగ్ విభాగం, IEEE హైదరాబాద్ సెక్షన్ పీఈస్ జాయింట్ చాప్టర్ వైస్-చైర్, జనరల్ సెక్రెటరీ, అలుమ్ని అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, స్టూడెంట్ అడ్వైజర్, పలు విశ్వవిద్యాలయాల గవర్నింగ్ బోర్డ్ లు, అకాడమిక్, అడ్వైజరీ కమిటీల సభ్యుడిగా తన విలువైన ప్రాతినిధ్యాన్ని అందించారు.

**పరిశోధనలో ప్రపంచ గుర్తింపు..**

కృత్రిమ మేధస్సు (AI), అడ్వాన్స్‌డ్ ఆప్టిమల్ కంట్రోల్, పవర్ ఇంజినీరింగ్ రంగాల్లో ఆయన చేసిన పరిశోధనలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశేష గుర్తింపు పొందాయి. 85 కు పైగా జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా వ్యాసాలు, 2 పేటెంట్లు సాధించారు. ఎన్నో ఆన్‌లైన్ సాంకేతిక పుస్తకాలు రచించారు. పరిశ్రమలతో పరిశోధన, కన్సల్టెన్సీ ప్రాజెక్టులు చేపట్టారు. ట్రై కమిషనరేట్ ట్రాఫిక్ సిగ్నల్స్ కంట్రోల్ ప్రాజెక్టులో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రొఫెసర్ మల్లేశం పర్యవేక్షణలో 9 మంది విద్యార్థులు పీహెచ్.డి.లు పూర్తిచేశారు. 25 మంది మాస్టర్స్ విద్యార్థులు పరిశోధన పూర్తి చేశారు.

**పురస్కారాల పరంపర..**

విద్య, పరిశోధన రంగాల్లో ఆయన కృషికి గుర్తింపుగా అనేక ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి. ప్రముఖంగా తెలంగాణ ప్రభుత్వ ఉత్తమ అధ్యాపక పురస్కారం (2020), ఇంజినీర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు (2019), పీఓఎస్ఓసీఓ జాతీయ ఉత్తమ పీహెచ్.డి. థీసిస్ అవార్డు, యూజీసీ రామన్ ఫెలోషిప్, వైస్-చాన్సలర్ రీసెర్చ్ ఎక్సలెన్స్ అవార్డు, ఐఎన్ఎస్ఏ బెస్ట్ యంగ్ సైంటిస్ట్ ప్రెసెంటేషన్ అవార్డు, యేల్ యూనివర్సిటీ పోస్ట్-డాక్టరల్ ఫెలోషిప్ లు ప్రొఫెసర్ మల్లేశం ప్రతిభకు నిదర్శనంగా నిలిచాయి. ప్రస్తుతం తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. గతంలో ఓయూ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడి గా పనిచేశారు.

**సమస్యల పరిష్కారంలో కీలక భూమిక..**

విశ్వవిద్యాలయ అధ్యాపకులు, ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 65 ఏండ్లకు పెంచే ప్రక్రియలో ప్రొఫెసర్ మల్లేశం కీలక పాత్ర పోషించారు.రాష్ట్ర విశ్వవిద్యాలయాల బకాయి వేతనాల విడుదల కోసం ప్రభుత్వంతో నిరంతర చర్చలు జరిపారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల ఉద్యోగులకు క్యాష్‌లెస్ ఎంప్లాయీ హెల్త్ స్కీమ్ అమలుకు కృషి చేశారు. అధ్యాపకుల పదోన్నతులు, సేవా నియమాలు, ఆర్థిక ప్రయోజనాలు, విశ్వవిద్యాలయ నిధులు, పరిపాలనా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వంతో చర్చలు జరిపారు. తెలంగాణ ఉన్నత విద్యా రంగానికి సంబంధించిన అనేక సమస్యలపై ప్రభుత్వానికి బలమైన స్వరంగా నిలిచారు.

ప్రభాత వెలుగు
శనివారం | హైదరాబాద్
25.07.2026
www.v6velugu.com

## విద్యా సంస్థల్లో డ్రగ్స్ నియంత్రణ

# యాజమాన్యాలదే బాధ్యత

- ప్రతి విద్యా సంస్థలో ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేయాలి: సీఎం రేవంత్ రెడ్డి
- డ్రగ్స్ విక్రేతలు, సరఫరాదారులపై ఉక్కుపాదం మోపేలా కఠిన చర్యలు
- అవసరమైతే కొత్త చట్టం రూపకల్పన.. ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం


ఎంసీహెచ్చార్డీలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎం రేవంత్, సీఎస్ సంజయ్, డీజీపీ సీవీ ఆనంద్

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో డ్రగ్స్ మహమ్మారిని ఉపేక్షించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడి, నిరోధక చర్యలపై శుక్రవారం సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ వినియోగం, విక్రయాల నియంత్రణపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని, క్యాంపస్ లోపల జరిగే ఎటువంటి డ్రగ్స్ సంబంధిత ఘటనకైనా సదరు కాలేజీ లేదా స్కూల్ యాజమాన్యాలనే బాధ్యులను చేయాలని నిర్ణయించారు. క్యాంపస్ వెలుపల జరిగే అనుమానాస్పద యాక్టివిటీని ముందే గుర్తించి, సంబంధిత అధికారులకు సమాచారాన్ని అందించేందుకు ప్రత్యేక సమన్వయ వ్యవస్థను ఏర్పాటు చేసే అంశాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించారు. డ్రగ్స్ మహమ్మారిని మూలాల నుంచి పెకిలించి వేసేందుకు విక్రేతలు, సరఫరాదారులపై ఉక్కుపాదం మోపేలా ప్రస్తుత ఉన్న నిబంధనలను మరింత కఠినతరం చేయాలన్నారు. అవసరమైతే ప్రత్యేకంగా నూతన చట్టాన్ని రూపొందించే అంశంపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. విద్యార్థుల ప్రవర్తనను గమనించేందుకు ప్రతి విద్యాసంస్థలో ఒక ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. విద్యార్థులు లేదా ఇతరులు డ్రగ్స్ సమాచారాన్ని గోప్యంగా అందించేందుకు వీలుగా విద్యాసంస్థల ఆవరణలో టోల్ ఫ్రీ నంబర్లు, ప్రత్యేక క్యూఆర్ కోడ్‌లను అందుబాటులో ఉంచే అంశంపై కసరత్తు చేయాలన్నారు. మరోవైపు, రాష్ట్రంలో డ్రగ్స్‌ను పూర్తిగా తుడిచిపెట్టేందుకు గుర్తించడం, మాన్పించడం, శిక్షించడం అనే మూడంచెల వ్యూహాన్ని అమలు చేయాలని సీఎం సూచించారు. ఇందులో భాగంగా తొలిసారి డ్రగ్స్ స్వీకరిస్తూ పట్టుబడిన వారిని డీఅడిక్షన్ సెంటర్లకు తరలించి, కౌన్సెలింగ్ ఇవ్వాలని చెప్పారు. తరుచూ డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడితే జైలు శిక్షలతో పాటు కఠిన చర్యలు తీసుకునే విధానాన్ని అమలు చేయాలని స్పష్టం చేశారు.

శుక్రవారం • 24 జూలై 2026

ఆంధ్రజ్యోతి

# పెరిగిన సీట్లు 4,347.. మిగిలిన సీట్లు 14,257

- ఎప్‌సెట్ 2వ విడత సీట్ల కేటాయింపు పూర్తి
- కన్వీనర్ కోటాలోని 94,424 సీట్లలో 80,167 సీట్లు భర్తీ
- 31 నుంచి తుది విడత కౌన్సెలింగ్ ప్రక్రియ

హైదరాబాద్ సిటీ, హైదరాబాద్, జూలై 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో వివిధ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించిన ఎప్‌సెట్-2026 రెండో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ముగిసింది. సీట్ల కేటాయింపును అధికారులు గురువారం ప్రకటించారు. రెండో విడత కౌన్సెలింగ్ ప్రారంభ సమయంలో ప్రభుత్వం రాష్ట్రంలోని దాదాపు 60 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో వివిధ కోర్సుల్లో 4,347 సీట్లను పెంచింది. దీంతో కన్వీనర్ కోటాలోని సీట్ల సంఖ్య 94,424కు చేరగా.. రెండో విడత కౌన్సెలింగ్ అనంతరం 80,167 సీట్లు (84.9శాతం) భర్తీ అయ్యాయి. కన్వీనర్ కోటాలో ఇంకా 14,257 సీట్లు మిగిలిపోయాయి. రెండో విడతలో 92,192 మంది ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కాగా 60,792 మంది వెబ్ ఆప్షన్లు నమోదు చేశారు. ఆర్థికంగా బలహీన వర్గాల (ఈడబ్ల్యూఎస్) కోటాలో 6,329 మందికి సీట్లు లభించాయి. కోర్సుల వారీగా చూస్తే కంప్యూటర్ సైన్స్, ఐటీ అనుబంధ విభాగాల్లో 66,482 సీట్లలో 58,364 సీట్లు భర్తీ అయ్యాయి. ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ విభాగాల్లో 80 శాతం, సివిల్, మెకానికల్ తదితర విభాగాల్లో 74 శాతం, ఇతర ఇంజనీరింగ్ కోర్సుల్లో 69 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. కోర్ ఇంజనీరింగ్ గ్రూపుల్లో ప్రవేశాల సంఖ్య గతేడాది కంటే పెరిగిందని అధ్యాపకులు తెలిపారు. ఇదిలా ఉండగా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంలోని కోస్గిలో గతేడాది ఏర్పాటైన ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో 214సీట్లకుగాను కేవలం 56సీట్లే (26శాతం) భర్తీ కావడం గమనార్హం. కాగా, కౌన్సెలింగ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు జూలై 25లోగా ఆన్‌లైన్‌లో ట్యూషన్ ఫీజు చెల్లించాలి. జూలై 28లోగా తమకు సీటు లభించిన కళాశాలలో స్వయంగా రిపోర్ట్ చేయాలి. లేనిపక్షంలో విద్యార్థులు సీటు కోల్పోతారని ఎప్‌సెట్ కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు. అలాగే, జూలై 31వ తేదీ నుంచి తుది విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఆగస్టు 5న సీట్ల కేటాయింపు ఉంటుంది. అయితే, తుది, మూడో విడత కౌన్సెలింగ్‌కు వెళ్దామనుకునే అభ్యర్థులు తమ ఒరిజినల్ టీసీతో పాటు ఇతర ధ్రువపత్రాల జిరాక్సు సెట్‌ను కళాశాల్లో అందజేయాలని పేర్కొన్నారు.

## ప్రైవేటు యూనివర్సిటీల్లో 99.9% సీట్లు భర్తీ

రెండో విడత కౌన్సెలింగ్‌లో రాష్ట్రంలోని రెండు ప్రైవేటు యూనివర్సిటీల్లో ఉన్న 1,386 సీట్లలో 1,384 (99.9శాతం) సీట్లు భర్తీ అయ్యాయి. 152 ప్రైవేటు కాలేజీల్లో ఉన్న 86,387 సీట్లలో 73,874 సీట్లు, ప్రభుత్వ యూనివర్సిటీల పరిధిలోని 21 ఇంజనీరింగ్ కాలేజీల్లోని 6,437 సీట్లలో 4,853 (75.4%) సీట్లు భర్తీ అయ్యాయి. ఉస్మానియ పరిధిలోని ఏకైక ఇంజనీరింగ్ కాలేజీలో 214 సీట్లుండగా కేవలం 56 సీట్లు (26.2%) మాత్రమే భర్తీ అయ్యాయి. కాగా, సీఎస్ఈలో మొత్తం 30,838 సీట్లలో 27,803 సీట్లు భర్తీ కాగా 3,035 మిగిలాయి. సీఎస్ఈ అనుబంధ కోర్సుల్లో 8,118 సీట్లు భర్తీ కాలేదు. ఇందులో ఏఐ ఎంఎల్‌లో 1753, డేటా సైన్స్‌లో 1329, సీఎస్ ఐటీలో 352 ఉన్నాయి. ఈసీఈలో 12,884 సీట్లకు 10832 (84%) భర్తీ కాగా 2,052 మిగిలాయి. సివిల్‌లో 3,871 సీట్లలో 2,853 (74%) భర్తీ కాగా 1,018 మిగిలాయి. మెకానికల్‌లో 3,547 సీట్లలో 2,518 (71%) భర్తీ కాగా 1029 ఇంకా మిగిలి ఉన్నాయి.

వెలుగు
శుక్రవారం | హైదరాబాద్
24.07.2026
www.v6velugu.com

# బీటెక్‌లో 80,167 మందికి సీట్లు

- ఎప్‌సెట్ రెండో విడత సీట్ల అలాట్‌మెంట్
- మిగిలిన మరో 14 వేల సీట్లు
- ఈనెల 25లోపు సెల్ఫ్ రిపోర్టు చేయాలి: శ్రీదేవసేన

**హైదరాబాద్, వెలుగు:** టీజీ ఎప్ సెట్ రెండో విడత సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తయింది. రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్ కాలేజీల్లో 84.9 శాతం సీట్లు విద్యార్థులకు అలాట్ అయ్యాయి. ఈ మేరకు గురువారం టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన వివరాలు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 176 ఇంజినీరింగ్ కాలేజీల్లో మొత్తం 94,424 సీట్లు అందుబాటు ఉన్నాయి. వీటిలో రెండో విడత ముగిసే సమయానికి 80,167 సీట్లు నిండాయి. ఇంకా 14,257 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఎప్ సెట్ రెండో విడతలో మొత్తం 60,792 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇవ్వగా, వారిలో 7,897 మందికి కొత్తగా ఈ ఫేజ్‌లో సీట్లు అలాట్ అయ్యాయి. మరో 37,442 మంది విద్యార్థుల సీట్లలో ఎలాంటి మార్పు జరగలేదు. ఫస్ట్ ఫేజ్‌లో సీట్లు పొందిన 34,828 మందికి సెకండ్ ఫేజ్ స్లైడింగ్ ద్వారా కాలేజీలు మారాయి. కాగా, సీట్లు అలాటైన విద్యార్థులు ఈనెల 25లోపు ఆన్‌లైన్‌లో ట్యూషన్ ఫీజు చెల్లించి, వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని శ్రీదేవసేన సూచించారు. రాష్ట్రంలోని రెండు ప్రైవేట్ వర్సిటీల్లోని 1,386 సీట్లలో 1,384 సీట్లు నిండాయి. 21 గవర్నమెంట్ యూనివర్సిటీ కాలేజీల్లో 6,437 సీట్లకు 4,853 సీట్లు భర్తీ కాగా, 152 ప్రైవేట్ కాలేజీల్లో 86,387 సీట్లుంటే.. 73,874 సీట్లు నిండాయి. ఇక ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్) కోటా కింద 6,329 మందికి సీట్లు దక్కాయి. అయితే, ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన విద్యార్థులు జులై 24 నుంచి 28వ తేదీలోపు తమకు కేటాయించిన కాలేజీకి వెళ్లి స్వయంగా రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఒరిజినల్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ తోపాటు జిరాక్స్ కాపీల సెట్ అందించాల్సి ఉంటుంది. ఒకవేళ 28వ తేదీలోపు కాలేజీలో రిపోర్ట్ చేయకపోతే ఆ సీటు ఆటోమేటిక్‌గా రద్దవుతుందని అధికారులు స్పష్టం చేశారు. మిగిలిపోయిన సీట్ల కోసం ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ త్వరలోనే నిర్వహించనున్నారు.

**టాప్-10 బ్రాంచీలు, సీట్లు**

| బ్రాంచి పేరు | ఉన్న సీట్లు | నిండిన సీట్లు |
|---|---|---|
| సీఎస్ఈ | 30,838 | 27,803 |
| సీఎస్ఈ (ఏఐఎంఎల్) | 15,986 | 14,233 |
| ఈసీఈ | 12,884 | 10,832 |
| సీఎస్ఈ (డేటాసైన్స్) | 8,561 | 7,232 |
| ఈఈఈ | 5,051 | 3,464 |
| ఐటీ | 4,218 | 3,619 |
| సివిల్ | 3,871 | 2,853 |
| మెకానికల్ | 3,547 | 2,518 |
| సీఎస్ఈ (సైబర్ సెక్యూరిటీ) | 1,995 | 1,918 |
| ఏఐఎం | 1,374 | 1,160 |

# అప్‌డేట్ కాకపోతే.. అవుట్‌డేట్ అవుతారు

- హయ్యర్ ఎడ్యుకేషన్ ...న్ బాలకిష్టారెడ్డి

**...ద్, వెలుగు:** ఆధునిక యుగంలో ...లు నిరంతరం కొత్త విషయాలు ...కుంటూ తమను తాము అప్‌డేట్ ...సుకుంటూ ఉండాలని, లేదంటే అవుట్‌డేట్ అవుతారని హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకిష్టారెడ్డి సూచించారు. హార్టికల్చర్ వర్సిటీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లో నిర్వహించిన "ఉద్యాన విద్య: ఉన్నత విద్యలో సాంకేతికత, కృత్రిమ మేధస్సు" సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్రమశిక్షణ, అంకితభావం, సమయపాలనతో ఏఐ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కొత్త టెక్నాలజీపై పట్టు సాధించాలన్నారు. కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, పదిమందికి ఉద్యోగాలిచ్చే వ్యవస్థాపకులుగా ఎదగాలని ఆకాంక్షిం చారు. హార్టికల్చర్ విద్యతో పాటు వ్యవసాయం, అంతరిక్షం, విమానయానం, ఆధునిక సాంకేతిక రంగాల్లో ఉన్న అపార అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ వర్సిటీ వీసీ దండా రాజిరెడ్డి, రిజిస్ట్రార్ భగవాన్, అసోసియేట్ డీన్ ప్రశాంత్, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డీఫార్మసీ అడ్మిషన్ నోటిఫికేషన్ రిలీజ్

- నేటి నుంచి ఆగస్టు 6 వరకూ అప్లికేషన్లు
- ఆగస్టు 13, 14 తేదీల్లో అడ్మిషన్ల కౌన్సెలింగ్

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో రెండేళ్ల డిప్లొమా ఇన్ ఫార్మసీ (డీ ఫార్మసీ) కోర్సులో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి (ఎస్‌బీటెట్) నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ అడ్మిషన్లకు జూలై 24 నుంచి ఆగస్టు 6 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు బోర్డు సెక్రటరీ పుల్లయ్య గురువారం తెలిపారు. రూ.వంద ఆలస్య రుసుముతో ఆగస్టు 7 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఆగస్టు 11న ర్యాంకులు/మెరిట్ జాబితా విడుదల చేసి, ఆగస్టు 13, 14 తేదీల్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కోర్సులో చేరాలనుకునే వారు ఇంటర్ లో ఎంపీసీ, బైపీసీలో కోర్సుల్లో పాసైన వారై ఉండాలి. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ బోర్డుల నుంచి 12వ తరగతి పూర్తి చేసిన వారు, ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందిన సమానమైన కోర్సులు చేసిన వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని అధికారులు వెల్లడించారు.

శుక్రవారం । 24 । జూలై । 2026
హైదరాబాద్ । www.sakshi.com

## నేడు విద్యా సంస్థల బంద్..

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో శుక్రవారం విద్యా సంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో పాఠశాల లు, కళాశాలల యాజమాన్యాలు ముందస్తుగానే విద్యార్థులకు సెలవు సమాచారం ఇస్తు న్నారు. నీట్ ఎంట్రన్స్ ప్రశ్నపత్రం లీక్ నేపథ్యంలో సీజేపీ జంతర్‌మంతర్‌లో నిరసన కార్యక్రమంలో విద్యార్థులపై పోలీసుల దౌర్జన్య కాండకు నిరసనగా.. అన్ని విద్యార్థి సంఘాలు సంయుక్తంగా బంద్‌కు పిలుపునిచ్చాయి. 'విద్యార్థుల హక్కుల కోసం, విద్యను కాపాడేందుకు, ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాలు విజ్ఞప్తి చేశాయి.

## నేడు వివిధ వర్సిటీల పరీక్షలు వాయిదా

బాలానగర్: విద్యార్థి సంఘాలు బంద్ తలపెట్టిన నేపథ్యంలో శుక్రవారం ఉస్మానియా, తెలంగాణ, శాతవాహన, జేఎన్‌టీయూ అనుబంధ కళాశాలల్లో జరగాల్సిన పరీక్షలు వాయిదా పడ్డాయి. పరీక్షల తేదీలను తిరిగి ప్రకటించనున్నట్లు ఆయా వర్సిటీల అధికారులు తెలిపారు. ఈ మేరకు అనుబంధ కళాశాలలకు సమాచారాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు.

**కాళోజీ హెల్త్ యూనివర్సిటీ పరీక్షలు కూడా..**

కాశిబుగ్గ (వరంగల్): కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ పరిధిలో శుక్రవారం జరగాల్సిన పలు పరీక్షలు అనివార్య కారణాల వల్ల వాయిదా పడినట్లు యూనివర్సిటీ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీపీటీ, బీఎస్సీ (ఎంఎల్‌టీ), బీఏఎంఎస్, బీయూఎంఎస్, బీఎస్సీ (ఎన్), బీఎన్‌వైఎస్, బీడీఎస్, బీఎస్సీ (ఏహెచ్‌ఎస్) సప్లిమెంటరీ /పాత రెగ్యులేషన్ పరీక్షలు వాయిదా పడినట్లు పేర్కొన్నారు. ఆయా పరీక్షలను మళ్లీ ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తారని తెలిపారు.

# భారీగా మారిన ఇంజనీరింగ్ ఆప్షన్లు

**రెండో దశ సీట్లు కేటాయించిన సాంకేతిక విద్యా మండలి**

**వివిధ బ్రాంచీల్లో 14,257 సీట్ల మిగులు**

**ఈ నెల 31 నుంచి మూడో విడత కౌన్సెలింగ్**

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ రెండో దశ సీట్ల కేటాయింపును సాంకేతిక విద్యా మండలి గురువారం వెల్లడించింది. కౌన్సెలింగ్‌లో మొత్తం 176 కాలేజీలు పాల్గొన్నాయి. కన్వీనర్ కోటా కింద 94,424 సీట్లు అందుబాటులో ఉంటే.. 80,167 సీట్లను భర్తీ చేశారు. ఇంకా 14,257 సీట్లు వివిధ బ్రాంచీల్లో మిగిలిపోయాయి. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 28లోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ నెల 31 నుంచి మూడో విడత కౌన్సెలింగ్ చేపడతారు. అయితే మొదటి విడత కౌన్సెలింగ్‌లో సీట్లు పొందిన వారిలో పెద్ద ఎత్తున ఆప్షన్లు మార్చుకున్నారు. వేరే కాలేజీలు, వేరే బ్రాంచీలను ఎంపిక చేసుకున్నారు. 34,838 మంది ఆప్షన్లు మార్చుకోగా, 37,442 మంది తమ ఆప్షన్లు కొనసాగించారు. తొలి దశ కౌన్సెలింగ్‌లో వచ్చిన సీట్లలోనే చేరారు. చాలామందికి ఈ దఫా కౌన్సెలింగ్‌లో మెరుగైన కాలేజీలు, బ్రాంచీలు లభించాయి. టాపర్లు కొంతమంది ప్రైవేటు కాలేజీలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్ళారు. దీంతో బ్రాంచీల మార్పునకు మార్గం సుగమమైంది.

**కంప్యూటర్ కోర్సుల వైపే**

రెండో దశ సీట్ల కేటాయింపు తర్వాత 88 శాతం కంప్యూటర్ సైన్స్, అనుబంధ ఎమర్జింగ్ కోర్సుల్లో సీట్లు భర్తీ అయ్యాయి. 66,482 సీట్లు ఈ బ్రాంచీల్లో ఉంటే, 58,364 సీట్లు కేటాయించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సీఎస్ఈ (నెట్‌వర్క్), రోబోటిక్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్రాంచీల్లో 46 సీట్లు ఉంటే అన్నీ భర్తీ అయ్యాయి. సీఎస్ఈ సైబర్ సెక్యూరిటీలో కూడా 1,995 సీట్లకు 1,918 సీట్లు కేటాయించారు. ఎలక్ట్రానిక్స్, అండ్ ఎలక్ట్రికల్ బ్రాంచీల్లో 18,805 సీట్లు ఉంటే, 15,109 సీట్లు భర్తీ అయ్యాయి. సివిల్, మెకానికల్ అనుబంధ బ్రాంచీల్లో 7918 సీట్లు అందుబాటులో ఉంటే, 5,848 సీట్లు భర్తీ అయ్యాయి.

మన తెలంగాణ
శుక్రవారం 24, జులై 2026

# కొత్తగా 7,897 బి.టెక్ సీట్లు కేటాయింపు

- రెండు విడతల్లో కలిపి 80,167 సీట్లు భర్తీ
- ఖాళీగా మిగిలిన సీట్లు 14,257
- ఇంజినీరింగ్ రెండో విడత సీట్ల కేటాయింపు పూర్తి

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో ఇంజనీరింగ్ రెండో విడత సీట్ల కేటాయింపు పూర్తయ్యింది. ఈ విడతలో కొత్తగా 7,897 మంది విద్యార్థులకు కేటాయించగా, స్లైలింగ్ కోసం వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్న 34,828 మంది విద్యార్థులు సీట్లు పొందారు. మొదటి విడతలో సీట్లు పొందిన 37,442 మంది విద్యార్థులకు ఎలాంటి మార్పు జరగలేదు. రాష్ట్రవ్యాప్తంగా 176 కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 94,424 ఇంజినీరింగ్ సీట్లు అందుబాటులో ఉండగా రెండు విడతల్లో కలిపి 80,167 సీట్లు(84.9 శాతం) కేటాయింపు జరిగింది. రెండో విడత సీట్ల కేటాయింపు తర్వాత 14,257 సీట్లు ఖాళీ ఉన్నట్లు ప్రవేశాల కన్వీనర్ వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 21 యూనివర్సిటీ కళాశాలల్లో 6,437 సీట్లు అందుబాటులో ఉండగా, 4,853 సీట్లు (75.4 శాతం) కేటాయించారు. 1584 సీట్లు ఖాళీగా మిగిలాయి. రెండు ప్రైవేట్ యూనివర్సిటీలలో 1,386 సీట్లు అందుబాటులో ఉండగా, 1,384 సీట్లు (99.9 శాతం) కేటాయించగా, 2 సీట్లు ఖాళీగా మిగిలాయి. 152 ప్రైవేట్ కళాశాలల్లో 86,387 సీట్లు అందుబాటులో ఉండగా, రెండు విడతల్లో 73,874 సీట్లు(85.5 శాతం)కేటాయించారు. ప్రైవేట్ కాలేజీల్లో 12,513 సీట్లు ఖాళీగా మిగిలాయి. రెండో విడతలో ఇడబ్ల్యూఎస్ కోటా కింద 6,329 సీట్లు కేటాయించారు. రాష్ట్రంలో మొదటి విడత కౌన్సెలింగ్‌లో కన్వీనర్ కోటా కింద 88,053 సీట్లు అందుబాటులో ఉండగా, 79,891 సీట్లు కేటాయించారు. తొలి దశలో 8,162 ఇంజనీరింగ్ సీట్లు ఖాళీగా మిగిలాయి. ఆ తర్వాత ప్రభుత్వం అనుమతి ఇచ్చిన సీట్లతో కలిపి రెండో విడత కౌన్సెలింగ్‌లో 27,487 ఇంజనీరింగ్ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. దీంతో గతంలో సీట్లు పొందిన వారు సైతం రెండో విడత కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు.

## 25 వరకు రిపోర్టింగ్‌కు అవకాశం

ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు ఈనెల 25వ తేదీలోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని, ఈ నెల 28 లోగా కాలేజీల్లోనూ రిపోర్టింగ్ చేయాలని ప్రవేశాల కన్వీనర్ తెలిపారు. కాలేజీల్లో రిపోర్టింగ్ చేసే సమయంలో విద్యార్థులు తమ సర్టిఫికెట్లు జిరాక్స్ సెట్‌తో పాటు ఒరిజినల్ టిసిని కాలేజీలో అందజేయాలని పేర్కొన్నారు.

ఈనాడు                                   శుక్రవారం జులై 24, 2026

# రెండో విడతలో కొత్తగా 7,897 మందికి బీటెక్ సీట్లు

- మిగిలిపోయిన సీట్లు 14,257
- 28లోపు రిపోర్ట్ చేస్తేనే సీటు నిలిచేది

ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్ రెండో విడత కౌన్సెలింగ్‌లో కొత్తగా 7,897 మంది విద్యార్థులు బీటెక్ సీట్లు పొందారు. రెండో విడత సీట్లను ఎప్‌సెట్ ప్రవేశాల కమిటీ బుధవారం రాత్రి కేటాయించింది. సీట్ల వివరాలను ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన గురువారం వెల్లడించారు. మొత్తం కన్వీనర్ కోటా కింద 176 కళాశాలల్లో 94,424 సీట్లు ఉండగా.. వాటిల్లో రెండో విడతతో కలుపుకొని 80,167 మంది సీట్లు సాధించారు. అంటే 84.90 శాతం సీట్లు భర్తీ కాగా.. ఇంకా 14,257 సీట్లు మిగిలిపోయాయి. కంప్యూటర్ సైన్స్, ఐటీ సంబంధిత బ్రాంచీల్లో సీట్ల కేటాయింపు సంఖ్య కొంత తగ్గింది. గతేడాదితో పోల్చుకుంటే ఆ కోర్సులకు స్వల్పంగా డిమాండ్ తగ్గినట్లు స్పష్టమవుతోంది. కోర్ బ్రాంచీల్లో మెకానికల్‌లో మాత్రమే గతేడాది కంటే కొద్దిగా పెరిగారు. చివరకు ఎంత మంది చేరతారన్నది ఈ నెల 28 నాటికి స్పష్టత వస్తుంది.

### విద్యార్థులు ఏం చేయాలంటే?...

రెండో విడతలో సీట్లు పొందిన వారు వెబ్‌సైట్ నుంచి ఈ నెల 25లోపు ఫీజు చెల్లించి.. ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్ట్ చేసి.. 28వ తేదీలోపు కళాశాలల్లో స్వయంగా రిపోర్ట్ చేయాలి. ఒరిజినల్ టీసీతో పాటు ఇతర విద్యార్హతలకు సంబంధించి జిరాక్స్ పత్రాలను మాత్రమే కళాశాలల్లో అందజేయాలి. సీట్లు రద్దు చేసుకోవడానికి (ఆన్‌లైన్‌లోనే) 28వ తేదీ వరకు గడువు ఉంది. ఆలోపు రద్దు చేసుకుంటే చెల్లించిన మొత్తం ఫీజు తిరిగి ఇస్తారు. అలాగే విద్యార్థులకు ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో సీశాబ్ ద్వారా సీట్లు వస్తే ఫీజును తిరిగి చెల్లిస్తామని అధికారులు తెలిపారు.

**ప్రధాన బ్రాంచీల్లో సీట్ల కేటాయింపు పరిస్థితి ఇదీ..**

| కోర్సు పేరు | మొత్తం సీట్లు | కేటాయింపు |
|---|---|---|
| సీఎస్ఈ | 30,838 | 27,803 |
| ఐటీ | 4,218 | 3,619 |
| సీఎస్ఈ (ఏఐ-ఎంఎల్) | 15,986 | 14,233 |
| సీఎస్ఈ (డేటా సైన్స్) | 8,561 | 7,232 |
| సీఎస్ఈ (సైబర్ టెక్నాలజీ) | 1,995 | 1,918 |
| ఏఐ అండ్ డేటా సైన్స్ | 1,358 | 1,048 |
| ఈసీఈ | 12,884 | 10,832 |
| ఈఈఈ | 5,051 | 3,464 |
| సివిల్ | 3,871 | 2,853 |
| మెకానికల్ | 3,547 | 2,518 |

# నేటి విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

## ఎన్ఎస్‌యూఐ పిలుపు

ఈనాడు, హైదరాబాద్: నీట్ ప్రశ్నపత్రం లీక్, దిల్లీలో విద్యార్థులపై అమానుషంగా లాఠీఛార్జి చేయడం, విద్యా వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శుక్రవారం విద్యార్థి సంఘాలు చేపడుతున్న విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎన్ఎస్‌యూఐ కోరింది. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వెంకటస్వామి గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు.

### పలు వర్సిటీల పరిధిలో పరీక్షలు వాయిదా

విద్యాసంస్థల బంద్ నేపథ్యంలో శుక్రవారం కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం, ఉస్మానియా యూనివర్సిటీ, జేఎన్‌టీయూ పరిధిలో జరగాల్సిన అన్ని పరీక్షలను వాయిదా వేశారు.

# క్యాడర్ నిష్పత్తి పట్టని వర్సిటీలు, కళాశాలలు

- సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో కొనసాగుతున్న తనిఖీలు
- అఫిడవిట్ దాఖలుకు సమయం కోరిన రాష్ట్ర సర్కారు

ఈనాడు, హైదరాబాద్: సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రైవేట్, డీమ్డ్ వర్సిటీలతోపాటు ఆ సంస్థల యాజమాన్యాలకు చెందిన కళాశాలల్లో తనిఖీలు కొనసాగుతుండగా అనేక లోపాలు వెలుగుచూస్తున్నాయి. కొన్ని కళాశాలల్లో తగినంత మంది అధ్యాపకులు కనిపించలేదని సమాచారం. మరో వైపు గత ఏప్రిల్‌లో జేఎన్‌టీయూహెచ్ తనిఖీల సమయంలో ఉన్న అధ్యాపకులు...ఇప్పుడు ఎక్కడికి వెళ్లారన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఆనాడు అన్నీ బాగున్నాయని...అనుబంధ గుర్తింపు ఇవ్వగా...ఇప్పుడు మళ్లీ లోపాలు ఎన్నో ఉన్నాయని చెబుతుండటంపై కొందరు సందేహాలు లేవనెత్తుతున్నారు. రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో తొలి విడతలో కొన్ని విద్యాసంస్థల తనిఖీలు పూర్తికాగా... గురువారం నుంచి రెండో విడత ప్రారంభమయ్యాయి. తనిఖీ విధులను తిరస్కరించిన కొందరు జేఎన్‌టీయూహెచ్ ఆచార్యులకు మెమోలు జారీ చేయాలని రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన వర్సిటీ అధికారులను ఆదేశించినట్లు సమాచారం. కొన్ని కళాశాలలు తనిఖీ బృందాలను తేలిగ్గా తీసుకున్నట్లు తెలిసింది. ప్రవేశాలు మొదలైన నేపథ్యంలో ఇక ప్రభుత్వంగానీ...వర్సిటీగానీ చేసేది ఏమీ లేదన్న ధీమా కనిపించిందని ఓ ఆచార్యుడు తెలిపారు. వాస్తవానికి ఈనెల 24లోపు సుప్రీంకోర్టులో వర్సిటీలను తనిఖీ చేసి...అఫిడవిట్ దాఖలు చేయాల్సి ఉండగా... సమయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది.

✦ దాదాపు అన్ని వర్సిటీల్లో 1:2:6 నిష్పత్తిలో బోధనా సిబ్బంది లేరు. అంటే ఒక ప్రొఫెసర్, ఇద్దరు అసోసియేట్, ఆరుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉండాలి.

✦ నిబంధనల ప్రకారం ఆరు, ఏడో వేతన సంఘం జీతాలు ఇవ్వాలి. వాటిని అమలు చేయడం లేదు.

✦ ఓ గ్రూపు విద్యాసంస్థలోని ఇంజినీరింగ్ కళాశాలలో ఏప్రిల్‌లో జేఎన్‌టీయూహెచ్ తనిఖీలకు, తాజా తనిఖీలకు మధ్య 40 మంది అధ్యాపకుల వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు.

మరిన్ని వివరాలు www.eenadu.net లో..

# ఇంజనీరింగ్ రెండోవిడత సీట్ల కేటాయింపు పూర్తి

హైదరాబాద్ సిటీ, జూలై 22 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ ఎప్‌సెట్ రెండో విడత కౌన్సెలింగ్ ప్రక్రియలో సీట్ల కేటాయింపు పూర్తయింది. ఈ మేరకు సీట్ల కేటాయింపు వివరాలను సాంకేతిక విద్యామండలి అధికారులు బుధ వారం రాత్రి విడుదల చేశారు. సీట్లు పొందిన అభ్యర్థులు ఈనెల 24లోగా ఫీజు చెల్లించి, సంబంధిత ధ్రువపత్రాల నకళ్లతో 28లోగా ఆయా కళాశా లల్లో రిపోర్టు చేయాల్సి ఉంటుంది. కాగా, మొదటి విడత కౌన్సెలింగ్‌లో 8 వేలపైగా సీట్లు మిగిలిపోగా, రెండో విడతలోనూ భారీ సంఖ్యలో సీట్లు మిగి లిపోయినట్లు సమాచారం. అయితే కోర్సుల వారీగా సీట్లు కేటాయింపు, మిగిలిన సీట్ల వివరాలను అధికారికంగా వెల్లడించలేదు. మూడోవిడత కౌన్సె లింగ్‌ను ఆగస్టు 1నుంచి ప్రారంభించి, తుదివిడత సీట్ల కేటాయింపు వివరా లను ఆగస్టు 5న విడుదల చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

### ఫ్యాకల్టీ అవమానిస్తున్నారని

## ఇంజినీరింగ్ స్టూడెంట్ సూసైడ్



శ్రేయ (ఫైల్)

**గండిపేట,వెలుగు:** ఫ్యాకల్టీ, తోటి విద్యార్థుల వేధింపులు తట్టుకోలేక బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, సూసైడ్ నోట్‌లోని వివరాల ప్రకారం.. పుప్పాలగూడకు చెందిన వి. శ్రేయ (20) వాసవి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతోంది. ఈ నెల 19 అర్ధరాత్రి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మరణానికి ముందు రెండు పేజీల సూసైడ్ నోట్ రాసి, తన ఆత్మహత్యకు కళాశాలలో ఎదురైన వేధింపులే కారణమని పేర్కొంది. జులై 17న నిర్వహించిన పరీక్ష సందర్భంగా ఓ అధ్యాపకుడు అందరి ముందు తనను అవమానించేలా వ్యాఖ్యలు చేశాడని, అనంతరం కళాశాల సిబ్బంది, తోటి విద్యార్థులు వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని మానసికంగా వేధించారని నోట్‌లో పేర్కొంది. మరో అధ్యాపకుడు ల్యాబ్ పరీక్షలో కాపీ కొట్టానని ఆరోపించారని, వాస్తవానికి పరీక్షలు వేర్వేరు సెషన్లలో జరిగినప్పటికీ తనపై ఆరోపణలు చేశారని పేర్కొంది. పరీక్షలకు బాగా సిద్ధమైనప్పటికీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఈ నిర్ణయం తీసుకున్నట్లు సూసైడ్ నోట్‌లో రాసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

# జనరల్

## 25న కెనడాకు విద్యాశాఖ టీమ్

### అక్కడి విద్యా విధానాలపై అధ్యయనం

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్ర విద్యా వ్యవస్థలో అంతర్జాతీయ స్థాయి మార్పులు తీసుకొచ్చేందుకు విద్యాశాఖ ఉన్నతాధికారుల బృందం కెనడా పర్యటనకు వెళ్లనుంది. ఈ నెల 25 నుంచి ఆగస్టు 2 వరకు ఈ పర్యటన కొనసాగనుంది. 'ఇంటర్నేషనల్ ఎడ్యుకేషనల్ అండ్ ఇమ్మర్షన్ ట్రావెల్ ప్రోగ్రామ్'లో భాగంగా ఈ టూర్ ఖరారైంది. పర్యటనకు ప్రభుత్వం అనుమతి ఇస్తూ సీఎస్ సంజయ్ జాజు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బృందంలో విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేశ్ ధోత్రే, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్, అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ ప్రొఫెసర్లు రవీంద్రనాథ్ సోలమన్, పల్లవి కాబ్డే ఉన్నారు. కెనడాలోని విద్యా విధానాలు, యూనివర్సిటీల్లో అమలు చేస్తున్న ఆధునిక బోధనా పద్ధతులను ఈ టీమ్ పరిశీలించనుంది. రాష్ట్రంలో ఉన్నత విద్యా రంగంలో మార్పులు తీసుకురావడమే ఈ పర్యటన ఉద్దేశమని అధికారులు తెలిపారు. పర్యటన ముగిసిన 30 రోజుల్లోగా కెనడాలో నేర్చుకున్న అంశాలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

## ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ నోటిఫికేషన్

### నేటి నుంచే ఆన్‌లైన్ దరఖాస్తులు షురూ

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, మంగళవారం 21 జూలై 2026

## లాసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ పొడిగింపు

హైదరాబాద్, జూలై 20 (నమస్తే తెలంగాణ): మూడు, ఐదేండ్ల లా కోర్సుల్లో సీట్ల భర్తీకి నిర్వహించే లాసెట్ వెబ్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను పొడిగించినట్టు ప్రవేశాల కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి తెలిపారు. విద్యార్థులు ఈ నెల 28లోగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకోవచ్చని, 28 నుంచి 31 వరకు వెబ్ ఆప్షన్లు ఎంచుకోవచ్చని పేర్కొన్నారు. ఆగస్టు 1న వెబ్ ఆప్షన్లు ఎడిటింగ్ చేసుకోవచ్చని, 5న సీట్లు కేటాయిస్తామన్నారు.

## రేపు ఎప్‌సెట్ రెండో విడత సీట్ల కేటాయింపు

హైదరాబాద్, జూలై 20 (నమస్తే తెలంగాణ) : బీటెక్ సీట్ల భర్తీకి నిర్వహించే ఎప్‌సెట్ రెండో విడతలో 60,792 మంది వెబ్ ఆప్షన్లు నమోదు చేశారు. బుధవారం సీట్లు కేటాయిస్తారు. రెండో విడతలో 27,487 సీట్లు భర్తీచేస్తారు.

# సీటు ఎక్కడొస్తుంది?

## నీట్ ర్యాంకుల ఆధారంగా ర్యాంకర్ల కసరత్తు • ఏ ర్యాంక్‌తో ఏ కాలేజీ..?

- గత ఏడాది కట్‌ఆఫ్‌లతో లెక్కలు
- బీ–కేటగిరీ సీట్ల కోసం టాప్ ప్రైవేట్ కాలేజీలపై దృష్టి
- ఈసారి 10 వేలకుపైగా సీట్లు తెలంగాణలోనే.. ఆల్ ఇండియా కోటా సీట్లు అదనం



సాక్షి, హైదరాబాద్: నీట్ యూజీ ఫలితాలు విడుదల కావడంతో వేలాది మంది విద్యార్థులు ఇప్పుడు కాలేజీల ఎంపికపై కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రం నుంచి నీట్–యూజీ పరీక్షకు 65,121 మంది హాజరు కాగా. 38,026 మంది క్వాలిఫై అయ్యారు. ర్యాంకు కార్డులు అందడంతో ఏ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు వస్తుంది?, 'ప్రైవేట్ కళాశాలలో కన్వీనర్ కోటాలో అవకాశం ఉందా? లేదా 'బీ–కేటగిరీ సీటు తీసుకోవాల్సి వస్తుందా? అని లెక్కలు వేసుకుంటున్నారు. ఈసారి దేశ వ్యాప్తంగా మొత్తం ఎంబీబీఎస్ సీట్లు 1,36,939కు చేరగా, తెలంగాణలో 10,250 సీట్లు అందుబాటులో ఉండనున్నాయి. వీటికి అదనంగా ప్రభుత్వ కళాశాలల 15 శాతం అఖిల భారత కోటా (ఏఐక్యూ) సీట్లకు మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ ద్వారా ప్రత్యేకంగా కౌన్సెలింగ్ జరుగుతుంది. అదే సమయంలో రాష్ట్రంలోని 36 ప్రభుత్వ కాలేజీల్లోని సీట్లను కూడా ఆలిండియా కోటా కింద 15 శాతం కేటాయించనున్నారు.

**ప్రభుత్వ కాలేజీలకే తొలి ప్రాధాన్యం**

రాష్ట్రం నుంచి వందలోపు నీట్ ర్యాంకుల్లో ఆరుగురు విద్యార్థులు సత్తా చాటారు. 580 మార్కులు దాటిన వారికి ఆలిండియా కోటాలో సీటు దక్కే అవకాశం ఉంది. రాష్ట్ర కోటా కింద 430 మార్కుల వరకు సీటు దక్కే అవకాశముందని వర్సిటీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో కన్నా వెయ్యిలోపు ర్యాంకులు తెలంగాణకు ఎక్కువగా రావడంతో ఆలిండియా కోటాతోపాటు రాష్ట్రంలోని టాప్ 5 కళాశాలల్లో సీట్లు వచ్చే అవకాశం ఉంది. ఆలిండియా ర్యాంకు 20వేల లోపు వచ్చిన వారికి జనరల్ కేటగిరీలో ఆలిండియా కోటాలో సీటు దక్కే అవకాశం ఉంది. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ కేటగిరీలో 25,000 నుంచి లక్షన్నర ర్యాంకు వరకు సాధించినవారికి సీటు దక్కే అవకాశం ఉంది. ఈసారి క్వాలిఫై అయిన వారి సంఖ్య తక్కువగా ఉండటంతో ఆలిండియా ర్యాంకుల్లో 2 లక్షల వరకు వచ్చిన వారికి కూడా రాష్ట్రంలో కన్వీనర్ కోటా సీటు దక్కే అవకాశం ఉందని చెబుతున్నారు. గత ఏడాది రాష్ట్ర కోటా కౌన్సెలింగ్‌లో ఉస్మానియా, గాంధీ, ఈఎస్ఐ, కాకతీయ మెడికల్ కాలేజీలకు అధిక పోటీ నెలకొంది. రాష్ట్ర ర్యాంకులలో ఓపెన్ కేటగిరీలో ఉస్మానియాలో 1,850 ర్యాంకు వద్ద, గాంధీ 2,150, ఈఎస్ఐ 3,050, కాకతీయలో 4,250 ర్యాంకు వద్ద సీట్లు ముగిశాయి. ఆదిలాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో 6,850, నిజామాబాద్‌లో 7,250, మహబూబ్‌నగర్‌లో 7,980, సిద్దిపేటలో 8,450, సూర్యాపేటలో 8,900, ఖమ్మంలో 9,150 ర్యాంకుల వరకు అవకాశాలు లభించాయి. రిజర్వేషన్ కేటగిరీల్లో మాత్రం గత ఏడాది కంటే ఎక్కువ ర్యాంకుల వరకు అవకాశాలు లభించాయి.

**ఏ–కేటగిరీపై పోటీ... బీ–కేటగిరీపై చూపు**

ప్రభుత్వ సీటు దక్కే అవకాశం తక్కువగా ఉన్న విద్యార్థుల చూపు ప్రైవేట్ మెడికల్ కళాశాలల ఏ–కేటగిరీపై ఉంది. ఈ కోటాలో అపోలో, కామినేని, మమత, డెక్కన్, మల్లారెడ్డి వంటి ప్రముఖ కళాశాలలకు గత ఏడాది కూడా భారీ డిమాండ్ కనిపించింది. అపోలో, కామినేనిలో 40 వేల నుంచి 50 వేలు, మమతలో 48 వేల నుంచి 56 వేలు, డెక్కన్‌లో 52 వేల నుంచి 62 వేలు, మల్లారెడ్డిలో 58 వేల నుంచి 70 వేల ర్యాంకుల వరకు సీట్లు భర్తీ అయ్యాయి.

**దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్ సీట్లు :**

**1,36,939**

**తెలంగాణలో సీట్ల వివరాలు**

| | |
|---|---|
| గతంలో ఉన్న సీట్లు: | 9,440 |
| కొత్తగా పెరిగినవి: | 810 |
| మొత్తం సీట్లు: | 10,250 |
| ప్రభుత్వ సీట్లు: | 4,400 |
| ప్రైవేటు సీట్లు: | 5,850 |
| మొత్తం వైద్య కళాశాలలు: | 66 |
| ప్రభుత్వ కళాశాలలు: | 36 |
| ప్రైవేటు కళాశాలలు : | 30 |

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ • మంగళవారం 21 జూలై 2026

# జేఎన్‌టీయూ కాలేజీల్లో భర్తీకాని సీట్లు

హైదరాబాద్ సిటీ, జూలై 20 (ఆంధ్రజ్యోతి): సొంత భవనాలు లేని జేఎన్‌టీయూ అనుబంధ కాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు ముఖం చాటేస్తున్నారు. రెండు విడతల ఈసెట్ కౌన్సెలింగ్ అనంతరం మిగిలిపోయిన సీట్ల భర్తీకి జేఎన్‌టీయూ అడ్మిషన్ల విభాగంలో సోమవారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహించారు. మొత్తం 295 సీట్లు మిగిలిపోగా స్పాట్ అడ్మిషన్లలో 35సీట్లు (12 శాతం) మాత్రమే భర్తీ అయ్యాయి. మొత్తం 265 సీట్లు మిగిలిపోవడం అటు అధికారులను ఇటు ఆచార్యులను విస్మయానికి గురిచేస్తోంది. సొంతభవనాల్లేని ఖమ్మం జిల్లా పాలేరు జేఎన్‌టీయూ కాలేజీలో 113 సీట్లు మిగిలిపోగా, మహబూబాబాద్ కాలేజీలో 82, వనపర్తిలో 45, సిరిసిల్ల జేఎన్‌టీయూలో 8 సీట్లు మిగిలాయి. మరోవైపు సొంతభవనాలు ఉన్న హైదరాబాద్ క్యాంపస్ కాలేజీతో పాటు జగిత్యాల జేఎన్‌టీయూ కాలేజీల్లో ఒక్క సీటు కూడా మిగల్లేదు. అలాగే, సుల్తాన్‌పూర్ 8, మంథని కాలేజీలో 4 సీట్లు మాత్రమే మిగిలినట్లు తెలిసింది.



# మల్లారెడ్డి గ్రూప్ కాలేజీల్లో ఆకస్మిక తనిఖీలు

- నాలుగు రోజులుగా అర్ధరాత్రి వరకు సోదాలు
- రంగంలోకి 10 బృందాలు..70 అంశాలపై వివరాల సేకరణ

హైదరాబాద్ సిటీ, జూలై 20 (ఆంధ్రజ్యోతి): మల్లారెడ్డి రెడ్డి గ్రూప్‌నకు చెందిన ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలతో పాటు పలు ప్రైవేటు యూనివర్సిటీల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు లీగల్, ఆడిట్, ఫైనాన్స్, రెవెన్యూ అధికారులతో పాటు జేఎన్‌టీయూ ఆచార్యులతో కలిపి మొత్తం 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈనె 17 నుంచి ప్రారంభమైన ఈ తనిఖీలు మల్లారెడ్డి కాలేజీలతో పాటు వాటి అనుబంధ కాలేజీలుగా భావిస్తున్న సీఎంఆర్, ఎంఎల్‌ఆర్‌ఐటీ, అనురాగ్ ఇంజనీరింగ్ కాలేజీల్లోనూ ముమ్మరంగా కొనసాగుతున్నట్లు సమాచారం. గతంలో జేఎన్‌టీయూ నిర్వహించిన సాధారణ ఎఫ్ఎఫ్‌సీ తనిఖీలకు భిన్నంగా, ఈసారి సుమారు 70 రకాల అంశాలతో కూడిన ఫార్మాట్‌లో కాలేజీ వివరాలను సేకరిస్తున్నారు. ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు (కొన్ని చోట్ల అర్ధరాత్రి వరకు) అధికారుల బృందాలు కాలేజీల్లోనే ఉండి పరిశీలిస్తున్నాయి. ఒకవైపు విద్యా సంవత్సరం ప్రారంభమై బీటెక్ 2, 3, 4వ సంవత్సరం విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన సుమారు 30 మంది జేఎన్‌టీయూ ఆచార్యులను ఈ తనిఖీల కోసం ప్రైవేటు కాలేజీలకు పంపడంపై విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

ఈనాడు
మంగళవారం జులై 21, 2026

# ఇలా దరఖాస్తు.. అలా ఖాతాల్లోకి బోధనం

- మూడంచెల్లో
'ఈ-పాస్' పోర్టల్ కొత్త విధానం

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో 2026-27 విద్యాసంవత్సరం నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థులకు బోధన ఫీజులు, ఉపకార వేతనాలు వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయి. తొలుత దరఖాస్తు చేసిన వారికి.. తొలిప్రాధాన్యం ఉంటుందని ఇప్పటికే ప్రభుత్వం వెల్లడించింది. తొలివిడతలో వచ్చిన దరఖాస్తుల్లో నిబంధనలకు అనుగుణంగా పూర్తిఫీజులు ఆగస్టు 15 నాటికి విడుదల చేస్తామని ప్రకటించింది. ఎస్సీ విద్యార్థులకు రెండేళ్లుగా ఈ విధానం అమలు చేస్తున్నా.. ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, దివ్యాంగ విద్యార్థులకు ఈ ఏడాది నుంచి కొత్త విధానం అమల్లోకి వస్తోంది. ఈ మేరకు ఎలక్ట్రానిక్ పేమెంట్ అండ్ అప్లికేషన్ సిస్టమ్ ఆఫ్ స్కాలర్‌షిప్స్(ఈ-పాస్)లో దరఖాస్తు పద్ధతిని మార్చింది. ప్రతి విద్యార్థి పదోతరగతిలోని పేరు.. ఆధార్‌తో సరిపోలాల్సిందే. లేకుంటే దరఖాస్తు ముందుకు కదలదు. పేరు సరిపోలని వారు ఆధార్‌లో మార్చుకోవాల్సిందే. పోస్టుమెట్రిక్ ఉపకార వేతనాలు, బోధన ఫీజుల దరఖాస్తు, పరిశీలన, ఆమోదం, నిధుల విధానాన్ని నోడల్ విభాగమైన ఎస్సీ సంక్షేమశాఖ వివరించింది.

### దరఖాస్తు ఇలా..

◆ 2026-27 ఈ-పాస్ దరఖాస్తు విధానం మూడు అంచెలుగా డెమో ఆథెంటికేషన్, బయోమెట్రిక్ ఆథెంటికేషన్, రిజిస్ట్రేషన్ ఉంటుంది.
◆ డేస్కాలర్, కాలేజ్ ఎటాచ్డ్ హాస్టల్స్(సీఏఎస్) ఫ్రెషర్స్, రెన్యువల్ విద్యార్థులు నేరుగా, ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులు సంబంధిత వార్డెన్‌ల లాగిన్ ద్వారా దరఖాస్తు చేయాలి.

### 1. డెమో ఆథెంటికేషన్....

◆ విద్యార్థి పేరును ఆధార్, పదోతరగతి మెమోతో సరిపోల్చడమే డెమో ఆథెంటికేషన్(ధ్రువీకరణ). తొలుత విద్యార్థి పదోతరగతి హాల్‌టికెట్ నంబరు, పుట్టినతేదీ, పాస్ అయిన ఏడాది వంటి వివరాలు నమోదు చేయాలి.
◆ ప్రభుత్వ డేటాబేస్ ప్రకారం విద్యార్థి పూర్తి వివరాలు ప్రత్యక్షమవుతాయి. కులం, లింగం, ఉపకులం, ఆధార్ నంబరు, మొబైల్ నంబరు, కళాశాల వివరాలు నమోదు చేయాలి.
◆ రెన్యువల్ విద్యార్థులు పదోతరగతి వివరాలు నమోదు చేశాక పూర్వ దరఖాస్తు నంబరు, వ్యక్తిగత వివరాలు ప్రత్యక్షమవుతాయి. పదోతరగతిలో పేరు, ఆధార్‌తో సరిపోలితే దరఖాస్తుకు నంబరు వస్తుంది.

### 2. బయోమెట్రిక్ ధ్రువీకరణ...

రెన్యువల్, ఫ్రెషర్ దరఖాస్తు నంబరు వచ్చిన విద్యార్థులు మీసేవా కేంద్రాల్లో బయోమెట్రిక్ ధ్రువీకరణ చేయాలి.

### 3. సమగ్ర దరఖాస్తు సమర్పణ..

◆ బయోమెట్రిక్ తర్వాత ఈ-పాస్ వెబ్‌సైట్ ద్వారా మిగతా దరఖాస్తు పూర్తి చేయాలి.
◆ పదోతరగతి వివరాలు నమోదు చేసిన తర్వాత విద్యార్థి వివరాలు ప్రత్యక్షమవుతాయి. వాటిని అంగీకరించాలి. విద్యార్థి దరఖాస్తులో పేర్కొన్న ఆధార్ నంబరు.. వ్యక్తిగత బ్యాంకు ఖాతాతో అనుసంధానమై ఉండాలి.
◆ రెన్యువల్ దరఖాస్తుదారులు తప్పనిసరి పూర్వపరీక్ష మార్కుల మెమోను అప్‌లోడ్ చేయాలి.



### ఎస్టీ విద్యార్థుల ఓటీఆర్ ఇలా..

◆ ఎస్టీ విద్యార్థులు మొబైల్‌లో జాతీయ ఉపకారవేతనాల పోర్టల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆధార్ అనుసంధానిత మొబైల్ నంబరుతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆధార్ నంబరు నమోదు చేసి వచ్చే ఓటీపీని ధ్రువీకరించాక విద్యార్థి ఫొటో, వివరాలన్నీ ప్రత్యక్షమవుతాయి. తల్లిదండ్రులు, మెయిల్‌ఐడీ వివరాలు నమోదు చేశాక రిఫరెన్సు నంబరు వస్తుంది.
◆ రిఫరెన్సు నంబరుతో ఈ కేవైసీ పూర్తి చేయాలి. ఆ తర్వాత లైవ్‌ఫోటోతో ముఖగుర్తింపును ధ్రువీకరించాలి. ఓటీఆర్ నంబరు వస్తుంది. ఈ ఓటీఆర్ నంబరు లేదా ఆధార్ సహాయంతో ఉపకారవేతనాల పోర్టల్ ద్వారా దరఖాస్తు పూర్తి చేయాలి.
◆ దరఖాస్తులను కళాశాల ఆమోదించాక జిల్లా సంక్షేమ శాఖ అధికారి లాగిన్‌కు వెళ్తాయి. అక్కడ ఆమోదం పొందాక ఫీజులు ఒకేసారి మంజూరవుతాయి.

# గేట్-2027లో కొత్తగా రోబోటిక్స్ పేపర్

- వచ్చే ఫిబ్రవరి 6 నుంచి పరీక్షలు
- ఈసారి ఐఐటీ మద్రాస్‌కు నిర్వహణ బాధ్యత

ఈనాడు, హైదరాబాద్: గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్(గేట్)-2027లో కొత్తగా రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్ పేపర్ చేరింది. అలాగే ఒక పేపర్‌గా ఉన్న టెక్స్‌టైల్ ఇంజినీరింగ్ అండ్ ఫైబర్ సైన్స్‌ను ఇంజినీరింగ్ సైన్సెస్‌లో ఒక సెక్షనల్ పేపర్‌గా మార్చారు. అంటే కొత్తగా రోబోటిక్స్ పేపర్‌ను అదనంగా చేసినా.. మొత్తం పేపర్ల సంఖ్య గతేడాది మాదిరిగానే 30గా ఉంటుంది. ఈసారి పరీక్ష నిర్వహణ బాధ్యతలు ఐఐటీ మద్రాస్ చేపట్టగా.. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ఐదేళ్ల తర్వాత అన్ని పేపర్లలో సిలబస్‌ను సవరించినట్లు పేర్కొంది. ఈ పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి 6న మొదలై.. అదే నెల 21న పూర్తవుతాయి. వచ్చే నెల ఆగస్టు మధ్య నుంచి దరఖాస్తుల ప్రక్రియ మొదలవుతుందని సంస్థ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. బీటెక్‌తో పాటు బీఎస్సీ, బీఏ, బీకాం విద్యార్థులు ఈ పరీక్ష రాస్తారు. పరీక్షలో సాధించిన స్కోర్‌కు మూడేళ్లపాటు విలువ ఉంటుంది. దానితో ఎంటెక్‌లో చేరితే ఏఐసీటీఈ నుంచి కోర్సు పూర్తయ్యే రెండేళ్లపాటు ప్రతి నెలా రూ. 12,400 చొప్పున స్టయిపెండ్ అందుతుంది.

# లాసెట్ కౌన్సెలింగ్ రిజిస్ట్రేషన్ గడువు పెంపు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో మూడేళ్ల, ఐదేళ్ల ఎల్ఎల్‌బీలో ప్రవేశానికి లాసెట్ కౌన్సెలింగ్ రిజిస్ట్రేషన్ గడువు ఈ నెల 28 వరకు పొడిగించినట్లు ప్రవేశాల కన్వీనర్ ఆచార్య ఐ.పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

సోమవారం । 20 । జూలై । 2026
హైదరాబాద్ । www.sakshi.com

రౌండప్ సాక్షి

# ప్రైవేటు వర్సిటీల్లో తనిఖీలకు కమిటీ

- కాలేజీయేట్ ఎడ్యుకేషన్ చైర్మన్ అధ్యక్షతన...
- మొత్తం 9 అంశాలపై సమగ్ర అధ్యయనం

సాక్షి, హైదరాబాద్: ప్రైవేటు యూనివర్సిటీల్లో వాస్తవాలను వెలికి తీసేందుకు ప్రభుత్వం ఓ కమిటీని నియమించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ముఖ్యమంత్రి కార్యాలయం ఆదివారం వెల్లడించింది. అయేషా జైన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు విచారణలో దృష్టికి వచ్చిన అనేక ఫిర్యాదులను సుప్రీం కోర్టు ఇటీవల పరిశీలించింది. దీంతో దేశవ్యాప్తంగా ప్రైవేట్ యూనివర్సిటీల్లో తనిఖీలకు ఆదేశించింది. కాలేజీయేట్ ఎడ్యుకేషన్ చైర్మన్ అధ్యక్షతన ఏర్పాటైన ఈ కమిటీలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి, జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ కో–కన్వీనర్లుగా ఉంటారు. పాలమూరు వర్సిటీ రిజిస్ట్రార్, ఉస్మానియా వర్సిటీ చీఫ్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్, సాంకేతిక విద్య కమిషన్ అసిస్టెంట్ డైరెక్టర్లు సభ్యులుగా ఉంటారు. అవసరమైతే ఒక సబ్జెక్ట్ నిపుణుడిని నియమించుకునే అవకాశం కమిటీకి ప్రభుత్వం కల్పించింది. ఈ కమిటీ రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ యూనివర్సిటీలను సందర్శించి 9 అంశాలపై క్షుణ్ణంగా తనిఖీలు చేపడుతుంది.

### వీటిపైనే దృష్టి..

- యూనివర్సిటీని ఏ ఉద్దేశంతో ఏర్పాటు చేశారు? ఏర్పాటుకు ముందు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేశారా?
- వర్సిటీకి ప్రభుత్వం చేసిన భూ కేటాయింపులు, ఇతర ప్రయోజనాలు ఏంటి? అందుకు విధించిన షరతులు ఏమిటి?
- వర్సిటీ మేనేజ్‌మెంట్ కమిటీలో ఉన్న సభ్యులు ఎవరు? వారిని ఎలా ఎంపిక చేశారు?
- విద్యార్థులు వర్సిటీలో చేరడానికి ఏ విధానం అవలంబిస్తున్నారు. ఎంట్రన్స్‌కు సంబంధించిన విధివిధానాలను ప్రభుత్వం పరిశీలించిందా?
- బోధనా సిబ్బందిని ఎలా నియమించారు? యూజీసీ నిబంధనలను పాటించారా? ఆ నియామక ప్రక్రియను ప్రభుత్వం ధ్రువీకరించిందా?
- ఈ వర్సిటీల్లో ప్రభుత్వం తరచూ తనిఖీలు చేస్తుందా? నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకున్నారా? ఏవైనా మినహాయింపులు ఇచ్చారా?
- వర్సిటీల ఖాతాలను ఆడిట్ చేశారా? నిధుల మళ్లింపుపై పరిశీలన చేశారా? వర్సిటీ ఏర్పాటు చేసిన వ్యక్తి, ఆయన కుటుంబ సభ్యులకు చేసిన చెల్లింపులను పరిశీలించారా? వారు సంపాదించిన ఆస్తులను పరిశీలించారా?
- ఫిర్యాదుల పరిష్కారానికి ఏదైనా వ్యవస్థ ఉందా? అది పని చేస్తోందా? వాటిపై అప్పీల్ చేసుకునే అవకాశం ఉందా?
- వర్సిటీలు చట్టప్రకారం నిర్దేశించిన కనీస వేతనాలను బోధనా సిబ్బందికి చెల్లిస్తున్నాయా? సిబ్బంది వేతనాల రికార్డులను పరిశీలించారా? ఉల్లంఘనలపై ఏమైనా చర్య తీసుకున్నారా?

# ప్లేస్‌మెంట్స్ సంక్షోభం

- ఇంజినీరింగ్ కాలేజీల్లో కానరాని జోష్
- విద్యార్థులకు ఉద్యోగాలు కరువు
- భారీ నియామకాలకు బ్రేక్
- అధిక వేతన ప్యాకేజీలకు గండి
- ప్లేస్‌మెంట్స్‌పై ఆసక్తి చూపని దిగ్గజ కంపెనీలు
- సాఫ్ట్ స్కిల్స్ ఉన్నవారిపట్ల మొగ్గు
- టాప్ కాలేజీల్లోనే రిక్రూట్‌మెంట్లు



హైదరాబాద్, జూలై 19 (నమస్తే తెలంగాణ): ఇంజినీరింగ్ చదివితే ఉద్యోగం ఖాయమనే నమ్మకం క్రమంగా సన్నగిల్లుతున్నది. జీవితంలో స్థిరపడొచ్చన్న భావనకు బ్రేక్‌లు పడుతున్నాయి. ఈ ఏడాది పరిస్థితి చూస్తుంటే ఇదే బోధపడుతున్నది. ఐటీ రంగంలో మందగమనం, ఆర్థిక అనిశ్చితి, ఏఐ ప్రభావం, కంపెనీల వ్యయ నియంత్రణ చర్యలతో బీటెక్ ప్లేస్‌మెంట్స్ సంక్షోభంలో పడ్డాయి. ఈ ఏడాది రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్లేస్‌మెంట్స్ ఏమంత ఆశాజనకంగా లేవు. కేవలం టాప్, ప్రముఖ కాలేజీల్లోని విద్యార్థులు మాత్రమే అంతో ఇంతో ప్లేస్‌మెంట్స్ దక్కించుకోగా, మిగిలిన కాలేజీలు, గ్రామీణ కాలేజీల్లోని విద్యార్థులు ప్లేస్‌మెంట్స్ కష్టాలు ఎదుర్కొంటున్నారు. ప్యాకేజీలు కూడా నిరాశనకంగానే ఉన్నాయి. రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలుగా ఉండే వార్షిక వేతన ప్యాకేజీలు గణనీయంగా తగ్గాయి. కొన్ని కాలేజీల్లో సగటు వేతన ప్యాకేజీ రూ.8 లక్షలుగా ఉన్నది. కొద్ది మంది ఫ్రెషర్స్‌కు మాత్రమే ప్రారంభ వేతనాలు రూ.11 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఉంటున్నాయి. కొన్ని, కంపెనీలైతే ఇంటర్న్‌షిప్ ఆధారిత నియామకాలకే ప్రాధాన్యత ఇస్తున్నాయి. నాలుగేండ్లపాటు లక్షలు ఖర్చు చేసి చదివిన విద్యార్థుల్లో ఉద్యోగ భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొన్నది.

## పరిస్థితులిలా..

- గూగుల్, హెచ్ఎస్‌బీసీ, బ్యాంక్ ఆఫ్ అమెరికా, డెలాయిట్ వంటి సంస్థలు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ల్లో పాల్గొంటున్నాయి. ప్రముఖ కాలేజీల్లోనే ఇవి రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నాయి.
- ఈ ఏడాది మాస్ హైరింగ్, మాస్ రిక్రూట్‌మెంట్లకు బ్రేక్ పడింది. టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి కంపెనీల్లో భారీ నియామకాలు తగ్గాయి.
- కంపెనీలు రిక్రూట్‌మెంట్లు తగ్గించుకొని స్కిల్‌బేస్డ్ ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి.
- టాప్ 10 కాలేజీల్లో మాత్రమే ప్లేస్‌మెంట్లు ఆశాజనకంగా ఉన్నాయి. స్కిల్డ్, డిజిటల్ టెక్నాలజీ అవగాహన ఉన్న వారినే కంపెనీలు రిక్రూట్ చేసుకుంటున్నాయి.
- హైదరాబాద్ వెలుపల గల ప్రైవేట్ కాలేజీల్లో ఆశించిన స్థాయిలో ప్లేస్‌మెంట్లు లేవు. కొన్ని కాలేజీల్లో అయితే సింగిల్ డిజిట్ కంటే తక్కువ నియామకాలు నమోదైనట్టు కాలేజీల యాజమన్యాలు చెప్తున్నాయి.
- సెమికండక్టర్ రంగంలో అవకాశాలు పెరుగడంతో ఈసీఈ, ఈఈఈ, మెకానికల్, వీఎల్ఎస్ఐ, ఎంబీడెడ్ సిస్టమ్స్ విద్యార్థులకు అవకాశాలు కాస్త మెరుగ్గా ఉన్నాయి.
- గండిపేటలోని ఓ ప్రముఖ కాలేజీలో నిరుటితో పోల్చితే మాస్ హైరింగ్ తగ్గింది. మేడ్చల్ దగ్గర గల ఓ కాలేజీలో పరిమితంగానే విద్యార్థులు ప్లేస్‌మెంట్స్ దక్కించుకున్నారు.
- 15 కాలేజీల్లో అయితే 50% లోపు విద్యార్థులు మాత్రమే ఉద్యోగాలు దక్కించుకున్నారు. మరో 10 కాలేజీల్లో 30% మంది మాత్రమే ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

### పెద్ద కంపెనీలు రావడం లేదు

గతంలో వందల సంఖ్యలో విద్యార్థులను రిక్రూట్ చేసుకున్న కంపెనీలు ఏఐ ప్రభావంతో వెనక్కి తగ్గాయి. కొత్త రిక్రూట్‌మెంట్స్‌ను వాయిదావేస్తున్నాయి. ఒకప్పుడు వందల సంఖ్యలో ఫ్రెషర్స్‌ను నియమించుకున్న కంపెనీలు మాస్ హైరింగ్ తగ్గించుకున్నాయి. చాలా పరిమిత నియామకాలకే మొగ్గు చూపుతున్నట్టు పరిస్థితులు వెల్లడిస్తున్నాయి. దీంతో సగటు విద్యార్థికి క్యాంపస్ ఉద్యోగం దక్కడం కష్టమవుతున్నది. ప్లేస్‌మెంట్స్ కోసం పెద్ద పెద్ద కంపెనీలు రావడం లేదు. చిన్నా చితక కంపెనీలే వస్తున్నాయి. ఈ ఏడాది ఓయూ ఇంజినీరింగ్ కాలేజీలో అమెజాన్, ఒరాకిల్ వంటి పెద్ద కంపెనీలు ప్లేస్‌మెంట్స్ డ్రైవ్‌ను నిర్వహించలేదు. చిన్నా చితక కంపెనీలు మాత్రమే విద్యార్థులను రిక్రూట్ చేసుకొనేందుకు ఆసక్తి చూపించాయి. సేయింట్ మేరీ ఇంజినీరింగ్ కాలేజీలోనూ ఇదే పరిస్థితి నెలకొన్నది.

### స్కిల్స్ ఉన్నవారికే..

రాష్ట్రంలో ప్లేస్‌మెంట్స్ సీజన్ ముగింపు దశకు చేరుకున్నది. రిక్రూట్‌మెంట్ డ్రైవ్స్ దాదాపు ముగిశాయి. కంపెనీలు స్కిల్స్ ఉన్నవారు, అత్యుత్తమ నైపుణ్యాలు కలిగిన వారినే ఎంపికచేసుకున్నాయి. కొద్దిమంది విద్యార్థులకే భారీ ప్యాకేజీలు దక్కాయి. పలు కంపెనీలు క్యాంపస్ డ్రైవ్‌లు నిర్వహించినా ఎంపికలు చాలా తక్కువగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఓ కాలేజీలో సీఎస్ఈ కోర్సు పూర్తిచేసిన 160 మంది రాత పరీక్ష, ఇంటర్వ్యూలు ఎదుర్కొంటే పట్టుమని పది మంది కూడా ఉద్యోగాలు దక్కించుకోలేదు. కంపెనీలు మార్కుల కంటే ఏఐ, కోడింగ్, డాటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి ప్రత్యేక నైపుణ్యాలున్న వారిని పరీక్షించి రిక్రూట్ చేసుకుంటున్నాయి. ఈ నైపుణ్యాలు లేని వారికి, కేవలం పట్టాలు సాధించిన వారికి తిప్పలు తప్పడం లేదు. ఫలితంగా విద్యార్థులు అదనపు నైపుణ్యాలు సంపాదించేందుకు, కోడింగ్ వంటి వాటిపై పట్టు సాధించేందుకు కోచింగ్ సెంటర్లకు క్యూ కడుతున్నారు.

## ఇంటర్న్‌షిప్‌లపై కంపెనీల ఆసక్తి



ఇంజినీరింగ్‌లో ప్రస్తుతం ఇంటర్న్‌షిప్‌ల ట్రెండ్ నడుస్తున్నది. కంపెనీలు ఇంటర్న్‌లుగా తీసుకొని తమకు కావాల్సినవిధంగా మలుచుకుంటున్నాయి. ప్లేస్‌మెంట్స్ విషయానికి వస్తే, టాప్ కంపెనీలు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ల పట్ల ఆసక్తి చూపడం లేదు. మిగిలిన కంపెనీలు స్కిల్స్ ఉన్నవారినే రిక్రూట్ చేసుకొంటున్నాయి.

**- ప్రొఫెసర్ చంద్రశేఖర్, ఓయూ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్**

## అన్ని కాలేజీల్లోనూ ఇదే సమస్య



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం ఐటీ రంగంపై స్పష్టంగా కనిపిస్తున్నది. దీని ప్రతికూల ప్రభావాలు రిక్రూట్‌మెంట్‌పై పడ్డాయి. ఫ్రెషర్స్‌ను రిక్రూట్ చేసుకొనే విషయంలో కంపెనీలు ఆచితూచి అడుగేస్తున్నాయి. ప్లేస్‌మెంట్స్ కాస్త తగ్గిన మాట వాస్తవం. ఈ సమస్య మా కాలేజీల్లోనే కాదు.. అన్ని కాలేజీల్లోనూ ఉన్నది. సాంకేతికత మారినప్పుడల్లా ఏదో ఒక కుదుపునకు గురికావడం, ట్రెండ్ మారడం సహజమైంది.

**- వరప్రసాద్‌రెడ్డి, హోలిమేరీ ఇంజినీరింగ్ కాలేజీ చైర్మన్**

CITY
DECCAN CHRONICLE | HYDERABAD | MONDAY | 20 JULY 2026

# TG panel probes pvt universities

DC CORRESPONDENT
HYDERABAD, JULY 19

The state government has begun inspections of private universities, including Malla Reddy University, before filing an affidavit in the Supreme Court on their establishment, admissions, staffing, finances and regulatory compliance.

The exercise follows the Supreme Court directions in 'Ayesha Jain vs. Amity University, Noida and others', in which the court sought replies from states on how private universities were created and how they function. The state has appointed a six-member committee chaired by the commissioner of collegiate education to inspect private universities.

The secretary of the Telangana Council of Higher Education is the convener, while the JNTUH Registrar is the member-convener. The Palamuru University Registrar, Osmania University's chief finance and accounts officer and an assistant director from the technical education department are members.

Teams are checking nine areas, including the purpose behind each university, feasibility studies, land and benefits given by the government, management control, admission rules and faculty recruitment. They will verify compliance with UGC norms, staff salaries, grievance committees, audits and possible diversion of funds.

Particular attention will be paid to institutions that claim to operate on a "no-profit, no-loss" basis.

# T to submit report on private universities as ordered by SC

## Court Wants To Check If Norms Are Being Met

Roushan.Ali@timesofindia.com

**SCANNER ON HIGHER EDU INSTITUTIONS**

- Inspection team begins visiting private varsities acro[ss] the state to examine 9 key are[as] identified by the Supreme Court
- Commissioner of Collegiate Education to head high-level inspection committee



**FOLLOWING PARAMETERS TO BE CHECKED:**

- Rationale for establishing the university
- Feasibility studies conducted before its establishment
- Land allotments and govt concessions
- Governance structure
- Admission procedures
- Recruitment of teaching staff
- Compliance with UGC regulations
- Periodic govt inspections
- Grievance redressal for students and faculty; statutory pay to staff
- Financial transparency under "no-profit, no-loss" model

**Hyderabad:** In compliance with the Supreme Court's directions, the Telangana govt has begun inspections of private universities and will soon submit an affidavit on their functioning, financial transparency and other details, responding to all nine queries raised by the apex court.

The Supreme Court has initiated a nationwide review of private universities, raising questions over the circumstances under which they were established, their objectives, governance, academic standards and regulatory compliance. The directions were issued during the hearing of the Ayesha Jain vs Union of India case, following complaints regarding the functioning of several private universities across the country.

Expressing concern over the manner in which some private universities are operating, the apex court directed all state govts to conduct detailed inspections and submit affidavits containing comprehensive information on various aspects of their functioning. The court wants to ascertain whether these institutions are complying with statutory norms and fulfilling the objectives for which they were established.

### Committee formed

In line with the directions, the state govt constituted a high-level inspection committee headed by the Commissioner of Collegiate Education (CCE). The committee comprises the secretary of the Telangana Council of Higher Education (TGCHE) as convener, the registrar of JNTU as member-convener, the registrar of Palamuru University, the chief finance and accounts officer of Osmania University, and the assistant director (Academic-C) of the department of technical education as members. The committee has also been empowered to engage subject experts whenever required.

The Supreme Court has also sought details on whether university funds have been diverted for personal benefit, including payments to founders or their family members and acquisition of private assets. It has asked state govts to clarify whether audits have been conducted, whether any violations have been detected, and what action has been taken against institutions found violating regulations.

The Telangana govt is expected to submit a detailed affidavit before the Supreme Court after the inspection committee completes its assessment of private universities in the state.

ఈనాడు

సోమవారం జులై 20, 2026

# ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో కొనసాగుతున్న తనిఖీలు

ఈనాడు, హైదరాబాద్: సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ తనిఖీలు చేస్తోంది. తనిఖీల వివరాలతో రూపొందించే సమగ్ర అఫిడవిట్‌ను ప్రభుత్వం సుప్రీంకోర్టుకు సమర్పించనుంది. ఆ తర్వాత సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ప్రభుత్వం తదుపరి కార్యాచరణ చేపట్టనుంది. ప్రైవేటు వర్సిటీల ఏర్పాటు వెనుక ఉన్న అసలు ఉద్దేశాలు, అందుతున్న విద్యా ప్రమాణాల స్థాయిపై తనిఖీలుచేసి నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారు. తనిఖీ బృందం 9 అంశాలతోపాటు ఇత[illegible]షయాలను పరిశీలించి నివేదిక రూపొందించనుంది.

# నేడు ఈ-సెట్ స్పాట్ కౌన్సెలింగ్

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ అనుబంధ కళాశాలల్లో మిగిలిపోయిన బీటెక్, బీఫార్మసీ(లేటరల్ ఎంట్రీ) సీట్ల భర్తీ కోసం సోమవారం ఉదయం 10 గంటలకు వర్సిటీ ప్రవేశాల విభాగంలో ఈ-సెట్ స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. మొత్తం 291 సీట్లు మిగిలాయి. ఇందులో అత్యధికంగా వనపర్తి, సిరిసిల్ల, జగిత్యాల, సుల్తాన్‌పూర్ కళాశాలల్లో ఉన్నాయని ప్రవేశాల విభాగం డైరెక్టర్ డాక్టర్ బి.బాలునాయక్ చెప్పారు. విద్యార్థులు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలతో నేరుగా కౌన్సెలింగ్‌లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. సీట్లు పొందిన వారు ట్యూషన్ ఫీజు అప్పటికప్పుడు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

ప్రభాత
వెలుగు
సోమవారం | హైదరాబాద్
20.07.2026
www.v6velugu.com

## ప్రైవేట్ వర్సిటీల గుట్టు విప్పేందుకు
# సర్కార్ తనిఖీలు

- విద్య పేరుతో దోపిడీకి చెక్ పెట్టేలా సుప్రీంకోర్టు కొరడా
- 9 కీలక అంశాలపై రిపోర్ట్ ఇవ్వాలని రాష్ట్రానికి ఆదేశం
- రంగంలోకి దిగిన హైలెవెల్ కమిటీ.. నిధుల మళ్లింపుపై స్పెషల్ ఆడిట్
- సిబ్బంది అర్హతల నుంచి వసతుల వరకు ఆరా

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని ప్రైవేట్ యూనివర్సిటీల అక్రమాలపై సర్కారు విచారణ చేపట్టింది. విద్యను సేవా దృక్పథంతో అందిస్తున్నాయా లేక వ్యాపారంగా మార్చుకున్నాయా అన్న కోణంలో సర్వోన్నత న్యాయస్థానం సీరియస్ అవ్వడంతో ప్రభుత్వం రంగంలోకి దిగింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రతి ప్రైవేట్ వర్సిటీలో తనిఖీలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ తనిఖీలతో వర్సిటీల అసలు లక్ష్యం, అక్కడ అందుతున్న విద్యా ప్రమాణాల నాణ్యతను నిగ్గుతేల్చనున్నారు. దీనికి అనుగుణంగా వర్సిటీల్లో అధికారులు తనిఖీలు మొదలుపెట్టారు. స్టేట్‌లో 20 వరకూ ప్రైవేటు, డీమ్డ్ వర్సిటీలు ఉన్నాయి. వీటికి పర్మిషన్ ఇచ్చేంత వరకే సర్కారు పని.. ఆ తర్వాత అటువైపు చూసే నాథుడే కరువయ్యారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కాలేజీయేట్ ఎడ్యుకేషన్ చైర్మన్ అధ్యక్షతన ఒక ఉన్నత స్థాయి తనిఖీ కమిటీని నియమించింది. ఈ కమిటీలో హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ సెక్రటరీ, జేఎన్టీయూ రిజిస్ట్రార్, ఓయూ ఫైనాన్స్ ఆఫీసర్‌తో పాటు టెక్నికల్ ఎడ్యుకేషన్ నిపుణులను సభ్యులుగా చేర్చింది. ఈ బృందం ఇప్పటికే రాష్ట్రంలోని ప్రైవేట్ యూనివర్సిటీలను సందర్శిస్తూ అక్కడి రికార్డులను వెరిఫై చేస్తోంది. కేవలం కాగితాల మీద విద్యా సంస్థలను చూపిస్తున్నారా లేక క్షేత్రస్థాయిలో వసతులు ఉన్నాయా అన్నది పరిశీలిస్తోంది. ప్రైవేటు వర్సిటీలతో పాటు ఫిర్యాదులున్న సుమారు 20 ప్రైవేటు కాలేజీల్లోనూ తనిఖీలు చేపట్టినట్టు అధికారులు చెప్తున్నారు.

**ఆ 9 అంశాలపైనే సుప్రీం ఫోకస్..**

ప్రధానంగా తొమ్మిది కీలక అంశాలపై సమగ్ర వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. వర్సిటీ ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశం ఏంటి?.. ప్రభుత్వ భూములు ఏమైనా కేటాయించారా?.. అడ్మిషన్ల ప్రక్రియ చట్టబద్ధంగా ఉందా?.. వంటి అంశాలపై ఆరా తీస్తోంది. ముఖ్యంగా బోధనా సిబ్బంది నియామకంలో యూజీసీ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అన్నది ప్రధానంగా తనిఖీ చేస్తున్నారు. వీటితో పాటు స్టూడెంట్స్, స్టాఫ్ ఫిర్యాదుల పరిష్కారానికి సరైన వ్యవస్థ ఉందో లేదో కూడా కమిటీ పరిశీలిస్తోంది.

**నిధుల మళ్లింపుపై ఆడిట్**

లాభాపేక్ష లేని సంస్థలుగా రిజిస్టర్ అయి.. కోట్లాది రూపాయల ఫీజులను వసూలు చేస్తున్న వర్సిటీలు, ఆ నిధులను ఎక్కడికి మళ్లిస్తున్నాయనే దానిపై ప్రభుత్వం నిశితంగా ఆడిట్ నిర్వహిస్తోంది. యజమానులు లేదా వారి కుటుంబ సభ్యుల వ్యక్తిగత ఆస్తుల కొనుగోలుకు వర్సిటీ నిధులను వాడుతున్నారా అన్న కోణంలో నివేదిక సిద్ధం చేస్తున్నారు. ఈ తనిఖీల ఆధారంగా రూపొందించిన సమగ్ర అఫిడవిట్‌ను ప్రభుత్వం సుప్రీంకోర్టుకు సమర్పించనుంది. ఆ తర్వాతే కోర్టు ఇచ్చే తీర్పును బట్టి నిబంధనలు ఉల్లంఘించిన వర్సిటీలపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## వర్సిటీ ఖాళీల భర్తీకి
# మళ్లీ కామన్ బోర్డు

**బిల్లులోని అంశాలను మార్చే యోచనలో సర్కారు**

- స్క్రీనింగ్ టెస్ట్ బోర్డుకే.. భర్తీ బాధ్యత వర్సిటీలకే అప్పగించే చాన్స్
- గతంలో వెనక్కి తీసుకున్న ఫైల్‌ను సరిచేసే పనిలో ఆఫీసర్లు
- లీగల్ చిక్కులు, పైరవీలకు చెక్ పెట్టడమే లక్ష్యంగా ముందుకు



**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ ప్రక్రియ మళ్లీ మొదటికొచ్చింది. ఏ వర్సిటీకి ఆ వర్సిటీ సొంతంగా నోటిఫికేషన్లు ఇచ్చుకునే వెసులుబాటును పక్కనపెట్టి, మళ్లీ 'కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు' ద్వారానే నియామకాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనితో రిక్రూట్‌మెంట్ ప్రక్రియ వేగవంతం కావడమే కాకుండా, న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడొచ్చని సర్కారు యోచిస్తోంది. ప్రధానంగా యూనివర్సిటీ నియామకాల్లో జరిగే పైరవీలకు చెక్ పెట్టాలని డిసైడ్ అయింది. ఇందుకోసం గతంలో రూపొందించిన కామన్ బోర్డు బిల్లులోని వివాదాస్పద అంశాలను సవరించి, కొత్త గైడ్‌లైన్స్ ఇచ్చే దిశగా సర్కారు అడుగులు వేస్తోంది. యూనివర్సిటీ పోస్టుల భర్తీ కోసం గత ప్రభుత్వం అసెంబ్లీలో 'కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు' బిల్లును పాస్ చేసింది. అయితే, దీనిపై అప్పటి గవర్నర్ తమిళిసై సందేహాలు వ్యక్తం చేస్తూ ఫైల్‌ను రాష్ట్రపతికి పంపారు. యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా బోర్డు ఏర్పాటు ఉందంటూ కేంద్ర హోంశాఖ కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణ కోరింది. దీంతో నిబంధనలకు అనుగుణంగా మార్పులు చేసి మళ్లీ పంపిస్తామని తాజాగా ప్రస్తుత సర్కారు ఆ ఫైల్‌ను వెనక్కి తీసుకుంది. ఈ విషయాన్ని యూజీసీకి విద్యాశాఖ ఆఫీసర్లు ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే కాంట్రాక్టు ఉద్యోగులను మినహాయించి, మిగిలిన పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉంది. అయితే, ఆ పోస్టులను మినహాయిస్తే రోస్టర్ పాయింట్లలో ఇబ్బందులు వచ్చే చాన్స్ ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. అందుకే ఈ సమస్యకు న్యాయపరమైన ఆటంకాలు ఎదురవ్వకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**ఆలస్యమవుతుందనే 'హైబ్రిడ్' మోడల్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలుత ఏ యూనివర్సిటీకి ఆ వర్సిటీయే ఖాళీలను నింపుకునేలా అనుమతినిస్తూ గైడ్‌లైన్స్ రిలీజ్ చేసింది. కానీ, రాష్ట్రంలో ఎక్కువ యూనివర్సిటీలు ఉండటంతో, అవి విడివిడిగా నోటిఫికేషన్లు ఇస్తే ప్రక్రియ ఏళ్ల తరబడి సాగుతుందని, రోస్టర్ పాయింట్లు, మెరిట్ లిస్టుల విషయంలో కన్ఫ్యూజన్ వస్తుందని అధికారులు భావిస్తున్నారు. అందుకే స్క్రీనింగ్ టెస్టు నిర్వహించి, ఫలితాలు ఇచ్చే బాధ్యతను మాత్రమే బోర్డుకు అప్పగించి.. ఆ తర్వాత మెరిట్, రిజర్వేషన్ల ప్రకారం అపాయింట్‌మెంట్ ఇచ్చే బాధ్యతను వర్సిటీలకు వదిలేయాలనే 'హైబ్రిడ్ మోడల్'ను పరిశీలిస్తున్నారు. ఈ లెక్కన కాంట్రాక్టు లెక్చరర్లు పని చేస్తున్న పోస్టులను మినహాయించి, సుమారు 440 వరకూ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేసే అవకాశం ఉంది.

**యూజీసీ నిబంధనలకే మొగ్గు**

గతంలో కేంద్ర హోం శాఖ లేవనెత్తిన అభ్యంతరాలను దృష్టిలో ఉంచుకుని, యూజీసీ నిబంధనలకు లోబడి ఈ బోర్డు విధివిధానాలను రూపొందించాలని సర్కారు నిర్ణయించింది. బోర్డు కేవలం ఒక ఏజెన్సీలా పరీక్షలు మాత్రమే నిర్వహిస్తుందని, తుది ఎంపికలో వర్సిటీల స్వయం ప్రతిపత్తికి భంగం కలగదని స్పష్టం చేయనుంది. త్వరలోనే దీనిపై సర్కారు పెద్దలతో విద్యాశాఖ ఉన్నతాధికారులు చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. వచ్చే ఆరు నెలల్లోగా ఈ ప్రక్రియను ఒక కొలిక్కి తీసుకురావాలని, లేకపోతే నియామకాలు మరింత జాప్యం అయ్యే ప్రమాదం ఉందని విద్యాశాఖ వర్గాల్లో ఆందోళన నెలకొంది.

ప్రభాత
వెలుగు
సోమవారం | హైదరాబాద్
20.07.2026
www.v6velugu.com



# 22న టీజీ ఎప్‌సెట్ సీట్ల కేటాయింపు

**సాయంత్రం వరకూ 36,032 మంది వెబ్ ఆప్షన్లు**

**హైదరాబాద్, వెలుగు:** టీజీ ఎప్ సెట్ రెండో విడత సీట్ల కేటాయింపు ఈనెల 22న చేపట్టనున్నారు. రెండో విడతలో విద్యార్థులు భారీగా వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకుంటున్నారు. ఆదివారం సాయంత్రం వరకూ మొత్తం 36,032 మంది విద్యార్థులు తమ పాస్‌వర్డ్‌లను జనరేట్ చేసుకుని వెబ్ ఆప్షన్లను ఎంచుకున్నారు. వీరంతా కలిపి ఏకంగా 23,34,384 ఆప్షన్లను నమోదు చేయడం గమనార్హం. రికార్డు స్థాయిలో ఓ విద్యార్థి ఏకంగా 957 ఆప్షన్లను ఎంచుకున్నాడు. కాగా రెండో విడతలో కొత్తగా 2731 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నారు. వీరిలో 2,675 మంది విద్యార్థులు సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. కాగా వెబ్ ఆప్షన్ల ప్రక్రియకు ఆదివారం అర్ధరాత్రి వరకూ కొనసాగింది.

# ప్రైవేటు వర్సిటీల ఏర్పాటు ఉద్దేశమేంటి?

## బోధనా సిబ్బంది విద్యార్హతలు, అడ్మిషన్లకు నిబంధనలేమిటి?

- భూములేమైనా కేటాయించారా.. నిబంధనలు పెట్టారా?
- ఖాతాల నిర్వహణ, నిధుల మళ్లింపుపై నిఘా ఉందా?
- నిబంధనలకు అనుగుణంగా నిర్వహణ కొనసాగుతోందా?
- రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో ప్రభుత్వ తనిఖీలు
- సుప్రీంకోర్టు ఆదేశం మేరకు పరిశీలన.. త్వరలో అఫిడవిట్

హైదరాబాద్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రైవేటు విశ్వవిద్యాలయాలపై ప్రభుత్వం దృష్టిసారించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు.. సదరు ప్రైవేటు యూనివర్సిటీల స్థాపన వెనుక ఉన్న ఉద్దేశాలు, లక్ష్యాలు, నిర్వహణ తీరు, నిధుల వినియోగం వివరాలను పరిశీలించేందుకు చర్యలు చేపట్టింది. ఇందుకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఆధ్వర్యంలో తనిఖీలు చేపడుతోంది. పూర్తిస్థాయిలో వివరాలు సేకరించిన తర్వాత సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయనుంది.

### అడ్డగోలుగా వర్సిటీల ఏర్పాటుతో..

ఇటీవల దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఏర్పాటవుతున్న ప్రైవేట్ విశ్వవిద్యాలయాల వెనుక అసలు ఉద్దేశాలు, నిర్వహణ తీరును తేల్చడంపై సర్వోన్నత న్యాయస్థానం దృష్టి సారించింది. ఆయేషా జైన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు విచారణలో తన దృష్టికి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి.. దేశవ్యాప్తంగా ప్రైవేట్ యూనివర్సిటీల్లో తనిఖీలు చేసి, అఫిడవిట్లు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. దీనితో తెలంగాణ ప్రభుత్వం ఇటీవల కాలేజీయేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ (సీసీఈ) ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసింది. కన్వీనర్‌గా తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి, సభ్య కన్వీనర్‌గా జేఎన్‌టీయూ రిజిస్ట్రార్, సభ్యులుగా పాలమూరు వర్సిటీ రిజిస్ట్రార్, ఉస్మానియా వర్సిటీ చీఫ్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్, సాంకేతిక విద్య కమిషనర్, అసిస్టెంట్ డైరెక్టర్లకు బాధ్యతను అప్పగించింది. ఈ కమిటీ రాష్ట్రంలోని ప్రైవేట్ యూనివర్సిటీలలో తనిఖీలు చేస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశించిన మేరకు ప్రతి వర్సిటీ నుంచి తొమ్మిది అంశాల వివరాలను సేకరిస్తోంది. సమగ్ర అఫిడవిట్ రూపొందించి సుప్రీంకోర్టుకు సమర్పించనుంది. అనంతరం సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టనుంది.

### పరిశీలిస్తున్న 9 కీలక అంశాలివే..

- సదరు ప్రైవేటు యూనివర్సిటీ ఏర్పాటుకు కారణాలు, ఉద్దేశాలు ఏమిటి? స్థాపనకు ముందు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేశారా? ఏమైనా విధానపరమైన పరిశీలన చేశారా? చేస్తే ఆ వివరాలేమిటి?
- యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం ఏవైనా భూకేటాయింపులు చేసిందా? ప్రయోజనాలు కల్పించిందా? విధించిన షరతులు ఏమిటి?
- వర్సిటీని వాస్తవంగా నిర్వహిస్తున్న సొసైటీ, సంస్థ, వ్యక్తి ధ్యేయం ఏమిటి? మేనేజ్‌మెంట్ కమిటీలో ఉన్న సభ్యులు ఎవరు? వారిని ఎలా ఎంపిక చేశారు? అందరి సమగ్ర వివరాలేమిటి?
- విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించడానికి ఏ విధానం అవలంబిస్తున్నారు. అందుకు అనుసరిస్తున్న ప్రమాణాలు, నిబంధనలు చట్టానికి అనుగుణంగా ఉన్నాయా? వాటిని రాష్ట్ర ప్రభుత్వం ధ్రువీకరించిందా?
- బోధనా సిబ్బందిని ఎలా నియమించారు? ఏ కమిటీ ఎంపిక చేసింది. సిబ్బంది నియామకాలు యూజీసీ నిబంధనలకు లోబడే జరిగాయా? ఆ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ధ్రువీకరించిందా?
- రాష్ట్రంలోని ఇతర విద్యా సంస్థలు, యూనివర్సిటీలకు విధించిన నిబంధనలు, షరతులను ఈ ప్రైవేటు యూనివర్సిటీలు పాటిస్తున్నాయా? దీనిని నిర్ధారించడానికి రాష్ట్ర ప్రభుత్వం తనిఖీ బృందాలేవైనా ఏర్పాటు చేసిందా? ఆ తనిఖీలు, నిబంధనల ఉల్లంఘన ఉంటే తీసుకున్న చర్యల వివరాలేమిటి?
- లాభాపేక్ష లేని, నష్టం లేని ప్రాతిపదికన పనిచేస్తున్నామని ప్రకటించుకున్న యూనివర్సిటీలు.. వాస్తవంగా అలానే పనిచేస్తున్నాయా? వాటి ఖాతాలను ఖాతాలను ఆడిట్ చేశారా? నిధుల మళ్లింపుపై ఏవైనా పరిశీలన చేశారా? యూనివర్సిటీ ఏర్పాటు చేసిన వ్యక్తి, వారి కుటుంబసభ్యులకు చేసిన చెల్లింపులను నిశితంగా పరిశీలించారా? వారు సంపాదించిన ఆస్తులను పరిశీలించారా?
- సదరు ప్రైవేటు వర్సిటీలో విద్యార్థులు, బోధనా సిబ్బంది ఫిర్యాదుల పరిష్కారానికి ఏదైనా వ్యవస్థ ఉందా? సరిగా పనిచేస్తోందా? ఏవైనా ఫిర్యాదులు అందాయా? వాటిని పరిష్కరించారా?
- అధ్యాపకులు, సిబ్బందికి చట్టప్రకారం నిర్దేశించిన కనీస వేతనాలను ఆయా ప్రైవేటు వర్సిటీలు చెల్లిస్తున్నాయా? సిబ్బంది వేతనాల రికార్డులను పరిశీలించారా? నిబంధనల ఉల్లంఘన ఏదైనా గుర్తించారా? గుర్తిస్తే ఏమైనా చర్య తీసుకున్నారా?

## ఆదాయ వివరాలు ఇవ్వడం కుదరదు

- ఫీజులను వెబ్‌సైట్లలో ప్రకటిస్తున్నాం కదా
- స్పష్టం చేసిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు

హైదరాబాద్, జూలై 19(ఆంధ్రజ్యోతి): పాఠశాల విద్యాశాఖ తాజా ఆదేశాలపై ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు మండిపడుతున్నాయి. గత రెండు సంవత్సరాల ఆదాయ వివరాలు సమర్పించాలన్న ఆదేశాలపై.. తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తమ సొంత నిధులతో పాఠశాలలు నడుపుకుంటుంటే.. విద్యాశాఖ పెత్తనం ఏంటని ట్రస్మా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్ఎన్.రెడ్డి, కె.అనిల్ కుమార్ ప్రశ్నించారు. తమ ఆదాయ వివరాలు ఇస్తే, విద్యాశాఖ వద్ద సురక్షితంగా ఉంటుందన్న నమ్మకం లేదన్నారు. కనుక ప్రభుత్వానికి ఇవ్వడం కుదరదని ఆదివారం ఇక్కడ నిర్వహించిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్స్ కార్పొరేట్ పాఠశాలల పేరుతో తాము విద్యార్థుల నుంచి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేయడం లేదన్నారు. వార్షిక ఫీజు రూ. 15-50వేల మధ్యలోనే ఉంటుందని స్పష్టం చేశారు. ఫీజుల వివరాలను బోర్డుల్లో ప్రదర్శిస్తూ, అధికారిక వెబ్‌సైట్లోనూ ఉంచుతున్నట్టు చెప్పారు.

# రెండో విడతలో అదనంగా 4,347 బీటెక్ సీట్లు

- నేటివరకే వెబ్ ఆప్షన్ల గడువు

ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ రెండో విడతలో మరో 4,347 బీటెక్ సీట్లు కలిశాయి. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించడంతో వాటిని కౌన్సెలింగ్‌లో చేర్చారు. కన్వీనర్, యాజమాన్య కోటా కలిపితే 6,210 సీట్లు కొత్తగా పెరిగినట్లే. వాటిల్లో 70 శాతం సీట్లను కన్వీనర్ కోటా కింద భర్తీ చేస్తారు. మొత్తం 54 కళాశాలల్లో కొత్తగా సీట్లు పెరగగా.. మరో రెండు కళాశాలలకు సర్కారు అనుమతిచ్చింది. కూకట్‌పల్లి విలేజ్‌లో ఓ కళాశాల ప్రారంభమైంది. చేవెళ్లలో గతంలో ఉన్న కళాశాల మూతపడగా.. దానికి కూడా మళ్లీ తరగతుల నిర్వహణకు అనుమతి ఇచ్చింది. ఈ రెండింట్లో 240 సీట్ల చొప్పున అందుబాటులోకి వచ్చాయి. తొలివిడత కౌన్సెలింగ్ తర్వాత మిగిలినవి 27,487 సీట్లుండగా.. రెండో విడత కౌన్సెలింగ్‌కు మొత్తం 31,834 సీట్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ నెల 17న రెండో విడత మొదలవ్వగా.. కొత్తగా 2,622 మంది సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరయ్యారు. శనివారం ఉదయం వెబ్ ఆప్షన్ల ప్రక్రియ మొదలవ్వగా.. తొలిరోజే 27,197 మంది ఆప్షన్లు ఇచ్చుకున్నారు. వెబ్‌ఆప్షన్ల గడువు ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు ముగియనుంది. కొత్తగా వచ్చిన సీట్లకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటా అదనం. అంటే మరో 430 సీట్లు పెరగనున్నాయి.

**17 బ్రాంచీల్లో కొత్త సీట్లు:** కొత్తగా వచ్చిన 4,347 సీట్లు 17 రకాల బ్రాంచీలకు సంబంధించినవని ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు. వాటిల్లో అత్యధికంగా సీఎస్ఈ(ఏఐ అండ్ ఎంఎల్)లో 1,008, ఈసీఈలో 819, సీఎస్ఈలో 672, సీఎస్ఈ(డేటా సైన్స్)లో 378 కొత్తగా చేరాయి. ఇతర కోర్సుల వారీగా సీట్లు.. ఏఐ అండ్ డేటా సైన్స్(63), ఏఐ అండ్ ఎంఎల్(84), సీఎస్ఈ సైబర్ సెక్యూరిటీ(126), కంప్యూటర్ సైన్స్ అండ్ ఐటీ(126), సీఎస్ఈ ఐఓటీ(42), ఐటీ(84), బయోటెక్నాలజీ(84), సివిల్(189), ఈసీఈ-వీఎల్ఎస్ఐ డిజైన్ అండ్ టెక్నాలజీ(42), ఈఈఈ(168), ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్- వీఎల్ఎస్ఐ డిజైన్ అండ్ టెక్నాలజీ(231), మెకానికల్( 147), ఫార్మాస్యూటికల్ ఇంజినీరింగ్‌లో 84 సీట్లు కొత్తగా కౌన్సెలింగ్‌లో చేరాయి.

# ప్రైవేట్, 'డీమ్డ్' యూనివర్సిటీల్లో తనిఖీ

- బృందాల్లో ఆచార్యులతోపాటు రెవెన్యూ, ఆడిట్ అధికారులు

ఈనాడు, హైదరాబాద్: ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లో తనిఖీలంటే ఇద్దరు, ముగ్గురు ఆచార్యులు వెళ్తుంటారు. అది కూడా ముందే సమాచారం ఇస్తారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు ఆదేశాలతో శనివారం నుంచి తనిఖీలు ప్రారంభించారు. ఈ బృందాల్లో ఆచార్యులతోపాటు పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులు, రెవెన్యూ, ఆడిట్, మున్సిపల్ శాఖల అధికారులు, ఎకౌంటెంట్లు, ఆడిటర్లు తదితరులు ఉండటం గమనార్హం. ఉత్తర్‌ప్రదేశ్‌లో ఒక ప్రైవేట్ వర్సిటీలో చోటుచేసుకున్న ఘటనపై నమోదైన కేసు విచారణ సందర్భంగా మొత్తం ప్రైవేట్, డీమ్డ్ టు బీ వర్సిటీలపై పూర్తి నివేదికలను ఈ నెల 24లోపు సమర్పించాలని సుప్రీంకోర్టు అన్ని రాష్ట్రాలను ఇటీవల ఆదేశించింది. ఈమేరకు అధికారులు రాష్ట్రంలోని 20 ప్రైవేట్, డీమ్డ్ టు బీ వర్సిటీలను, 20 వరకు ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలను పరిశీలించనున్నారు. విద్యాపరమైన అంశాలతోపాటు స్థల వివాదాలు, ఆర్థిక వ్యవహారాలు, విద్యార్థుల ప్రవేశాలు, అధ్యాపకుల నియామకాలు, పరీక్షల నిర్వహణ తీరు తదితర 10 అంశాలతో చెక్‌లిస్ట్‌ను పెట్టుకున్నారు. 'మా వర్సిటీకి శనివారం ఆరుగురు సభ్యుల బృందం వచ్చింది. ఎలాంటి సమాచారం ఇవ్వలేదు' అని ఒక వర్సిటీ ప్రతినిధి తెలిపారు.

**వివాదాస్పద భూములపై కన్ను:** రాష్ట్రంలోని పలు విద్యాసంస్థల్లో ఆక్రమిత స్థలాలు ఉన్నాయని, కొన్ని కళాశాలలు చెరువుల ఫుల్ ట్యాంక్ లెవెల్(ఎఫ్‌టీఎల్)లో ఉన్నాయని, 111 జీవో పరిధిలోనూ నిబంధనలకు విరుద్ధంగా భారీ భవనాలు నిర్మించారని గతంలో ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో రెవెన్యూ, నీటిపారుదల, మున్సిపల్ అధికారులు స్థలాలు, భవనాల అనుమతులపై పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

# మధిరలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల

ఈనాడు, హైదరాబాద్: ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో కొత్తగా ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు కానుంది. రాష్ట్రంలో రెండో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల ఇది. ఈ మేరకు కళాశాలను మంజూరు చేస్తూ విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా శనివారం జీఓ జారీ చేశారు. మధిర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సొంత నియోజకవర్గం. కాగా, రాష్ట్రంలో తొలి ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల సీఎం నియోజకవర్గం కొడంగల్‌లోని కోస్గిలో ఉండగా... రెండోది ఉప ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఏర్పాటు కానుంది.

ప్రభాత
వెలుగు
ఆదివారం | హైదరాబాద్
19.07.2026
www.v6velugu.com

# బీటెక్‌లో మరో 4,347 కొత్త సీట్లు

- మొదలైన ఎప్ సెట్ సెకండ్ ఫేజ్ వెబ్ ఆప్షన్లు
- స్టూడెంట్లకు అందుబాటులోకి 31,834 సీట్లు
- ఇప్పటివరకు 27 వేల మంది ఆప్షన్లు.. నేడు ఆఖరు




**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో బీటెక్ ఫస్టియర్‌లో కొత్త సీట్లకు సర్కారు అనుమతి ఇచ్చింది. కన్వీనర్ కోటాలో వివిధ కాలేజీల్లో ఏకంగా 4,347 సీట్లు విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి. సర్కారు పర్మిషన్ ఇవ్వడంతో వాటిని సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో చేర్చారు. కాగా, శనివారం ఉదయం నుంచి వెబ్ఆప్షన్ల ప్రక్రియ ప్రారంభం కాగా.. ఆదివారంతో ముగియనున్నది. ఇప్పటికే 27,487 సీట్లు అందుబాటులో ఉండగా, తాజాగా కొత్త సీట్లతో కలిపి కన్వీనర్ కోటాలో మొత్తం 31,834 సీట్లు రెడీగా ఉన్నాయి.

**కంప్యూటర్ సైన్స్, దాని అనుబంధ కోర్సులే ఎక్కువ..**

కొత్త గా అందుబాటులోకి వచ్చిన 4,347 సీట్లలో అత్యధికంగా కంప్యూటర్ సైన్స్ అనుబంధ కోర్సులే ఉన్నాయి. సీఎస్ఈ(ఏఐఎంఎల్)లో 1,008 సీట్లు, ఈసీఈలో 879 సీట్లు, సీఎస్ఈ లో 672 సీట్లు, సీఎస్ఈ డేటాసైన్స్‌లో 378 సీట్లు, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ లో 231, సివిల్ లో 189, ఈఈఈలో 168 సీట్లు, మెకానికల్ ఇంజినీరింగ్ లో 231 సీట్లు అందుబాటులోకి వచ్చాయి. మొత్తం 17 బ్రాంచీల్లో ఈ సీట్లు పెరిగినట్టు అధికారులు ప్రకటించారు. వీటితో పాటు మరో 435 సీట్లు ఈడబ్ల్యూఎస్ కోటాలో సీట్లు పెరిగాయి. కాగా, ఆదివారం వెబ్ ఆప్షన్ల నమోదుకు ఆఖరు కావడంతో.. అభ్యర్థులు పెరిగిన సీట్లను దృష్టిలో ఉంచుకుని తమ ప్రాధాన్యతలను సరిచూసుకోవాలని టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. శనివారం మొత్తం 27,197 మంది అభ్యర్థులు తమ వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. దీంతో పాటు కొత్తగా 2,622 మంది అభ్యర్థులు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తయింది.

ఆంధ్రజ్యోతి

హైదరాబాద్ • ఆదివారం 19 జూలై 2026

# ఇంజనీరింగ్‌లో కొత్తగా 4,347 సీట్లు

- ఎప్‌సెట్ రెండో విడత కన్వీనర్ కోటాలో అందుబాటులోకి
- వెబ్ ఆప్షన్ల ఎంపికకు నేడే తుది గడువు

హైదరాబాద్, హైదరాబాద్ సిటీ, జూలై 18(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ కోర్సుల్లో రాష్ట్రంలో కొత్తగా మరిన్ని సీట్లు అందుబాటులోకి వచ్చాయి. కొత్తగా 60 ప్రైవేటు కళాశాలల్లో అదనంగా 6,200 సీట్లకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఇందులో కన్వీనర్ కోటాలో 4,347 సీట్లు ఉన్నాయి. ఈ సీట్లు ఎప్‌సెట్ రెండో విడత కౌన్సెలింగ్‌లో అందుబాటులోకి వచ్చాయి. ఇందులో సీఎస్ఈకి అనుబంధంగా ఉన్న ఏఐ, ఎంఎల్, డీఎస్ తదితర కోర్సులకు సంబంధించి 2,583 సీట్లు ఉన్నాయి. సివిల్, ఈసీఈ, ఈఈఈ, మెకానికల్ లాంటి కోర్ ఇంజనీరింగ్ కోర్సుల సీట్లు 1,764 ఉన్నాయి. మొదటి విడత కౌన్సెలింగ్‌లో సీట్ల కేటాయింపు పూర్తయిన అనంతరం 27,487 సీట్లు మిగిలాయి. కొత్తగా మంజూరైన 4,347 సీట్లతో కలిపి కన్వీనర్ కోటాలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సీట్ల సంఖ్య 31,834కు పెరిగింది. ఎప్‌సెట్ రెండో విడత కౌన్సెలింగ్ వెబ్‌ఆప్షన్ల ప్రక్రియ శనివారం ఉదయం ప్రారంభమైంది. వెబ్ ఆప్షన్ల నమోదుకు ఆదివారం తుది గడువు. శనివారం 27,197 మంది వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నారు. కొత్తగా మరిన్ని సీట్లు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో విద్యార్థులు వెబ్ ఆప్షన్ల నమోదులో తమ ప్రాధాన్యాలను మరోసారి సరిచూసుకోవాలని ఎప్‌సెట్ కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన సూచించారు. ఈ నెల 22వ తేదీ లోగా రెండో విడత సీట్ల కేటాయింపును ప్రకటిస్తామని వెల్లడించారు.

మన తెలంగాణ
సోమవారం 20, జులై 2026

# ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌కు టాప్ ర్యాంకర్లు దూరం

- రాష్ట్రంలోని కాలేజీల్లో చేరేందుకు టాపర్ల అనాసక్తి
- ముగిసిన రెండో విడత వెబ్ ఆప్షన్లు
- 22న సీట్ల కేటాయింపు

**మన తెలంగాణ/హైదరాబాద్:** రాష్ట్రంలో ఇంజనీరింగ్ సీట్ల భర్తీకి రెండో విడత ఎప్‌సెట్ కౌన్సెలింగ్ కొనసాగుతోంది. అయితే ఇంజనీరింగ్ ఎంసెట్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థుల్లో చాలామంది ఈ కౌన్సెలింగ్‌కు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు రాష్ట్రంలోని కాలేజీల్లో చేరడానికి ఆసక్తి కనబరచడం లేదు. 500లోపు రాంకు సాధించిన విద్యార్థులు కొందరు టాప్ టెన్ కాలేజీల్లో చేరుతుండగా, అధిక శాతం ఐఐటిలు, ఎన్ఐటిలు, ప్రముఖ ప్రైవేట్ యూనివర్సిటీలలో ప్రవేశాలు పొందేందుకే ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో మొదటి విడత కౌన్సెలింగ్‌లో కన్వీనర్ కోటా కింద 88,053 సీట్లు అందుబాటులో ఉండగా, 79,891 సీట్లు కేటాయించారు. తొలి దశలో 8,162 ఇంజనీరింగ్ సీట్లు ఖాళీగా మిగిలాయి. తొలి విడతలో సీట్లు పొందిన విద్యార్థులు రిపోర్టింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత 27,487 సీట్లు అందుబాటులో ఉన్నాయి. తాజాగా ప్రభుత్వం 4,347 సీట్లకు అనుమతి ఇవ్వగా, వాటితో కలిపి రెండో విడత కౌన్సెలింగ్‌లో 27,487 సీట్లు అందుబాటులోకి వచ్చాయి. రెండో విడత కౌన్సెలింగ్‌లో భాగంగా 2,731 మంది కొత్త రిజిస్ట్రేషన్‌కు చేసుకుని స్లాట్ బుకింగ్ చేసుకోగా, 2,675 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. 36,032 మంది వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నారు. రెండో దశ కౌన్సెలింగ్ ఆదివారం వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ ముగియగా, ఈ నెల 22వ తేదీన సీట్లు కేటాయించనున్నారు.

## ఏటా చివరి నిమిషంలో అదనపు సీట్లకు అనుమతి

రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఇంజనీరింగ్ అదనపు సీట్లను చివరి నిమిషంలో ఖరారు చేస్తుండటంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో అయోమయానికి గురవుతున్నారు. కొత్తగా సీట్లకు అనుమతి ఇస్తున్న విద్యాశాఖ ఏ కళాశాలలలో ఏ కోర్సు అదనంగా వచ్చింది.. ఏ బ్రాంచిలో సీట్లు పెరిగాయన్న వివరాలు ఇవ్వకుండా ఇప్పటికే ఉన్న సీట్లకు కలిపి నేరుగా ఆన్‌లైన్ కౌన్సెలింగ్‌లో చేరుస్తున్నారు. దానివల్ల విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారు. రెండో దశ కౌన్సెలింగ్‌లో భాగంగా వెబ్ ఆప్షన్ల నమోదు గడువు ముగిసే రెండు రోజుల నేరుగా ఎప్‌సెట్ ప్రవేశాల కౌన్సెలింగ్ వెబ్‌సైట్‌లో అదనపు సీట్లను చేర్చారు. అంతకుముందు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్న విద్యార్థులకు కనీసం అదనపు సీట్లు అందుబాటులోకి వచ్చాయనే విషయం కూడా తెలియలేదు.

# ప్రైవేట్ వర్సిటీల్లో జోరుగా తనిఖీలు

- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నడుం బిగించిన రాష్ట్ర ప్రభుత్వం
- వర్సిటీల నిర్వహణ, అధ్యాపకుల అర్హతలు, విద్యా ప్రమాణాలు వంటి అంశాలపై ఆరా

**మనతెలంగాణ/హైదరాబాద్ :** పెద్ద సంఖ్యలో ఏర్పాటవుతున్న ప్రైవేట్ యూనివర్సిటీల వెనుక ఉన్న అసలు ఉద్దేశాలు.. వాటిని ఏర్పాటు చేస్తున్న సంస్థలు లేదా వ్యక్తుల అసలు లక్ష్యాలు ఏ మిటి..?.. ఆ యూనివర్సిటీల్లో బోధిస్తున్న వారికి ఉన్న విద్యార్హతలు ఏమిటి అనే అంశాలపై సర్వోన్నత న్యాయస్థానం దృష్టి సారించింది. అయేషా జైన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు విచారణలో అనేక ఫిర్యాదులను పరిశీలించిన సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా ప్రైవేట్ యూనివర్సిటీల్లో తనిఖీలకు ఆదేశించింది. ప్రైవేట్ యూనివర్సిటీలు ఏకపక్షంగా వ్యవహరిస్తుండడంతో అసలు వాటి ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశాలు మొదలు.. వాటిలో అందుతున్న విద్యా ప్రమాణాల స్థాయి వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పూర్తి వివరాలతో అఫిడవిట్లు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ యూనివర్సిటీల్లో తనిఖీల కోసం కాలేజీయేట్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి కన్వీనర్‌గా, జెఎన్‌టియుహెచ్ రిజిస్ట్రార్ సభ్య కన్వీనర్‌గా, పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్, ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్, టెక్నికల్ ఎడ్యుకేషన్ విద్యా కమిషనర్ అసిస్టెంట్ డైరెక్టర్ (అకడమిక్‌సి)లను సభ్యులుగా నియమించింది. అవసరమైతే ఒక సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్‌ను నియమించుకునే అవకాశం కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. ఈ కమిటీ రాష్ట్రంలోని ప్రతి ప్రైవేట్ యూనివర్సిటీని సందర్శించి క్షుణ్ణంగా తనిఖీలు చేస్తోంది.

## 9 అంశాలపై తనిఖీ...

ప్రైవేట్ యూనివర్సిటీలకు సంబంధించి 9 అంశాలపై సమగ్ర వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అసలు యూనివర్సిటీ ఎందుకు ఏర్పాటు చేశారు. దాని ఏర్పాటుకు కారణాలు, ఉద్దేశాలు ఏమిటి..?.. యూనివర్సిటీ ఏర్పాటుకు ముందు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేశారా.. స్థాపనకు ముందు ఏమైనా విధానపరమైన పరిశీలన చేశారా.. లేదా..? అనే అంశంతో పాటు యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా భూ కేటాయింపు చేసిందా..

యూనివర్సిటీకి కల్పించిన ఇతర ప్రయోజనాలు.. అందుకు విధించిన నిబంధనలు, షరతులు ఏమిటి..యూనివర్సిటీని వాస్తవంగా నిర్వహిస్తున్న సొసైటీ, సంస్థ, వ్యక్తి ధ్యేయం ఏమిటి..?..విద్యార్థులు యూనివర్సిటీలో చేరడానికి ఏ విధానం అవలంభిస్తున్నారు. ఎంట్రన్స్‌కు సంబంధించిన ప్రమాణాలు,నిబంధనలు, ఆ నిబంధనలు చట్టానికి అనుగుణంగా ఉన్నాయా..లేదా..?.. అనే అంశంపై కమిటీ తనిఖీలు నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని ప్రైవేట్ యూనివర్సిటీల్లో కమిటీ ఆయా అంశాలను తనిఖీ చేసి పూర్తి వివరాలతో సమగ్ర అఫిడవిట్ రూపొందిస్తోంది. ఆ అఫిడవిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు సమర్పించనుంది.

# 2 లక్షలలోపు ర్యాంకు వస్తే సీటు!



- ఈసారి నీట్ కటాఫ్ 430 ఉండే అవకాశం
- రాష్ట్రంలో 58.39 శాతం ఉత్తీర్ణత

ఈనాడు, హైదరాబాద్: నీట్ యూజీ-2026 పునః ప్రవేశపరీక్ష ఫలితాలు వెలువడటంతో ఏ ర్యాంకు వరకు జనరల్ కేటగిరీలో సీటు దక్కే అవకాశం ఉంటుందా అని విద్యార్థుల్లో ఉత్కంఠ మొదలైంది. ఈసారి ఆలిండియా ర్యాంకు 2 లక్షలలోపు సాధించిన అభ్యర్థులకు రాష్ట్రంలో సీటు దక్కే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రం నుంచి మొత్తం 73,084 మంది దరఖాస్తు చేసుకోగా.. 65,121 అభ్యర్థులు నీట్‌కు హాజరయ్యారు. వీరిలో 38,026 మంది క్వాలిఫై అయ్యారు. ఉత్తీర్ణత 58.39 శాతంగా నమోదైంది. వందలోపు ర్యాంకులను పరిశీలిస్తే ఆరుగురు విద్యార్థులు సత్తా చాటారు. ఇందులో నలుగురు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. గతంలో కటాఫ్ మార్కులు 405 కాగా ఈసారి 430 వరకు కటాఫ్ మార్కులు పెరిగే అవకాశం ఉంది. ఈఏడాది అత్యధిక మార్కులు 715. కాగా 600 మార్కులు సాధించినవారు 10,160 మంది ఉన్నారు. 580 మార్కులు దాటిన వారికి ఆలిండియా కోటాలో ...మిగతా 7లో

## మరో వారంలో రాష్ట్ర ర్యాంకులు

మరో వారంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) రాష్ట్ర ర్యాంకులను విడుదల చేసే అవకాశం ఉంది. ఆలిండియా కోటా 15 శాతం సీట్ల కోసం 'మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ'(ఎంసీసీ) కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభించే వీలుంది. తర్వాత వారం, పదిరోజుల్లో 85 శాతం సీట్లకు కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం కౌన్సెలింగ్ ప్రక్రియను చేపట్టనుంది. రాష్ట్రంలో ఈసారి పెరిగిన వాటితో కలిపి ఎంబీబీఎస్ సీట్లు 9,650 ఉన్నాయి. ప్రభుత్వ వైద్య కళాశాలలు 36 కాగా, ప్రయివేటు, మైనారిటీ కళాశాలలు, డీమ్డ్ వర్సిటీలు కలిపి 30 ఉన్నాయి. సర్కారు కళాశాలల్లో మొత్తం కన్వీనర్ కోటా సీట్లు ఉండగా, ప్రయివేటులో 50 శాతం సీట్లు కన్వీనర్ కోటా కింద దక్కనున్నాయి. ఈసారి నీట్ తెలుగులో రాసిన వారు 1339 మంది ఉన్నారు.

# 2 లక్షలలోపు ర్యాంకు వస్తే సీటు!

(మొదటి పేజీ తరువాయి)

సీటు దక్కే అవకాశం ఉంది. రాష్ట్ర కోటా కింద 430 వరకు మార్కులు సాధించిన వారికి సీటు దక్కే అవకాశముందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. గతంలోకన్నా 100లోపు, వెయ్యిలోపు ర్యాంకులు తెలంగాణకు ఎక్కువగా వచ్చాయి. ఉత్తీర్ణత శాతం మాత్రం కాస్త తగ్గింది. ఇక ఆలిండియా ర్యాంకు 20,000లోపు వచ్చిన వారికి జనరల్ కేటగిరీలో ఆలిండియా కోటాలో సీటు దక్కే అవకాశం ఉంది. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ కేటగిరీలో 25,000 నుంచి 1,40,000 ర్యాంకులు సాధించినవారికి సీటు దక్కవచ్చని అంచనా. రాష్ట్ర అభ్యర్థులు ర్యాంకు చూసి భయపడాల్సిన అవసరం లేదని, 2 లక్షల వరకు ఆలిండియా ర్యాంకు వచ్చిన వారికి కూడా రాష్ట్రంలో కన్వీనర్ కోటా సీటు దక్కే అవకాశం ఉందని కూకట్‌పల్లి శ్రీచైతన్య డీన్ శంకర్‌రావు గత ఫలితాలతో విశ్లేషించి అంచనా వేశారు.

**నీట్ ర్యాంకు కార్డులకు డిజి లాకర్:** జాతీయ అర్హత పరీక్ష(నీట్)ను నిర్వహిస్తున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) అభ్యర్థులు తమ ర్యాంకు కార్డులను భద్రపరచుకోవడానికి ఒక డిజి లాకర్ వ్యవస్థను సిద్ధం చేస్తోంది. దీని రూపకల్పన తుదిదశలో ఉందని పేర్కొంది. ఇది అందుబాటులోకి వచ్చాక విద్యార్థులు తమ ర్యాంకు కార్డును భద్రపరచుకోవచ్చని, పోగొట్టుకునే ప్రమాదం ఉండదని ఎన్‌టీఏ కేంద్ర సమాచార కమిషన్(సీఐసీ)కి స్పష్టం చేసింది. సహచట్టం దరఖాస్తు కింద 2020 నీట్ విద్యార్థిని లేవనెత్తిన ప్రశ్నకు బదులుగా ఎన్‌టీఏ డిజి లాకర్ రూపకల్పనకు శ్రీకారం చుట్టింది.

# 'ఈసెట్ వర్కింగ్ ప్రొఫెషనల్స్' దరఖాస్తు గడువు పెంపు

ఈనాడు, హైదరాబాద్: పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తి చేసి.. వివిధ ఉద్యోగాల్లో కొనసాగుతున్న వారు రాష్ట్రంలో 'సాయంత్రం వేళ' బీటెక్ చదివేందుకు 'ఈసెట్ వర్కింగ్ ప్రొఫెషనల్స్' పరీక్షకు హాజరయ్యేందుకు ఆగస్టు 14వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని కన్వీనర్ ఆచార్య పి.చంద్రశేఖర్ తెలిపారు. ఆగస్టు 30న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని, సెప్టెంబరు 5న ఫలితాలు విడుదల చేస్తాయని వెల్లడించారు.

# నేరుగా కౌన్సెలింగ్ పోర్టల్‌లోకి బీటెక్ అదనపు సీట్లు!

- ప్రతిసారీ చివరి నిమిషంలోనే నిర్ణయం

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో బీటెక్ కొత్త సీట్లపై అటు విద్యార్థులు.. ఇటు కళాశాలల యాజమాన్యాల్లో ఉత్కంఠ నెలకొనగా.. మరోవైపు విద్యాశాఖ అధికారులు నేరుగా ఎప్‌సెట్ ప్రవేశాల కౌన్సెలింగ్ వెబ్‌సైట్లో పెట్టనున్నారు. ఏటా అదనపు సీట్లను చివరి నిమిషంలో ఖరారు చేస్తుండటంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో అయోమయం నెలకొంటోంది. కొత్తగా సీట్లకు అనుమతి ఇస్తున్న విద్యాశాఖ.. ఏ కళాశాలలో ఏ కోర్సు అదనంగా వచ్చింది? ఏ బ్రాంచిలో సీట్లు పెరిగాయన్న వివరాలు ఇవ్వకుండా.. ఇప్పటికే ఉన్న సీట్లకు కలిపి కౌన్సెలింగ్‌లో చేరుస్తున్నారు. దానివల్ల విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారు. నిబంధనల ప్రకారం కొత్త సీట్లు మంజూరు చేస్తే ప్రభుత్వం కళాశాలలవారీగా సీట్లు పేర్కొంటూ జీఓ జారీ చేయాలి. ఆ తర్వాత వర్సిటీలు తనిఖీలు నిర్వహించి.. ఆమోదించిన తర్వాతే కౌన్సెలింగ్‌లో చేర్చాలి. అందుకు భిన్నంగా ముందు కౌన్సెలింగ్‌లోకి చేర్చి.. తర్వాత అంతర్గత ఉత్తర్వులు ఇస్తున్నారన్న విమర్శలు రెండు, మూడేళ్ల నుంచి ఉన్నాయి. మరోవైపు అదనపు సీట్లు ఇవ్వాలంటే కళాశాలలను తనిఖీ చేయాల్సి ఉండటంతో విద్యాశాఖ ఆదేశాలతో జేఎన్‌టీయూ హెచ్, ఓయూలు శుక్రవారం తనిఖీలు నిర్వహించాయి. ఓయూలో ఆరు కళాశాలలకు మూడు బృందాలను పంపినట్లు సమాచారం. జేఎన్‌టీయూ హెచ్‌లో పదుల సంఖ్యలో కళాశాలలున్నాయి. వాటిల్లో కొన్నింటికి మాత్రమే బృందాలు వెళ్లాయి. గత ఏప్రిల్, మే నెలల్లో తనిఖీ చేసినప్పుడు అదనపు సీట్లకు దరఖాస్తు చేసుకున్నామని కళాశాలల యాజమాన్యాలు చెప్పాయని, దాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని.. లోపాలున్న కళాశాలలకే బృందాలను పంపినట్లు జేఎన్‌టీయూ హెచ్ వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య టి.కిషన్‌కుమార్‌రెడ్డి చెప్పారు. దాదాపు 90 శాతం సీట్లకు తాము ఆమోదం ఇస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం రాత్రి ఈ రెండు వర్సిటీలు తనిఖీల నివేదికలను ఎప్‌సెట్ ప్రవేశాల కార్యాలయానికి పంపాయి. అధికారులు శనివారం వాటిని కౌన్సెలింగ్‌లో చేర్చనున్నారు.

# డిగ్రీలో ఇంకా 2.96 లక్షల సీట్లు ఖాళీ

## ఇంతవరకు చేరింది 1.41 లక్షల మందే ● ఈసారి తగ్గనున్న ప్రవేశాలు!

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఈసారి డిగ్రీ కోర్సుల్లో చేరేవారి సంఖ్య తగ్గనుంది. దోస్త్‌తోపాటు, రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలు, నాన్ దోస్త్ కళాశాలల్లో కలిపి ఇంతవరకు 1,41,143 మంది విద్యార్థులే ప్రవేశాలు పొందారు. గతఏడాది ఆ సంఖ్య 2.05 లక్షలు. ఈసారి దోస్త్‌లోని 780 కళాశాలల్లో 1,19,016 మంది, 79 రెసిడెన్షియల్ కళాశాలల్లో 9,271 మంది, 70 నాన్ దోస్త్ కళాశాలల్లో 12,856 మంది మాత్రమే చేరారు. ఇక ప్రత్యేక విడత, స్పాట్ ప్రవేశాలు పూర్తయినా మరో 30 వేల మంది వరకు చేరవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. అంటే మొత్తం డిగ్రీ ప్రవేశాలు 1.70 లక్షల వరకు మాత్రమే ఉండే అవకాశం ఉంది. వాస్తవానికి ఈఏడాది ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణత శాతం కూడా బాగా పెరిగింది. అయినా డిగ్రీలో చేరేవారు తక్కువయ్యారు. కొత్త కోర్సులు ప్రవేశపెట్టినా.. సిలబస్‌లో మార్పులు చేసినా.. ఇంటర్న్‌షిప్‌లు తప్పనిసరి చేస్తున్నా డిగ్రీ వైపు విద్యార్థులు ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. మరోవైపు బీటెక్, బీఫార్మసీ తదితర ప్రొఫెషనల్ కోర్సులతోపాటు ప్రైవేట్, డీమ్డ్ వర్సిటీల్లో కూడా డిగ్రీ కోర్సుల్లో చేరేవారి సంఖ్య పెరుగుతోందని ఉన్నత విద్యామండలి వర్గాలు చెబుతున్నాయి.

### 32 శాతమే భర్తీ..

రాష్ట్రంలో అన్ని రకాల డిగ్రీ కళాశాలలు కలిపి 929 ఉన్నాయి. వాటిలో 4,37,809 సీట్లు అందుబాటులో ఉండగా.. ఇంతవరకు 1,41,143 మాత్రమే (32.23 శాతమే) భర్తీ అయ్యాయి. ఇంకా 2,96,666 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఇంకా ప్రత్యేక విడత, స్పాట్ ప్రవేశాల్లో కొంతమేర సీట్లు పెరగవచ్చని అధికారులు ఆశలు పెట్టుకున్నారు.

### 20 నుంచి ప్రత్యేక విడత..

దోస్త్‌లో భాగంగా ఈ నెల 20 నుంచి ప్రత్యేక విడత ప్రవేశాలు జరుగుతాయని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. ఈనెల 26 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. 27 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చని.. వారికి ఈ నెల 30న సీట్లు కేటాయిస్తామని వెల్లడించారు.

ఆంధ్రజ్యోతి

ఇంజనీరింగ్ ఎప్‌సెట్ రెండోవిడత

# కౌన్సెలింగ్ షురూ!

- ధ్రువపత్రాల పరిశీలనకు 17 హెల్ప్‌లైన్ కేంద్రాలు
- రేపటిలోగా వెబ్‌ఆప్షన్లు ఇచ్చుకోవాలని అభ్యర్థులకు సూచన
- 22లోగా సీట్ల కేటాయింపు, 28లోగా రిపోర్టింగ్

హైదరాబాద్ సిటీ, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఎప్‌సెట్ రెండోవిడత కౌన్సెలింగ్ ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభమైంది. అభ్యర్థులు ఎప్‌సెట్ వెబ్‌సైట్‌లో తమ వివరాలను నమోదు చేసుకొని, తమ సమీపంలోని హెల్ప్‌లైన్ కేంద్రంలో స్లాట్ బుక్ చేసుకోవాలి. అనంతరం విద్యార్హతలు, కుల, ఆదాయ, నివాస ధ్రువపత్రాలను శనివారంలోగా వెరిఫికేషన్ చేయించుకోవాలి. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన అభ్యర్థులు తమకు నచ్చిన కళాశాల, కోర్సుల ఎంపిక కోసం 19వ తేదీలోగా వెబ్‌ఆప్షన్లు ఇవ్వాలి. అనంతరం 22వ తేదీలోగా అధికారులు సీట్ల కేటాయింపును ప్రకటిస్తారు. సీట్లు పొందిన అభ్యర్థులు 28వ తేదీలోగా ట్యూషన్ ఫీజు చెల్లించి, కళాశాలల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందని సాంకేతిక విద్యాశాఖ అధికారులు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

## రాష్ట్రంలో 17 హెల్ప్‌లైన్ కేంద్రాలు

రెండోవిడత ఎప్‌సెట్ కౌన్సెలింగ్‌లో ర్యాంకర్ల ధ్రువపత్రాల పరిశీలన నిమిత్తం అధికారులు రాష్ట్రవ్యాప్తంగా 18 హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో జేఎన్‌టీయూతో పాటు, మాసబ్‌ట్యాంక్, ఈస్ట్ మారేడ్‌పల్లి మహిళా పాలిటెక్నిక్ కళాశాలల్లో హెల్ప్‌లైన్ సెంటర్లు ఉన్నాయి. ఇవికాక ఆదిలాబాద్, మంచిర్యాల, కరీంనగర్, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, సిద్దిపేట, నల్లగొండ, సూర్యాపేట, నిజామాబాద్, జనగామ, హనమకొండ, వరంగల్ జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వ పాలిటెక్నిక్, డిగ్రీ కాలేజీల్లో హెల్ప్‌లైన్ సెంటర్లు ఏర్పాటు చేశారు.

మన తెలంగాణ
శనివారం 18, జులై 2026

# 20 నుంచి దోస్త్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలకు డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్, తెలంగాణ(దోస్త్) ప్రత్యేక విడత కౌన్సెలింగ్ ఈ నెల 20 నుంచి ప్రారంభం కానున్నది. అర్హులైన విద్యార్థులు ఈ నెల 26 వరకు రిజిస్ట్రేషన్ చేసుకుని, ఈ నెల 27 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని దోస్త్ కన్వీనర్, ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. ఈ నెల 30న సీట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని సీటు సాధించని విద్యార్థులు శుక్రవారం నుంచి జరగనున్న ప్రత్యేక కౌన్సెలింగ్‌లో పాల్గొనవచ్చని అన్నారు. ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసుకోని విద్యార్థులు రూ.400 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. కౌన్సెలింగ్‌లో పాల్గొనే విద్యార్థులు సీటు ఖరారు కోసం ఎక్కువ ఆప్షన్లు ఇవ్వాలని బాలకిష్టారెడ్డి కోరారు.

దిశ శనివారం, జులై 18, 2026

# దోస్త్ స్పెషల్ ఫేజ్..

- **ఈ నెల 20 నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభం**



**దిశ, తెలంగాణ బ్యూరో:**

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గానూ ప్రవేశాలు పొందేందుకు దోస్త్ స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ఉన్నతాధికారులు విడుదల చేశారు. విద్యార్థుల ప్రయోజనాలు, వారి విద్యావకాశాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక విడతను ప్రకటిస్తున్నట్లు తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్(టీజీసీహెచ్ఈ) ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఏ.శ్రీదేవసేన సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20 నుంచి 26 వరకు రూ.400 రిజిస్ట్రేషన్ ఫీజుతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ నెల 20 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించారు. ప్రత్యేక కేటగిరీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఈ నెల 27న యూనివర్సిటీ హెల్ప్‌లైన్ సెంటర్లలో నిర్వహించనున్నారు. ఈ నెల 30న సీట్ల కేటాయింపు ఉంటుంది. ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్‌కు ఈ నెల 30 నుంచి ఆగస్టు 1 వరకు అవకాశం కల్పించారు. ఇప్పటికే దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని, ఏ విడతలోనూ సీటు పొందని విద్యార్థులు తమ పాత దోస్త్ ఐడీ, పిన్ నంబర్‌ను ఉపయోగించి ఈ స్పెషల్ ఫేజ్‌లో పాల్గొనవచ్చు. ఇంతవరకు దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోని విద్యార్థులు కూడా రూ.400 చెల్లించి కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఇప్పటికే కాలేజీల్లో చేరి తమ సీట్లను ఖరారు చేసుకున్న విద్యార్థులు ఈ స్పెషల్ ఫేజ్‌కు అర్హులు కారని స్పష్టం చేశారు.

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, శనివారం 18 జూలై 2026

# 'డిగ్రీ'లో 3 లక్షల సీట్లు ఖాళీ

- అడ్మిషన్ల సంక్షోభంలో కాలేజీలు
- భర్తీ అయినవి 1.41 లక్షల సీట్లే
- మొత్తం సీట్లల్లో 32% మాత్రమే
- దోస్త్ స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల



హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): డిగ్రీ విద్యపట్ల ఆసక్తి తగ్గుతున్నదా..? మూడేండ్ల డిగ్రీ కోర్సుల పట్ల విద్యార్థులు అనాసక్తి ప్రదర్శిస్తున్నారా..? అంటే అవుననే సంకేతాలు వెలువడుతున్నాయి. దోస్త్ మూడు విడతల కౌన్సెలింగ్ ముగిసిన తర్వాత ఏకంగా 2.96లక్షల సీట్లు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో 929 కాలేజీల్లో 4.37 లక్షల సీట్లు ఉండగా, ఇప్పటి వరకు 1.41లక్షల సీట్లు మాత్రమే నిండాయి. దోస్త్ కౌన్సెలింగ్ ద్వారా 1.19లక్షలు, గురుకుల డిగ్రీ కాలేజీల్లో 9వేలు, నాన్‌దోస్త్ కాలేజీల్లో 12వేల సీట్ల చొప్పున 1.41 లక్షల సీట్లు నిండాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కాలేజీలు అడ్మిషన్ల సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. కొన్ని కాలేజీల్లో అయితే 15% సీట్లు కూడా నిండలేదు. 70కి పైగా కాలేజీల్లో సున్నా అడ్మిషన్లు నమోదయ్యాయి. పరిస్థితి చూస్తుంటే ఈ సారి రెండు లక్షల సీట్లు నిండేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఖాళీ సీట్ల భర్తీకి దోస్త్ స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన శుక్రవారం విడుదల చేశారు.

## 20 నుంచి రిజిస్ట్రేషన్

దోస్త్ స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్ ఈ నెల 20 నుంచి మొదలవుతుంది. ఇంజినీరింగ్ మొదటి విడత సీట్ల కేటాయింపు పూర్తికావడంతో విద్యార్థులకు మరో అవకాశం కల్పించారు. విద్యార్థులు ఈ నెల 26వతేదీలోగా రూ.400 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. 20 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్లు ఎంచుకోవచ్చు. స్పెషల్ క్యాటగిరీ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను 27న నిర్వహిస్తారు. ఈ నెల 30న సీట్లు కేటాయిస్తారు. సీట్లు వచ్చిన వారు 30వ తేదీ నుంచి ఆగస్టు 1లోపు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడమే కాకుండా.. ఇదే తేదీల్లో కాలేజీల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది.

## అడ్మిషన్ల వివరాలు

- అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీల సంఖ్య పెరుగుతున్నది. రెండేండ్ల క్రితం ఈ కాలేజీల సంఖ్య 15 మాత్రమే ఉండగా, ఇప్పుడు 36కు చేరింది. ఈ ఏడాది 36 కాలేజీల్లో 45,120సీట్లకు 27,434 సీట్లు భర్తీకాగా 17,686 సీట్లు ఖాళీగా ఉన్నాయి.
- 26 ఎయిడెడ్ కాలేజీల్లో ఈ సారి 10,800 సీట్లకు 4,263 సీట్లు భర్తీ కాగా, 6,537 సీట్లు ఖాళీగా ఉన్నాయి. రెండేండ్ల క్రితం అడ్మిషన్లు 9,648 ఉంటే, నిరుడు 8,136కు పడిపోయాయి.
- 580 ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో 2,48,330 సీట్లు ఉండగా ఇప్పటి వరకు 59,615 సీట్లు భర్తీ కాగా, ఏకంగా 1,88,715 సీట్లు నిండలేదు. 2.52లక్షల సీట్లు ఖాళీగా ఉంటే ప్రైవేట్ కాలేజీల్లోనే 1.88 లక్షల సీట్లు ఖాళీగా ఉన్నాయి.
- రెసిడెన్షియల్ గురుకులాల్లోనూ పరిస్థితి ఆశాజనకంగా లేదు. 79 కాలేజీల్లో 23,834 సీట్లుంటే 9,271 సీట్లు మాత్రమే నిండగా.. 14,563 సీట్లు భర్తీకాలేదు.
- యూనివర్సిటీ కాలేజీలు 11 ఉండగా, వీటిల్లో 45,120 సీట్లకు మూడు విడతల కౌన్సెలింగ్ తర్వాత 27,434 సీట్లు భర్తీ కాగా 17,686 నిండలేదు.

| డిగ్రీ సీట్ల భర్తీ వివరాలు | ఆన్‌లైన్ కాలేజీలు | గురుకుల కాలేజీలు | నాన్‌దోస్త్ | మొత్తం |
|---|---|---|---|---|
| రాష్ట్రంలో మొత్తం సీట్లు | 3,71,919 | 23,834 | 42,056 | 4,37,809 |
| భర్తీ అయినవి(మూడు విడతల్లో) | 1,19,016 | 9,271 | 12,856 | 1,41,143 |
| ఖాళీ సీట్లు | 2,52,903 | 14,563 | 29,200 | 2,96,666 |

ప్రభాత
వెలుగు
శనివారం | హైదరాబాద్
18.07.2026
www.v6velugu.com

# ఇంజినీరింగ్ కొత్త సీట్ల కోసం కాలేజీల్లో తనిఖీలు

**ఒక్క రోజులోనే పూర్తి చేసిన జేఎన్టీయూ, ఓయూ టీమ్‌లు**

**ల్యాబ్‌లు, ఫ్యాకల్టీ, మౌలిక వసతులపై ఆరా**

**నేడు కొత్త సీట్ల వెల్లడి.. ఆ వెంటనే వెబ్ ఆప్షన్లు**



హైదరాబాద్, వెలుగు: రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కాలేజీల్లో కొత్త సీట్ల కేటాయింపు ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. అదనపు సీట్ల కోసం దరఖాస్తు చేసుకున్న కాలేజీల్లో తగిన వసతులు ఉన్నాయా? లేదా? అన్నది తేల్చేందుకు జేఎన్టీయూ, ఓయూ అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. కౌన్సెలింగ్ గడువు దగ్గర పడుతుండటంతో ఒక్కరోజులోనే తనిఖీ ప్రక్రియను పూర్తి చేసేలా యూనివర్సిటీలు పక్కాగా ప్లాన్ చేశాయి. మిగతా 4లో

## ..కాలేజీల్లో తనిఖీలు

(మూడో పేజీ తరువాయి)

అంతా సవ్యంగా జరిగితే నేడు కొత్త సీట్ల వివరాలను అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే నేటి నుంచి వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ప్రారంభంకానుంది.

**ల్యాబ్‌లు, ఫ్యాకల్టీపై ఆరా..**

జేఎన్టీయూ, ఓయూ పరిధిలోని పలు కాలేజీల్లో తనిఖీలు చేసిన అధికారులు మౌలిక వసతులపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. సీట్ల పెంపునకు అనుగుణంగా ఫ్యాకల్టీ ఉన్నారా.. విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా ల్యాబ్ సౌకర్యాలు, క్లాస్ రూమ్స్ అందుబాటులో ఉన్నాయా? అనే అంశాలను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో సౌకర్యాలు ఉంటేనే అనుమతులు ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. అయితే, జేఎన్టీయూ పరిధిలోని పలు కాలేజీల్లో మాత్రం గతంలోనే తనిఖీలు చేసినట్టు అధికారులు చెప్తున్నారు.

**నేడు సీట్ల ప్రకటన**

తనిఖీ బృందా[illegible] సమర్పించే నివేదికల ఆధారంగా విద్యాశాఖ శనివారం అధికారికంగా కొత్త సీట్ల వివరాలను వెల్లడించనుంది. [illegible] సీట్లను కౌన్సెలింగ్‌లో చేర్చిన తర్వాత, విద్యార్థులకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకునేందుకు వీలు కల్పిస్తారు. సీఎస్ ఈ, ఏఐఎంఎల్ తదితర కోర్సుల్లో సీట్లు పెరిగే అవకాశం ఉండటంతో విద్యార్థులు ఆశగా ఎదురుచూస్తున్నారు. మూడు నుంచి నాలుగు వేల సీట్లు పెంచాలని అధికారులు భావిస్తున్నారు. అయితే, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల మేనేజ్‌మెంట్లు మాత్రం మరిన్ని సీట్లు పెంచేలా సర్కారు పెద్దలు, ఉన్నతాధికారులపై ఒత్తిడి పెంచుతున్నాయి.



# డిగ్రీలో ఇంకా 3 లక్షల సీట్లు ఖాళీ

- మొత్తం 4.37 లక్షల సీట్లలో నిండినవి 1.41 లక్షలే
- ప్రైవేట్, రెసిడెన్షియల్ కాలేజీల్లో దారుణంగా అడ్మిషన్లు
- ఈ నెల 20 నుంచి 'దోస్త్' స్పెషల్ ఫేజ్

హైదరాబాద్, వెలుగు: రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో సీట్లు అధిక సంఖ్యలో ఖాళీగా ఉన్నాయి. మొత్తం 929 కాలేజీల్లో 4,37,809 సీట్లు ఉండగా, ఇప్పటివరకు 1,41,143 (32 శాతం) సీట్లు మాత్రమే నిండాయి. మిగిలిన 68 శాతం అంటే 2,96,666 సీట్లు ఖాళీగా ఉన్నాయి. 580 ప్రైవేట్ కాలేజీల్లోని 2.48 లక్షల సీట్లలో కేవలం 59,615 మంది చేరగా, 1,88,715 సీట్లు భర్తీ కాలేదు. 116 ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోని 50,940 సీట్లలో 19,389 సీట్లు నిండాయి. వర్సిటీ, అటానమస్ కాలేజీల్లో సగానికి పైగా భర్తీ కాగా.. ఎస్సీ, ఎస్టీ, బీసీ రెసిడెన్షియల్ కాలేజీల్లోని 23,834 సీట్లలో 14,563 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

**20 నుంచి 'దోస్త్' స్పెషల్ ఫేజ్**

డిగ్రీ ప్రవేశాల 'దోస్త్' స్పెషల్ ఫేజ్ షెడ్యూల్ విడుదలైందని టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. ఈ నెల 20 నుండి 26 వరకు రిజిస్ట్రేషన్లు, 27 వరకు వెబ్ ఆప్షన్లకు ఛాన్స్ ఇచ్చారు. ఈ నెల 30న సీట్లు కేటాయిస్తారు. సీట్లు పొందిన వారు ఈ నెల 30 నుంచి ఆగస్టు 1 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్, ఈ నెల 31 నుంచి ఆగస్టు 1 లోపు కాలేజీల్లో రిపోర్ట్ చేయాలని సూచించారు.

శుక్రవారం । 17 । జూలై । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# అందుబాటులో 27,487 సీట్లు

- నేటి నుంచి ఇంజనీరింగ్ రెండో దశ కౌన్సెలింగ్
- 19 వరకూ ఆప్షన్లకు అవకాశం
- ఈ నెల 22న సీట్ల కేటాయింపు
- మొదటి విడతలో చేరని విద్యార్థులు 19,325

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ రెండో దశ కౌన్సెలింగ్ ఈ నెల 17న మొదలవుతుంది. విద్యార్థులు ఇదే రోజు నుంచి స్లాట్ బుక్ చేసుకోవచ్చు. అయితే మొదటి దశలో స్లాట్ బుక్ చేసుకున్న వారు కొత్తగా చేసుకోవాల్సిన అవసరం లేదు. 18న ధ్రువపత్రాల పరిశీలన ఉంటుంది. 18, 19 తేదీల్లో ఆప్షన్లు ఇవ్వొచ్చు. ఈ నెల 22న రెండో దశ సీట్ల కేటాయింపు ఉంటుంది. మొదటి విడతలో సీట్లు వచ్చి, సెల్ఫ్ రిపోర్టింగ్ చేయని విద్యార్థులు కూడా రెండో దశ కౌన్సెలింగ్‌లో పాల్గొనవచ్చు. అయితే, వీరికి తొలి విడత కౌన్సెలింగ్‌లో వచ్చిన సీటు ఉండదు. ఇప్పటికే కాలేజీ ఫీజు చెల్లించి, సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన విద్యార్థులకు రెండో విడతలో అంతకన్నా మంచి కాలేజీ, బ్రాంచీ వస్తే చేరవచ్చు. అలా రాని పక్షంలో తొలి దశలో వచ్చిన కాలేజీలోనే చేరేందుకు అవకాశం ఉంటుంది. విద్యార్థులు చెల్లించిన ఫీజు పూర్తిస్థాయి కౌన్సెలింగ్ పూర్తయ్యే వరకూ సాంకేతిక విద్యా మండలి ఖాతాలోనే ఉంటుంది. అంతిమంగా కాలేజీలో నేరుగా రిపోర్టు చేసిన తర్వాత మాత్రమే ఫీజు కాలేజీకి వెళ్తుంది. తొలి దశలో కాలేజీ ఫీజు చెల్లించినప్పటికీ, రెండో విడత మంచి సీటు వస్తే... కాలేజీకి నిర్ణయించిన ఫీజు చెల్లించాలి. ఉదాహరణకు మొదటి దశలో వచ్చిన కాలేజీ ఫీజు రూ. లక్ష ఉంటే, రెండో దశలో వచ్చిన కాలేజీ ఫీజు రూ.1.20 లక్షలు ఉందనుకుంటే, మిగిలిన మొత్తాన్ని విద్యార్థి చెల్లించాలి. ఫీజు రీయింబర్స్‌మెంట్ అర్హత ఉంటే, దాన్ని కన్వీనర్ కోటా కేటాయింపులోనే తగ్గించి, కట్టాల్సిన ఫీజును తెలియజేస్తారు.

**రెండో దశలో సీట్లు పెరిగే అవకాశం**

కొన్ని కాలేజీలు పలు బ్రాంచీల్లో సీట్లు తగ్గించుకుని, ఇతర బ్రాంచీల్లో సీట్ల పెంపునకు దరఖాస్తు పెట్టుకున్నాయి. దీంతో మలి విడత కౌన్సెలింగ్‌లో 500 సీట్ల వరకూ కంప్యూటర్ కోర్సుల్లో పెరిగే అవకాశం ఉంది. అయితే, న్యాక్ గుర్తింపును ప్రామాణికంగా తీసుకోవడంతో పెరిగే సీట్లన్నీ టాప్-10 కాలేజీల్లోనే ఉండే వీలుంది. రాష్ట్రవ్యాప్తంగా 176 కాలేజీల్లో 88,053 సీట్లు కన్వీనర్ కోటా పరిధిలో ఉండగా, 79,891 సీట్లను కేటాయించారు. మిగిలినవి 8162. తొలిదశలో సీటు వచ్చినా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయని విద్యార్థులు 19,325 మంది. తొలి దశలో కేటాయించకుండా మిగిలిన 8,162 సీట్లను కలుపుకుంటే, రెండో దశలో 27,487 సీట్లు అందుబాటు లో ఉంటాయి. కొత్తగా పెరిగే సీట్లు వీటికి అదనం.

**కంప్యూటర్ కోర్సుల్లో ఎక్కువ రిపోర్టింగ్**

కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఏఐఎంఎల్ వంటి కోర్సుల్లో సీట్లు వచ్చిన విద్యార్థులు చాలా వరకూ రిపోర్టింగ్ చేశారు. అయితే, మంచి కాలేజీల్లో సీట్లు రాని వారు మాత్రం రిపోర్టింగ్‌కు ఇష్టపడలేదు. ఈ బ్రాంచీల్లో మొత్తం 62,509 సీట్లు అందుబాటులో ఉంటే, 58,376 సీట్లను కేటాయించారు. వీరిలో 85 శాతం రిపోర్టింగ్ చేసినట్టు అధికారులు తెలిపారు. ఎలక్ట్రానిక్స్ దాని అనుబంధ బ్రాంచీల్లో 17,054 సీట్లు ఉంటే, 14,688 సీట్లు కేటాయించారు. వీరిలో 65 శాతం రిపోర్టు చేశారు. సివిల్, మెకానికల్‌లో 7,455 సీట్లు ఉంటే, 5,968 సీట్లు కేటాయించారు. వీటిల్లో 30 శాతం మంది రిపోర్టు చేశారు. ఈ బ్రాంచీల్లో సీట్లు వచ్చిన విద్యార్థుల్లో కొంతమంది యాజమాన్య కోటా సీట్లకు వెళ్లారు. మరికొంతమంది మంచి కాలేజీ రాలేదని రిపోర్టు చేయలేదు. వీళ్లంతా ఇప్పుడు రెండో దశ కౌన్సెలింగ్‌కు పోటీ పడతారు.

వెలుగు
శుక్రవారం | హైదరాబాద్
17.07.2026
www.v6velugu.com

# కొత్త బీటెక్ సీట్లకు సీఎం గ్రీన్ సిగ్నల్

## స్టూడెంట్స్‌కు గుడ్ న్యూస్.. సుమారు 3 వేల సీట్లు పెరిగే అవకాశం

- నేటి నుంచే ఇంజనీరింగ్ రెండో విడత కౌన్సెలింగ్ షెడ్యూల్
- ఫస్ట్ ఫేజ్ ముగిశాక ప్రస్తుతం అందుబాటులో 27,487 సీట్లు



**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని బీటెక్ కోర్సుల్లో చేరబోయే విద్యార్థులకు సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. కొత్త ఇంజినీరింగ్ సీట్ల భర్తీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కాలేజీల్లోని వసతుల ఆధారంగా అవసరం మేరకు కొత్త సీట్లకు అనుమతి ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఇంజినీరింగ్ కొత్త సీట్లపై నెలకొన్న అనిశ్చితిపై సోమవారం 'వెలుగు' దినపత్రికలో ప్రచురితమైన 'ఇంజినీరింగ్ కొత్త సీట్లపై సస్పెన్స్' కథనం సర్కారులో కదలిక తెచ్చింది. ఈ స్టోరీపై స్పందించిన ప్రభుత్వం వెంటనే అధికారులతో ఆరా తీసింది. సీఎంఓ సెక్రటరీ శ్రీధర్ విద్యాశాఖ అధికారులతో మీటింగ్ నిర్వహించి, ప్రస్తుత డిమాండ్, అవసరాలపై చర్చించారు. పూర్తి వివరాలను సీఎం దృష్టికి తీసుకెళ్లగా, విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా కొత్త సీట్లకు పర్మిషన్ ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ఈ మేరకు టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన నేతృత్వంలో అధికారులు సమావేశమై సీట్ల పెంపుపై చర్చించారు. కొత్తగా సుమారు 3 వేల వరకూ సీట్లు పెరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. శుక్రవారం రాత్రి లేదా శనివారం ఉదయం ఏఏ కాలేజీల్లో ఎన్ని సీట్లు పెరుగుతాయనే వివరాలను అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది.

**నేటి నుంచే సెకండ్ ఫేజ్ ప్రాసెస్..**

టీజీ ఎప్ సెట్ రెండో విడత ప్రవేశాల ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభం కానుంది. ఈ విడతలో ఇప్పటికే మొత్తం 27,487 సీట్లు అందుబాటులో ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. మొదటి విడతలో సీట్లు పొంది రిపోర్ట్ చేయని వారు 19,325 మంది ఉండగా, మిగిలిపోయిన సీట్లు 8,162 ఉన్నాయి. వీటన్నింటినీ రెండో విడతలో భర్తీ చేయనున్నారు. కొత్తగా పెరిగే 3 వేల సీట్లు కూడా ఈ విడతలోనే కలిసే అవకాశం ఉంది. ఈనెల 17న ప్రారంభమయ్యే కౌన్సెలింగ్ ప్రక్రియ 22తో ముగియనున్నదని టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. అభ్యర్థులు వెబ్ ఆప్షన్ల ప్రక్రియలో జాగ్రత్తలు వహించాలని, మెరుగైన కాలేజీ, కోర్సు పొందడానికి వీలైనన్ని ఎక్కువ ఆప్షన్లు ఇచ్చుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం https://tgeapcet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

### కౌన్సెలింగ్ షెడ్యూల్ ఇలా..

- **ఫీజు చెల్లింపు, స్లాట్ బుకింగ్:** జులై 17
- **సర్టిఫికెట్ వెరిఫికేషన్:** జులై 18
- **వెబ్ ఆప్షన్లు :** జులై 18 నుంచి 19 వరకు
- **సీట్ల కేటాయింపు:** జులై 22న

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ • శుక్రవారం 17 జూలై 2026

# ఇంజనీరింగ్‌లో మరో 10 వేల సీట్లు?

హైదరాబాద్, జూలై 16(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని దాదాపు 50 ఇంజనీరింగ్ కాలేజీల్లో అదనంగా దాదాపు 5 వేల నుంచి 10 వేల వరకు సీట్లు అందుబాటులోకి రానున్నాయి. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ)లో అదనపు సీట్లు కావాలని కాలేజీలు గతేడాది అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఐ)కి దరఖాస్తు చేసుకోగా.. అనుమతి కూడా లభించింది. అయితే సీట్ల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం సైతం అనుమతి ఇవ్వాల్సి ఉంది. ఇప్పటికే ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ఎప్‌సెట్ మొదటి విడత ముగిసింది. రెండో విడత శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో కొత్త సీట్ల అనుమతులపై సీఎం రేవంత్ రెడ్డి గురువారం సమీక్షించారు. అదనపు సీట్లకు అనుమతించారు. ఈ సీట్లు ఈ కౌన్సెలింగ్‌లోనే అందుబాటులోకి వస్తాయి. ఏయే కాలేజీలకు ఎన్ని సీట్లు కేటాయించారో శుక్రవారమే ప్రకటించనున్నారు. ఈ సీట్లలో 70 శాతం కన్వీనర్ కోటాలో కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఈ రెండో విడత కౌన్సెలింగ్‌కు ఈనెల 18, 19న ఆప్షన్ల ఎంపిక ఉంటుంది. ఈనెల 22న రెండో విడత జాబితా విడుదల చేస్తారు. ఈ నెల 31 నుంచి తుది విడత కౌన్సెలింగ్ ఉంది.

నవతెలంగాణ శనివారం 17 జులై 2026

20 నుంచి దోస్త్ ప్రత్యేక విడత

# కౌన్సెలింగ్

## షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ప్రత్యేక విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ఈనెల 20 నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్, దోస్త్ కన్వీనర్ వి బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన శుక్రవారం షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈనెల 20 నుంచి 26 వరకు రిజిస్ట్రేషన్ ప్రకియ ఉంటుందని తెలిపారు. అదేనెల 27 వరకు వెబ్ఆప్షన్ల నమోదుకు అవకాశముంటుందని వివరించారు. ఈనెల 27న ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ధృవపత్రాల పరిశీలన ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 30న ప్రత్యేక విడత సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. వచ్చేనెల ఒకటో తేదీ వరకు సీట్లు పొందిన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి ఆయా కాలేజీల్లో చేరాలని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం విద్యార్థులు https://dost.cgg.gov.in దోస్త్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

దిశ శుక్రవారం, జులై 17, 2026

# నేటి నుంచి టీజీఈఏపీసెట్ రెండో విడత కౌన్సెలింగ్

- అందుబాటులో 27,487 సీట్లు

దిశ, తెలంగాణ బ్యూరో:




టీజీఈఏపీసెట్ రెండో విడత ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభం కానున్నట్లు సాంకేతిక విద్యా కమిషనర్, టీజీ ఈఏపీసెట్ అడ్మిషన్ల కన్వీనర్ ఏ.శ్రీ దేవసేన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడతలో 8,162 సీట్లు మిగిలిపోయాయి. సీటు వచ్చినా రిపోర్ట్ చేయని అభ్యర్థులు 19,325 మంది ఉన్నారు. తద్వారా రెండో విడత కౌన్సెలింగ్‌లో మొత్తం 27,487 సీట్లు అందుబాటులో ఉన్నాయి. రెండో విడత ప్రవేశాలకు సంబంధించి నేటి నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. నేటి నుంచి ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఈ నెల 18న సర్టిఫికెట్ల వెరిఫికేషన్, 18, 19 తేదీల్లో వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించారు. ఈ నెల 22న లేదా అంతకంటే ముందే రెండో విడత సీట్ల కేటాయింపు ఉంటుందని కన్వీనర్ తెలిపారు. అభ్యర్థులు తమకు నచ్చిన మెరుగైన కాలేజీ, కోర్సులలో సీటు పొందేందుకు వీలైనన్ని ఎక్కువ సంఖ్యలో వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కౌన్సెలింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, హెల్ప్‌లైన్ కేంద్రాల సమాచారం కోసం అభ్యర్థులు https://tqeapcet.nic.in ను సంప్రదించాలని తెలిపారు.

# 19తో గడువు ముగింపు

- బీఆర్క్ అడ్మిషన్ల కన్వీనర్

దిశ, తెలంగాణ బ్యూరో:

రాష్ట్రంలోని ఐదేళ్ల బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్(బీఆర్క్) కోర్సుల్లో 2026–27 విద్యా సంవత్సరానికి గానూ ప్రవేశాలకు సంబంధించిన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ఈ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 19 వరకు గడువు ఉందని బీఆర్క్ అడ్మిషన్ల కన్వీనర్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులందరూ గడువు ముగిసేలోగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, సర్టిఫికెట్ల అప్‌లోడ్‌ను పూర్తి చేయాలని సూచించారు. ఎన్‌సీసీ, క్యాప్, దివ్యాంగులు, స్పోర్ట్స్ వంటి ప్రత్యేక కేటగిరీల కింద సీట్లు ఆశించే అభ్యర్థులకు ఈ నెల 23 ఉదయం 10.30 గంటల నుంచి ఫిజికల్ వెరిఫికేషన్ నిర్వహించనున్నారు. మాసబ్ ట్యాంక్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ (జేఎన్ఏఎఫ్ఏయూ) ఆడిటోరియంలో ఈ వెరిఫికేషన్ జరుగుతుంది. ప్రత్యేక కేటగిరీ అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు, ఒక సెట్ జిరాక్స్ ప్రతులపై సంతకం చేసి కౌన్సిలింగ్‌కు హాజరుకావాల్సి ఉంటుంది. పూర్తి వివరాలు, అడ్మిషన్ల షెడ్యూల్, అర్హత ప్రమాణాల కోసం అభ్యర్థులు https://barchadm.tgche.ac.in ను సందర్శించవచ్చని కన్వీనర్ పేర్కొన్నారు.

ఈనాడు

గురువారం జులై 16, 2026

# తొలి విడతలో బీటెక్‌లో చేరింది 60,300 మందే

ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్ తొలి విడత కౌన్సెలింగ్‌లో 60,300 మందే చేరేందుకు ఆసక్తి చూపారు. అంటే వారు ఫీజులు చెల్లించి.. వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ కోటా కలుపుకొని 88,053 సీట్లు అందుబాటులో ఉండగా.. 88,510 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చుకున్నారు. వారిలో ఈ నెల 10న 79,891 మంది అభ్యర్థులకు బీటెక్ సీట్లు కేటాయించారు. 14వ తేదీతో ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు ముగియగా.. 60,300 మందే ఆ ప్రక్రియను పూర్తి చేసినట్లు ఎప్‌సెట్ ప్రవేశాల కార్యాలయం వర్గాలు తెలిపాయి.

## అదనపు సీట్లపై నేడు సీఎంతో సమావేశం

ఈ విద్యా సంవత్సరం(2026-27) ఏఐసీటీఈ అదనంగా 15 వేల బీటెక్ సీట్లను మంజూరు చేసిన నేపథ్యంలో వాటిపై నిర్ణయం తీసుకునేందుకు గురువారం విద్యాశాఖ ఉన్నతాధికారులు సీఎంతో సమావేశమై చర్చించనున్నారు.

వెలుగు
గురువారం | హైదరాబాద్
16.07.2026
www.v6velugu.com

# ఫీజుల చట్టంపై మళ్లీ కదలిక

- త్వరలో వెబ్‌సైట్‌లో ఫీజుల నియంత్రణ చట్టం 'డ్రాఫ్ట్'
- పేరెంట్స్, విద్యావేత్తలు, స్టూడెంట్ల నుంచి అభిప్రాయాల సేకరణ
- రెండేళ్లకోసారి 8 శాతం ఫీజుల పెంపునకు ప్రతిపాదన
- సీఎంవో సెక్రటరీ శ్రీధర్ సమీక్ష.. సీఎం ఆమోదం తర్వాత స్పీడప్

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీకి చెక్ పెట్టేందుకు సర్కారులో మళ్లీ కదలిక మొదలైంది. ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకొచ్చేందుకు చర్యలు ప్రారంభించింది. రెండు రోజుల క్రితం సీఎంవో సెక్రటరీ శ్రీధర్ విద్యాశాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఫీజుల కట్టడిపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు.. చట్టం తాలూకు 'డ్రాఫ్ట్'ను త్వరలోనే వెబ్‌సైట్‌లో పెట్టాలని అధికారులు డిసైడ్ అయ్యారు. ఈ డ్రాఫ్ట్‌పై ముఖ్యమంత్రి ఆమోదం పొందిన వెంటనే ప్రక్రియను మరింత వేగవంతం చేయనున్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని పారదర్శకంగా తీసుకురావాలని సర్కారు భావిస్తోంది. ఇందులో భాగంగానే డ్రాఫ్ట్‌ను వెబ్‌సైట్‌లో ఉంచి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, మేనేజ్మెంట్లు, విద్యావేత్తలు, సామాన్య ప్రజల నుంచి సలహాలు, సూచనలు సేకరించనున్నారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే చట్టానికి ఫైనల్ షేప్ ఇవ్వనున్నారు. మరోపక్క, ప్రస్తుతం స్కూళ్లలో వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను అధికారులు సేకరించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఏ స్కూల్ ఎంత వసూలు చేస్తోందనేది లెక్క తేల్చి, ఆ వివరాలను కూడా వెబ్‌సైట్‌లో పెట్టాలని యోచిస్తున్నారు.

**8 శాతం పెంపు.. అంతకు మించితే 'అప్పీల్'**

విద్యాశాఖ రూపొందించిన డ్రాఫ్ట్ ప్రకారం.. ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్లు ప్రతి రెండేళ్లకోసారి గరిష్టంగా 8 శాతం వరకు ఫీజు పెంచుకునేలా నిబంధన పెట్టారు. ఒకవేళ అంతకంటే ఎక్కువ పెంచాలని మేనేజ్మెంట్లు భావిస్తే, దానికి తగిన కారణాలు చూపుతూ జిల్లా ఫీజుల కమిటీకి అప్పీల్ చేసుకోవాల్సి ఉంటుంది. అంతేతప్ప ఇష్టారాజ్యంగా వడ్డిస్తే ఊరుకునేది లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ నిబంధనల ద్వారా దోపిడీకి అడ్డుకట్ట వేయడమే కాకుండా, విద్యా సంస్థల్లో జవాబుదారీతనం పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.



## మూడంచెల కమిటీలు..

**ఫీజుల నియంత్రణను పక్కాగా అమలు చేసేందుకు డ్రాఫ్ట్‌లో మూడు స్థాయిల కమిటీలను విద్యాశాఖ అధికారులు ప్రతిపాదించారు. రాష్ట్ర స్థాయిలో హైకోర్టు రిటైర్డ్ జడ్జి లేదా రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ నేతృత్వంలో ఒక పవర్‌ఫుల్ కమిటీ ఉంటుంది. ఇది ఫీజుల నియంత్రణను పర్యవేక్షిస్తుంది. జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ ఫీ రెగ్యులేటరీ కమిటీలు ఉంటాయి. స్కూళ్లు అదనపు పెంపు కోసం కోరితే ఇవే నిర్ణయం తీసుకుంటాయి. ప్రతి స్కూల్‌లోనూ ఒక కమిటీని ఏర్పాటు చేసి, అందులో తల్లిదండ్రులు, టీచర్లకు భాగస్వామ్యం కల్పించనున్నారు. ఈసారి ఎలాగైనా కార్పొరేట్ స్కూళ్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని సర్కారు పట్టుదలతో ఉంది. సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే ఈ డ్రాఫ్ట్ పబ్లిక్ లోకి రానుంది. అయితే, ఈ విషయంపై దాదాపు ఏడు నెలల క్రితం సీఎం రేవంత్ ఆదేశాలు జారీ చేస్తే.. విద్యాశాఖ అధికారులు తీరిగ్గా, ఇప్పుడు రెడీ కావడం గమనార్హం.**

ఈనాడు

బుధవారం జులై 15, 2026

## తెలుగు అకాడమీ డైరెక్టర్‌గా భట్టు రమేశ్ నియామకం



ఈనాడు, హైదరాబాద్: తెలుగు అకాడమీ నూతన డైరెక్టర్‌గా ఆచార్య భట్టు రమేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారం జీవో 121 జారీ చేసింది. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో ఆచార్యుడైన ఆయన్ను డిప్యుటేషన్‌పై ఏడాది లేదా తదుపరి ఆదేశాల వరకు నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. నల్గొండ జిల్లాకు చెందిన ఆయన గతంలో రెండు పర్యాయాలు తెలుగు వర్సిటీ రిజిస్ట్రార్‌గా, పాలకమండలి సభ్యుడిగా పనిచేశారు. గత ఐదేళ్ల నుంచి అకాడమీ ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన వ్యవహరించారు. నూతన డైరెక్టర్‌గా తనకు బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

## బీటెక్ అదనపు సీట్లపై సర్కారు దృష్టి

ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్ తుది విడత కౌన్సెలింగ్‌లో భాగంగా ఈ నెల 18, 19 తేదీల్లో వెబ్ ఆప్షన్లు ప్రారంభం కానున్న నేపథ్యంలో.. రాష్ట్ర ప్రభుత్వం బీటెక్ అదనపు సీట్లపై దృష్టి సారించింది. ఈ విద్యా సంవత్సరానికి(2026-27) అఖిల భారత సాంకేతిక విద్యామండలి(ఏఐసీటీఈ) సుమారు 15 వేల అదనపు సీట్లకు ఆమోదం తెలిపింది. రాష్ట్రప్రభుత్వం అనుమతిస్తే తప్ప ఆ సీట్లు కౌన్సెలింగ్‌లో నమోదు కావు. కొద్ది రోజుల క్రితమే ఆయా వర్సిటీల నుంచి అదనపు సీట్లు మంజూరైన కళాశాలలపై సమాచారం తెప్పించుకున్న విద్యాశాఖ అధికారులు.. నివేదికను మంగళవారం సీఎం కార్యాలయం ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్‌కు అందజేసి వివరించారు. ఎన్‌బీఏ, న్యాక్ అక్రిడిటేషన్, స్వయంప్రతిపత్తి హోదా, కనీసం 80% సీట్లు నిండిన కళాశాలలు తదితర వాటిని పరిగణనలోకి తీసుకొని అదనపు సీట్లు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. తుది విడత కౌన్సెలింగ్‌లో 3-4 వేల సీట్లకు అయినా అనుమతి దక్కవచ్చని భావిస్తున్నారు. రెండ్రోజుల్లో అదనపు సీట్లపై ఉత్కంఠ వీడనుంది.

ఆంధ్రజ్యోతి

## వాతావరణ మార్పులపై డిగ్రీలో కొత్త కోర్సు

హైదరాబాద్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): వాతావరణ మార్పులపై డిగ్రీలో ప్రత్యేకంగా ఓ కోర్సు సిద్ధమైంది. మూడేళ్ల వ్యవధిగల బీఏలో క్లైమేట్ చేంజ్, ఎన్విరాన్‌మెంటల్ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టనున్నట్లు తెలంగాణ ఉన్నత విద్యామండలి తెలిపింది. వాతావరణ మార్పులు, పర్యావరణ పరిరక్షణపై డిగ్రీలో ప్రత్యేకంగా ఓ కోర్సు ప్రవేశపెట్టడం దేశంలో ఇదే తొలిసారని విద్యామండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి తెలిపారు.

## తెలుగు అకాడమీ డైరెక్టర్‌గా భట్టు రమేష్

హైదరాబాద్, జూలై 14(ఆంధ్రజ్యోతి): తెలంగాణ తెలుగు అకాడమీ నూతన డైరెక్టర్‌గా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్, సీనియర్ అధ్యాపకుడు ఆచార్య భట్టు రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి భట్టు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.



దిశ
బుధవారం, జులై 15, 2026

# స్పాట్ అడ్మిషన్స్

- ఈ నెల 17 నుంచి ఇంజినీరింగ్ లో..
- నేడు, రేపు దరఖాస్తుల స్వీకరణ



**దిశ, తెలంగాణ బ్యూరో:** టీజీఈసెట్ 2026 అడ్మిషన్లకు సంబంధించి ఖాళీగా ఉన్న లేటరల్ ఎంట్రీ ఇంజినీరింగ్ సీట్లను భర్తీ చేసేందుకు ఈ నెల 17 నుంచి ఆయా కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, టీజీఈసెట్ అడ్మిషన్ల కన్వీనర్ ఎ.శ్రీదేవసేన ఒక ప్రకటనలో తెలిపారు. నేడు, రేపు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు ఒక సెట్ జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా తమ వెంట తీసుకురావాలని సూచించారు. పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్ https://tgecet.nic.in ను సందర్శించాల్సిందిగా పేర్కొన్నారు. కాగా, స్పాట్ అడ్మిషన్ల ద్వారా సీట్లు పొందే అభ్యర్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ సదుపాయం వర్తించదు.

బుధవారం | హైదరాబాద్
15.07.2026
www.v6velugu.com

ప్రభాత
వెలుగు

# పర్యావరణ సవాళ్లపై వర్సిటీలు పరిశోధనలు చేయాలి

- **ఆగస్టు 12, 13 తేదీల్లో కేయూ జాతీయ సదస్సు: బాలకిష్టారెడ్డి**

**హైదరాబాద్, వెలుగు:** పర్యావరణ సవాళ్లకు పరిష్కారాలను అందించడంలో యూనివర్సిటీలు కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి (టీజీసీహెచ్ఈ) చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి పిలుపునిచ్చారు. వరంగల్ కాకతీయ వర్సిటీ స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా ఆగస్టు 12, 13 తేదీల్లో 'సుస్థిర అభివృద్ధి కోసం సంస్థల సమన్వయం కాలుష్య నియంత్రణపై బహుళ భాగస్వామ్య విధానం' అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం ఆయన ఉన్నత విద్యామండలి కార్యాలయంలో సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. 21వ శతాబ్దంలో క్లైమేట్ చేంజ్, సుస్థిర అభివృద్ధి అనేవి ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లన్నారు. వాతావరణ మార్పులు, ఎన్విరాన్‌మెంటల్ గవర్నెన్స్ వంటి అంశాలపై ఉన్నత విద్యామండలి



ఇప్పటికే వినూత్నమైన యూజీ, పీజీ కోర్సులను ప్రవేశపెట్టిందని చెప్పారు. కేయూ వీసీ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలోని శాస్త్రవేత్తలు, నిపుణులు, విధాన రూపకర్తలను ఒకే వేదికపైకి తీసుకురావడమే సదస్సు ముఖ్య ఉద్దేశమని చెప్పారు. కార్యక్రమంలో టీజీసీహెచ్ఈ వైస్ చైర్మన్ పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్య కార్యదర్శి జి. రవి, రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి రామ్ గోపాల్‌రెడ్డి, జస్టిస్ సాంబశివరావు నాయుడు, ప్రొఫెసర్ దయాకర్, డాక్టర్ బి. దినేష్ కుమార్ పాల్గొన్నారు.

ఆదివారం । 12 । జూలై । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# సీబీఐటీలో చేరిన ఈఏపీ సెట్ మొదటి ర్యాంకర్

మణికొండ (హైదరాబాద్): టీజీ ఈఏపీసెట్-2026లో మొదటి ర్యాంక్ సాధించిన ఎం.రుషి చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ)లో సీఎస్ఈ విభాగంలో చేరారని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీవీ నరసింహులు శనివారం వెల్లడించారు. ఆమెతో పాటు 30 ర్యాంక్, 791 ర్యాంక్ సాధించిన వారు కూడా సీబీఐటీలోనే అడ్మిషన్ తీసుకున్నారన్నారు. శనివారం రుషికి అడ్మిషన్ అందజేసి ఆమెను సన్మానించారు.

# ప్రైవేటు కళాశాలల వైపే టాపర్ల మొగ్గు

- ప్రథమ ర్యాంకర్ సైతం..
- ఎప్‌సెట్ కౌన్సెలింగ్.. జేఎన్‌టీయూహెచ్‌లో 22, ఓయూలో 420తో ప్రారంభం

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ టాపర్లు రాష్ట్రంలోని వర్సిటీ కళాశాలల కంటే ప్రైవేటు కళాశాలల్లో చేరేందుకు మొగ్గు చూపుతున్నారు. ఇంజినీరింగ్ తొలి విడత సీట్ల కేటాయింపు పరిశీలిస్తే ఇదే స్పష్టమవుతోంది. ప్రథమ ర్యాంకర్ రుషి సైతం ప్రైవేటు కళాశాలలోనే చేరటం గమనార్హం. ముఖ్యంగా ఓయూకు టాపర్లు ఎక్కువగా దూరమవుతున్నట్లు అర్థమవుతోంది. యూనివర్సిటీ కళాశాలల్లో 83.30 శాతం సీట్లు భర్తీ కాగా.. అదే సమయంలో ప్రైవేటులో 91.30 శాతం నిండటం విశేషం. ఈసారి వెయ్యిలోపు ర్యాంకర్లు 196 మందికి సీట్లు దక్కగా వారిలో 80 మందికిపైగా జేఎన్‌టీయూ హెచ్‌లో మరో 10 మంది వరకు ఓయూలో ప్రవేశాలు పొందనున్నారు. మిగిలిన వారు ప్రైవేటు కళాశాలల్లో చేరనుండటం గమనార్హం.

## ప్రాంగణ నియామకాలే కొలమానంగా...

విద్యార్థులు ప్రాంగణ నియామకాలు, వార్షిక ప్యాకేజీలను కొలమానంగా చూస్తున్నారు. ప్రముఖ ప్రైవేటు కళాశాలల్లో అయితే క్యాంపస్ ప్లేస్‌మెంట్లు ఉంటాయని, అధిక వేతనమిచ్చే టాప్ ఐటీ కంపెనీలను సైతం రప్పిస్తాయని, అంతటి చొరవను వర్సిటీ కళాశాలలు తీసుకోవడం లేదన్న అభిప్రాయం తల్లిదండ్రుల నుంచి వ్యక్తమవుతోంది. మరోవైపు ప్రభుత్వ/వర్సిటీ కళాశాలల్లో 70 శాతానికిపైగా ఆచార్యుల ఖాళీలు ఉండటంతో ఆ ప్రభావం టాపర్ల చేరికలపై పడుతోందని నిపుణులు చెబుతున్నారు. ఇక ఏకైక ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల(కోస్గి)లో కేవలం 28.60 శాతం సీట్లే నిండటం గమనార్హం. అక్కడ విద్యార్థుల్లో అత్యంత డిమాండ్ ఉన్న సీఎస్ఈలోనూ 66కి 39 మాత్రమే నిండాయి.

## అధికంగా మిగిలిన సీట్లు..

ఈసారి కూడా సీఎస్ఈ, ఐటీ తదితర బ్రాంచీలకే అధిక శాతం మంది మొగ్గుచూపినా.. గత ఏడాదితో పోల్చుకుంటే ఇప్పుడు ఆ బ్రాంచీల్లో సీట్లు అధికంగా మిగిలిపోయాయి. గత ఏడాది ఆ బ్రాంచీల్లో 1,700 మాత్రమే మిగిలిపోగా... ఈసారి ఆ సంఖ్య 4,133 ఉండటం గమనార్హం.

■ సీఎస్ఈ బ్రాంచీలో 2025 తొలి విడతలో 28,246 సీట్లుండగా.. 27,677(97.98శాతం) మందికి సీట్లు దక్కాయి. అదే చివరి విడత నాటికి సీఎస్ఈ సీట్లు 30,655కు పెరిగాయి. సీట్ల కేటాయింపు 29,488కి పెరిగింది. అంటే 96.19 శాతంతో సమానం. ఈసారి తొలి విడతలో 95 శాతం సీట్లే నిండాయి. అంటే గత ఏడాది తొలి, తుది విడతలతో పోల్చుకుంటే సీట్ల భర్తీ శాతం తగ్గింది. మిగిలిన పలు కంప్యూటర్ సంబంధిత బ్రాంచీల పరిస్థితి కూడా అదే మాదిరిగా ఉండటం గమనార్హం.

■ కోర్ బ్రాంచీల్లో ఈసీఈ, ఈఈఈలో కేటాయించిన సీట్ల సంఖ్య స్వల్పంగా తగ్గింది. సివిల్, మెకానికల్‌లో స్వల్పంగా పెరిగింది.

### కొన్ని ప్రముఖ కళాశాలల వారీగా ప్రారంభ ర్యాంకు

| కళాశాల | ప్రారంభ ర్యాంకు |
|---|---|
| సీబీఐటీ | 1 |
| జేఎన్‌టీయూ హెచ్ | 22 |
| వీఎస్ఆర్ విజ్ఞానజ్యోతి | 149 |
| ఓయూ | 420(ఈసీఈ) |
| వాసవి | 511 |
| నారాయణమ్మ | 783 |

(గమనిక: మిగిలిన ర్యాంకర్లు సీఎస్ఈ బ్రాంచీల్లో చేరారు)

# ఎప్‌సెట్ ఇంజనీరింగ్‌లో 90.70% సీట్లు భర్తీ

- తొలి విడత వివరాలను వెల్లడించిన సాంకేతిక విద్యాశాఖ
- ప్రైవేటు యూనివర్సిటీల్లో 99.90%, కాలేజీల్లో 91.30%, ప్రభుత్వ వర్సిటీల్లో 83.3%
- మొత్తం 88,053 సీట్లలో 79,891 సీట్లు భర్తీ
- మెజారిటీ విద్యార్థుల ఎంపిక కంప్యూటర్ సైన్స్ కోర్సులు

హైదరాబాద్ సిటీ, జూలై 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లోని సీట్లలో 90.70 శాతం భర్తీ అయ్యాయి. శుక్రవారం రాత్రి ఎప్‌సెట్ ఇంజనీరింగ్ తొలి విడత కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు వివరాలను సాంకేతిక విద్యాశాఖ అధికారులు విడుదల చేశారు. రాష్ట్రంలో మొత్తం 176 ఇంజనీరింగ్ కాలేజీల్లో 88,053 సీట్లు ఉండగా, వాటిల్లో 79,891 సీట్లు భర్తీ అయ్యాయి. ఇంకా 8,162 సీట్లు మిగిలాయి. ఆప్షన్లు పెట్టుకున్న అభ్యర్థుల్లో 8,619 మందికి సీట్ల కేటాయింపు జరగలేదు. కాగా, రెండు ప్రైవేటు యూనివర్సిటీల్లోని ఇంజనీరింగ్ సీట్లలో 99.90% సీట్లు భర్తీ కాగా.. ప్రభుత్వ యూనివర్సిటీల్లోని సీట్లలో 83.30%, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 91.30% సీట్లు భర్తీ అయ్యాయి. కోస్గిలోని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో 196 సీట్లలో 56 సీట్లు (28.60 శాతం) మాత్రమే భర్తీ అయ్యాయి. మరోవైపు, ఈ ఏడాది 6,335 మంది విద్యార్థులు ఈడబ్ల్యుఎస్ కోటా కింద 10 శాతం సూపర్ న్యూమరీ సీట్లు పొందడం గమనార్హం. తొలివిడత కౌన్సెలింగ్‌లో సీట్లు పొందిన అభ్యర్థులు 14వ తేదీలోగా ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలి. సెకండ్ కౌన్సెలింగ్ తర్వాత సీటు లభించిన అభ్యర్థులు.. కాలేజీలో 28వ తేదీలోగా స్వయంగా రిపోర్టు చేయాల్సి ఉంటుంది. లేనిపక్షంలో సీటు రద్దవుతుందని అధికారులు పేర్కొన్నారు. మాక్ కౌన్సెలింగ్‌లో మాదిరిగానే మొదటి విడత కౌన్సెలింగ్‌లోనూ అధిక శాతం మంది కంప్యూటర్ సైన్స్, సంబంధిత కోర్సుల వైపే మొగ్గు చూపారు. సీఎస్ఈ సీట్లు 95శాతం, సీఎస్ఈ ఏఐఎంఎల్ 94శాతం, సీఎస్ఈ సైబర్ సెక్యూరిటీ 97శాతం, సీఎస్ఈ బిజినెస్ సిస్టమ్ సీట్లు 100శాతం చొప్పున భర్తీ అయ్యాయి. కాగా, కొద్దిమొత్తంలో ఉన్న సీఆర్‌సీ, సీఐటీ సీట్లతో పాటు బయోమెడికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలిమాటిక్స్, వీఎల్ఎస్ఐ డిజైన్, ఇన్‌స్ట్రుమెంటేషన్, మెటలర్జికల్ ఇంజనీరింగ్, మెకట్రానిక్స్, ఆటోమొబైల్ వంటి కోర్సుల్లో కూడా 100శాతం సీట్లు భర్తీ అయ్యాయి. సీఈసీ సీట్లలో 90శాతం, ఈఈఈలో 75శాతం, మెకానికల్ ఇంజనీరింగ్‌లో 77శాతం, సివిల్ ఇంజనీరింగ్‌లో 81శాతం సీట్లు భర్తీ అయ్యాయి.

**కన్వీనర్ కోటా సీట్ల కేటాయింపులు**

| విద్యాసంస్థ | సీట్లు | భర్తీ అయినవి | మిగిలినవి |
|---|---|---|---|
| ప్రభుత్వ కాలేజీ (1) | 196 | 56 | 140 |
| ప్రభుత్వ వర్సిటీలు (21) | 6363 | 5303 | 1060 |
| ప్రైవేటు వర్సిటీలు (2) | 1367 | 1366 | 1 |
| ప్రైవేటు కాలేజీలు (152) | 80127 | 73166 | 6961 |
| మొత్తం 175 | 88053 | 79891 | 8162 |

**తొలి విడత కేటాయిపులు**

| | |
|---|---|
| వెరిఫికేషన్‌కు హాజరైన అభ్యర్థులు | 89,450 |
| ఆప్షన్లు పెట్టుకున్నవారు | 88,510 |
| కన్వీనర్ కోటాలో మొత్తం సీట్లు | 88,053 |
| భర్తీ అయిన సీట్లు | 79,891 |
| మిగిలిపోయిన సీట్లు | 8,162 |

# విదేశీ విద్యకు గ్లోబల్ షాపింగ్!

- రెండు.. అంతకంటే ఎక్కువ దేశాలను పరిశీలిస్తున్న ప్రపంచ యువత
- తొలి ప్రాధాన్యంగా ఆస్ట్రేలియా
- భారతీయులకు 'పోస్ట్ స్టడీ వర్క్ నిబంధనలే' ముఖ్యం
- ఐడీపీ సంస్థ సర్వేలో వెల్లడి



విదేశీ విద్య విషయానికి వస్తే.. కొద్ది సంవత్సరాల వరకు కేవలం ఒకే దేశంపై దృష్టి సారించి.. అక్కడికే వెళ్లేవారు. ఇప్పుడు సింహభాగం ప్రపంచ యువత.. రెండు.. అంతకంటే ఎక్కువ దేశాలను పరిశీలిస్తున్నారు. ప్రముఖ కన్సల్టెన్సీ సంస్థ 'ఐడీపీ'.. విదేశీ విద్య చదవాలనుకుంటున్న, ఇప్పటికే దరఖాస్తు చేసిన, ప్రస్తుతం విదేశాల్లో చదువుతున్న 118 దేశాలకు చెందిన 5,800 మంది యువతీ యువకుల అభిప్రాయాలను సేకరించి ఈ అంశాలను విశ్లేషించింది. సర్వేలో పాల్గొన్నవారిలో అత్యధికంగా భారత్ నుంచి 962 మంది, చైనా నుంచి 817 మంది, నైజీరియా నుంచి 666 మంది ఉన్నారు. మార్చి 2 నుంచి ఏప్రిల్ 30 మధ్య నిర్వహించిన ఈ సర్వే నివేదికను ''ఎమర్జింగ్ ఫ్యూచర్స్' పేరిట ఇటీవల 'ఐడీపీ' విడుదల చేసింది. రెండు, అంతకంటే ఎక్కువ దేశాల్లో పరిణామాలను తెలుసుకుంటూ విద్య విషయంలో ప్రపంచ యువత 'గ్లోబల్ షాపింగ్' చేస్తోందని సర్వే వెల్లడించింది. ఈ ధోరణి ఏటేటా అధికమవుతున్నట్లు సర్వే స్పష్టంచేసింది.

- విదేశీ విద్యకు తొలి నాలుగు గమ్యస్థానాలుగా ఆస్ట్రేలియా, యూకే, అమెరికా, కెనడా నిలిచాయి. అత్యధికంగా 31 శాతం మంది ఆస్ట్రేలియాలో చదివేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఆ తర్వాత యూకే(19 శాతం), అమెరికా (14 శాతం), కెనడా (14 శాతం) నిలిచాయి. 2025 ఫిబ్రవరి సర్వేతో పోల్చుకుంటే ఆస్ట్రేలియా వెళ్లాలనుకునే వారు ఈ సారి 3 శాతం, కెనడాకు ఒక శాతం పెరిగారు. అదే సమయంలో అమెరికాకు 8 శాతం, యూకేకు 2 శాతం తగ్గారు.

**'గ్లోబల్ షాపింగ్' వైపు అడుగులు**
**విద్యార్థుల అన్వేషణ ఎలా ఉందంటే.. (శాతాల్లో)**

| సర్వే | ఒక దేశం | బహుళ దేశాలు |
|---|---|---|
| 2024 మార్చి | 36 | 64 |
| 2024 ఆగస్టు | 34 | 66 |
| 2025 ఫిబ్రవరి | 38 | 62 |
| 2026 మార్చి | 20 | 80 |

## నైపుణ్యాల్లో బ్రిటన్‌కే ఓటు..

- విదేశీ విద్యకు వెళ్లే యువత.. తమ భవిష్యత్ కెరీర్‌కు అవసరమైన నైపుణ్యాలు అందించడంలో బ్రిటన్‌పై అత్యంత నమ్మకం కనబరుస్తున్నారు. బ్రిటన్‌పై 85 శాతం, కెనడా (84 శాతం), ఆస్ట్రేలియా (83 శాతం), అమెరికా (82 శాతం), జర్మనీ (64 శాతం), చైనాపై 61 శాతం మందికి నమ్మకం ఉన్నట్లు సర్వేలో వెల్లడైంది.

- తమకు ట్యూషన్ ఫీజు ప్రతిబంధకంగా మారిందని 50 శాతం మంది అభిప్రాయపడ్డారు. జీవన వ్యయం కూడా ఎక్కువగా ఉందని 35 శాతం మంది వెల్లడించారు.

- తాము పెట్టే ఖర్చుకు ఎలాంటి ప్రతిఫలం లభిస్తుందన్న అంశానికి విద్యార్థులు పెద్దపీట వేస్తున్నారు. భారతీయ విద్యార్థులు పోస్ట్ స్టడీ వర్క్ హక్కులు తమకు అత్యంత కీలకమని భావిస్తున్నారు. ఫిలిప్పీన్స్ విద్యార్థులు దీర్ఘకాలిక నివాసం(పీఆర్) వలస అవకాశాలకు ప్రాధాన్యం ఇస్తుండగా.. ఇండోనేషియా, వియత్నాం విద్యార్థులు బోధనలో నాణ్యతకు.. ఘనా, పాకిస్థాన్ విద్యార్థులు స్కాలర్‌షిప్‌లకు ప్రాధాన్యమిస్తున్నారు.

- వ్యయాన్ని తగ్గించుకోవడానికి తమ సొంత దేశాల్లోనే ఉంటూ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలు చేసేందుకు 58 శాతం మంది ఆసక్తి చూపుతున్నారు.

**- ఈనాడు, హైదరాబాద్**

ఈనాడు శనివారం జులై 11, 2026

# 79,891 మందికి బీటెక్ సీట్లు

- 87 కళాశాలల్లో 100% సీట్లు నిండాయ్
- సీఎస్ఈ, ఐటీ సంబంధిత బ్రాంచీల్లో 93% భర్తీ
- ఈసీఈలో 90...సివిల్‌లో 81.. మెకానికల్‌లో 77 శాతం...
- ఎప్‌సెట్ తొలి విడత సీట్ల కేటాయింపు

ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్ తొలి విడత కౌన్సెలింగ్‌లో 90.70 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. కన్వీనర్ కోటా కింద ఈడబ్ల్యూఎస్ సీట్లతో కలుపుకొని 88,053 సీట్లు అందుబాటులో ఉండగా... 88,510 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చి...సీట్లకు పోటీపడ్డారు. వారిలో 79,891 మంది అభ్యర్థులు బీటెక్ సీట్లు సాధించారు. తొలి విడత సీట్లను శుక్రవారం రాత్రి కేటాయించారు. సీఎస్ఈ, సంబంధిత 17 బ్రాంచీల్లో 62,509 సీట్లుండగా...వాటిల్లో 58,376 సీట్లు నిండాయి. అంటే 4,133 సీట్లు మిగిలాయి. గత ఏడాదితో పోల్చుకుంటే ఈసారి కంప్యూటర్ సైన్స్ బ్రాంచీల్లో సీట్లు అధికంగా మిగిలిపోవడం గమనార్హం. అదే సమయంలో ఈసారి మెకానికల్, సివిల్, ఈసీఈ విభాగాల్లో సీట్ల భర్తీ స్వల్పంగా పెరిగినట్లు స్పష్టమవుతోంది. చివరి విడత నాటికి పూర్తి స్పష్టత వస్తుందని అధికారులు చెబుతున్నారు.

### విద్యార్థులు చేయాల్సిందిదీ...

సీట్లు పొందిన వారు సీట్ అలాట్‌మెంట్ ఆర్డర్‌ను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఈ నెల 14వ తేదీలోపు అలాట్‌మెంట్ లెటర్‌లో పేర్కొన్న ట్యూషన్ ఫీజును వెబ్‌సైట్ ద్వారా చెల్లించాలి. సీటు రద్దు చేసుకున్నప్పుడు మళ్లీ ఫీజును వాపస్ ఇవ్వాల్సి ఉన్నందున సొంత ఖాతా నుంచి చెల్లించడం మంచిది. ఫీజు చెల్లించిన తర్వాత వెబ్‌సైట్ నుంచే ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. అలా చేయని పక్షంలో సీట్లు రద్దవుతాయని, ఆ విషయాన్ని గమనించాలని ఎప్‌సెట్ ప్రవేశాల కమిటీ కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు. రెండో విడత సీట్లు కేటాయించిన తర్వాత మాత్రమే స్వయంగా అభ్యర్థులు కళాశాలల్లో రిపోర్ట్ చేయాలని ఆమె సూచించారు. ప్రస్తుతం వచ్చిన కళాశాల, బ్రాంచీపై సంతృప్తి లేకుంటే రెండో విడత కౌన్సెలింగ్‌లో మెరుగైన కళాశాల, బ్రాంచీ కోసం వెబ్‌ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు.

### తొలి విడతలో చివరకు ఇలా...

■ ధ్రువపత్రాల పరిశీలనకు హాజరైన వారు: 89,450 ■ వెబ్ ఆప్షన్లు ఇచ్చుకున్న వారి సంఖ్య : 88,510 ■ కన్వీనర్ కోటా కింద మొత్తం సీట్లు: 88,053(ఈడబ్ల్యూఎస్ కోటా సహా) ■ సీట్లు పొందిన వారు: 79,891 ■ మిగిలిపోయిన సీట్లు : 8162

### ముఖ్యాంశాలివీ...

■ తగినన్ని ఐచ్ఛికాలు ఇచ్చుకోకపోవడం, తక్కువ సీట్లు ఉండటంతో 8619 మందికి సీట్లు దక్కలేదు.

■ 8 వర్సిటీలు, 79 కళాశాలలు...మొత్తం 87 విద్యాసంస్థల్లో 100 శాతం సీట్లు భర్తీ అయ్యాయి.

■ ఈడబ్ల్యూఎస్ కోటా కింద 6335 మందికి సీట్లు దక్కాయి.

■ కోస్గి ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలో కేవలం 28.60 శాతం సీట్లు మాత్రమే కేటాయించారు. చివరకు ఎంతమంది చేరతారన్నది వేచిచూడాలి.

■ మొత్తం సీట్లలో బీసీ-బి విభాగం విద్యార్థులకు అత్యధికంగా 6,723 సీట్లు దక్కాయి. ఆ తర్వాత ఓసీ అభ్యర్థులు 16,053 సీట్లు సాధించారు. ■ ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో ఎస్సీ-1 కింద 369 మందికి, ఎస్సీ-2లో 7778, ఎస్సీ-3లో 5313 మంది సీట్లు పొందారు.

■ సివిల్, మెకానికల్ సంబంధిత 10 బ్రాంచీల్లో 7,455 సీట్లకు 5968(80 శాతం), ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ సంబంధిత ఎనిమిది బ్రాంచీల్లో 17,054 సీట్లకు 14,688 సీట్లు(86 శాతం) భర్తీ అయ్యాయి.

మరిన్ని వివరాలు www.eenadu.net లో

### ముఖ్యమైన బ్రాంచీల వారీగా సీట్లు... భర్తీ వివరాలు...

| బ్రాంచీ | మొత్తం | భర్తీ | శాతం |
|---|---|---|---|
| సీఎస్ఈ | 29,519 | 27,990 | 95 |
| ఐటీ | 4076 | 3,701 | 91 |
| సీఎస్ఈ(ఏఐ-ఎంఎల్) | 14,610 | 13,732 | 94 |
| సీఎస్ఈ(డేటా సైన్స్) | 8,017 | 7,395 | 92 |
| సీఎస్ఈ(సైబర్ సెక్యూరిటీ) | 1,831 | 1,785 | 97 |
| ఏఐ అండ్ ఎంఎల్ | 1,270 | 1,155 | 91 |
| ఏఐ అండ్ డేటా సైన్స్ | 1,234 | 1,094 | 89 |
| ఈసీఈ | 11,725 | 10,593 | 90 |
| ఈఈఈ | 4,810 | 3,592 | 75 |
| సివిల్ | 3,621 | 2,920 | 81 |
| మెకానికల్ | 3,343 | 2,579 | 77 |

### సీట్ల భర్తీ వివరాలు ఇవీ...

| విద్యాసంస్థ | కళాశాలలు | సీట్లు | భర్తీ | మిగిలినవి | భర్తీ శాతం |
|---|---|---|---|---|---|
| ప్రభుత్వ | 1(కోస్గి) | 196 | 56 | 140 | 28.60 |
| వర్సిటీ | 21 | 6,363 | 5,303 | 1,060 | 83.30 |
| ప్రైవేట్ వర్సిటీ | 2 | 1,367 | 1,366 | 01 | 99.90 |
| ప్రైవేట్ కళాశాలలు | 152 | 80,127 | 73,166 | 6,961 | 91.30 |
| మొత్తం | 175 | 88,053 | 79,891 | 8162 | 90.70 |

## లాసెట్ రిజిస్ట్రేషన్ గడువు 20 వరకు పెంపు

ఈనాడు, హైదరాబాద్: లాసెట్ తొలి విడత ద్వారా మూడేళ్ల, అయిదేళ్ల ఎల్‌ఎల్‌బీ కోర్సుల్లో చేరేందుకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ గడువు శుక్రవారం నాటికి ముగియగా..దాన్ని ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రవేశాల కన్వీనర్ ఆచార్య ఐ.పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 23-26 తేదీల మధ్య వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చని, 30న సీట్లు కేటాయిస్తామని ఆయన పేర్కొన్నారు.

## ఈసెట్ చివరి విడతలో 64 శాతం సీట్ల భర్తీ

ఈనాడు, హైదరాబాద్: ఈసెట్ చివరి విడతలో 64.40 శాతం సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు ఈసెట్ ద్వారా బీటెక్, బీఫార్మసీలో లేటరల్ ఎంట్రీ ద్వారా నేరుగా రెండో ఏడాదిలో చేరవచ్చు. చివరి విడత సీట్లను శుక్రవారం కేటాయించారు. ఈ మేరకు బీటెక్‌లో 170 కళాశాలల్లో 13,767 సీట్లు అందుబాటులో ఉండగా..9,667 సీట్లు(70.20) భర్తీ అయ్యాయి. బీఫార్మసీలో 124 కళాశాల్లో 1297 సీట్లుండగా..32 మాత్రమే(2.5 శాతం) నిండాయి. మొత్తం మీద 36 శాతం సీట్లు మిగిలిపోయాయి. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 12వ తేదీలోపు ఫీజు చెల్లించి...13లోపు స్వయంగా కళాశాలల్లో రిపోర్ట్ చేయాలని, లేకుంటే సీట్లు రద్దు అవుతాయని ఈసెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు.

THE HINDU
Hyderabad
Saturday, July 11, 2026
HYDERABAD

# TGCHE extends LAWCET counselling dates

The Telangana Council of Higher Education (TGCHE) on Friday extended the dates and published a revised schedule for LAWCET 2026 counselling. Eligible candidates can now complete their online registration-cum-verification by uploading required scanned copies of certificates up to July 20 (Monday). Web options can be exercised between July 23 and 27, and the list of provisionally selected candidates will be announced on July 30. The revision, according to officials, was made after a committee examined concerns, including pending results of final-year students of certain courses at the Osmania University. The students, though secured a rank, could not proceed further with registration as they lacked the mandatory documents.

ప్రభాత
వెలుగు
శనివారం | హైదరాబాద్
11.07.2026
www.v6velugu.com

# ఎప్ సెట్‌లో 79 వేల మందికి సీట్లు

**హైదరాబాద్, వెలుగు:**

రాష్ట్రంలో టీజీ ఈఏపీసెట్ ఫస్ట్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు పూర్తయింది. రాష్ట్రవ్యాప్తంగా 79,891 మంది అభ్యర్థులకు సీట్లు దక్కాయి. కన్వీనర్ కోటాలో 88,053 సీట్లు అందుబాటులో ఉండగా.. 90.7 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. ఈ మేరకు టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన సీట్ల అలాట్మెంట్ వివరాలను శుక్రవారం ప్రకటించారు. సీట్లు పొందిన అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి అలాట్‌మెంట్ ఆర్డర్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 176 ఇంజినీరింగ్ కాలేజీలు ఉండగా.. వాటిలో 88,053 సీట్లున్నాయి. ఈ సీట్ల కోసం ఫస్ట్ ఫేజ్‌లో 89,450 మంది సర్టిఫికేట్ల వెరిఫికేషన్ కోసం హాజరు కాగా.. వారిలో 88,510 మంది ఆప్షన్లు ఇచ్చారు. ఇందులో 79,891 మందికి సీట్లు అలాట్ అయ్యాయి. మరో 8,162 సీట్లు మాత్రమే మిగిలాయి. కాగా.. 21 యూనివర్సిటీ కాలేజీలు ఉండగా, వాటిలో 6,363 సీట్లకుగానూ 5,303 సీట్లు నిండాయి. మరో 1,060 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఒక గవర్నమెంట్ కాలేజీ ఉండగా..అందులో 196 సీట్లు ఉంటే 56 మందికి సీట్లు అలాట్ అయ్యాయి. రెండు ప్రైవేటు వర్సిటీల్లో 1,367 సీట్లకు 1,366 సీట్లు నిండాయి. 152 ప్రైవేటు కాలేజీల్లో 80,127 సీట్లకు 73,166 సీట్లు భర్తీ కాగా.. మరో 6,961 సీట్లు ఖాళీగా ఉన్నాయి. అయితే, 79 ప్రైవేటు కాలేజీలు, 8 యూనివర్సిటీ కాలేజీలోని అన్నీ సీట్లు నిండాయి. అయితే, మాక్ అలాట్మెంట్ లో సీట్లు పొందిన వారిలో 35.402 మందికి సీట్లు మారాయి. వీరితో పాటు మరో 6,335 మందికి ఈడబ్ల్యూఎస్ కోటాలో సీట్లు అలాట్ చేశారు.

- ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తి
- మొత్తం 88,053 సీట్లలో 79,891 సీట్లు భర్తీ
- మరో 8,162 సీట్లే మిగిలినయ్
- 87 కాలేజీల్లో వంద శాతం నిండిన సీట్లు
- ఎప్పటిలాగే 'కంప్యూటర్ సైన్స్'కే స్టూడెంట్ల ఓటు
- ఈనెల 14 లోపు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం

**టాప్ బ్రాంచీలు, సీట్ల భర్తీ వివరాలు..**

| బ్రాంచ్ | మొత్తం సీట్లు | భర్తీ అయినవి | ఖాళీలు |
|---|---|---|---|
| సీఎస్ఈ | 29,519 | 27,990 | 1,529 |
| సీఎస్ఎం | 14,610 | 13,732 | 878 |
| ఈసీఈ | 11,725 | 10,593 | 1,132 |
| డేటాసైన్స్ | 8,017 | 7,395 | 622 |
| ఈఈఈ | 4,810 | 3,592 | 1,218 |
| సివిల్ | 3,621 | 2,920 | 701 |
| మెకానికల్ | 3,343 | 764 | 2,579 |



## ఎప్పటిలాగే 'కంప్యూటర్' క్రేజ్

ఈ ఏడాది కూడా విద్యార్థులు కంప్యూటర్ సైన్స్ వైపే మొగ్గు చూపారు. సీఎస్ఈ అనుబంధ కోర్సుల్లో కలిపి మొత్తం 62,509 సీట్లు ఉండగా.. ఏకంగా 58,376 (93 శాతం) సీట్లు నిండిపోయాయి. కేవలం 4,133 సీట్లు మాత్రమే మిగిలాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, మెషీన్ లెర్నింగ్ వంటి స్పెషలైజేషన్లలో వంద శాతం సీట్లు భర్తీ కావడం గమనార్హం. ఎలక్ట్రానిక్స్ విభాగంలో 17054 సీట్లకు గానూ 14688 సీట్లు నిండాయి. మరో 2366 సీట్లు అందుబాటులో ఉన్నాయి. సివిల్, మెకానికల్ విభాగంలో 7455 సీట్లకు గానూ 5968 సీట్లు అలాట్ కాగా, మరో 1487 సీట్లు మిగిలాయి. ఇతర గ్రూపుల్లో 1035 సీట్లకు గానూ 859 సీట్లు నిండాయి.

## 14లోపు రిపోర్టింగ్ చేయాలి

సీటు పొందిన అభ్యర్థులు జూలై 14లోపు ఆన్‌లైన్‌లో ట్యూషన్ ఫీజు చెల్లించి, వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని అధికారులు ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ఫీజు కట్టని పక్షంలో ఆ సీటు ఆటోమేటిక్ గా రద్దు అవుతుందని స్పష్టం చేశారు. అభ్యర్థులు తమ సొంత బ్యాంక్ ఖాతాల నుంచే ఫీజు చెల్లించాలని సూచించారు. రెండో విడత కౌన్సెలింగ్ ముగిసిన తర్వాతే కాలేజీల్లో స్వయంగా రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఎవరైనా అభ్యర్థి తన సీటును రద్దు చేసుకోవాలనుకుంటే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో క్యాన్సల్ చేసుకోవచ్చు. అడ్మిషన్ పొందిన వారు డ్రగ్స్ వ్యతిరేక అఫిడవిట్ కూడా సమర్పించాల్సి ఉంటుంది.

శనివారం । 11 । జూలై । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# ఆ కోర్సులదే హవా

- కంప్యూటర్ సైన్స్, అనుబంధ బ్రాంచీల్లో 93% సీట్ల భర్తీ
- సీఎస్ఈ, డేటాసైన్స్, ఏఐ, ఏఐఎంఎల్ తదితరాలపై క్రేజ్
- తొలి దశ ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో 90.7% కేటాయింపు

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ తొలదశ కౌన్సెలింగ్‌లో 90.7 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. అత్యధికంగా కంప్యూటర్ సైన్స్, అనుబంధ బ్రాంచీల్లో 93 శాతం సీట్ల కేటాయింపు జరిగింది. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్‌లో 86 శాతం, సివిల్, మెకానికల్ బ్రాంచీల్లో 83 శాతం సీట్లు నిండాయి. తొలి దశ సీట్ల కేటాయింపు వివరాలు సాంకేతిక విద్యా మండలి శుక్రవారం వెల్లడించింది. ఎప్‌సెట్‌లో అర్హత పొందిన విద్యార్థులు 89,450 మంది కౌన్సెలింగ్‌లో పాల్గొన్నారు. 88,510 మంది ఆప్షన్లు ఇచ్చారు. మొత్తం 55,63,270 ఆప్షన్లు వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 176 కాలేజీల్లో 88,053 సీట్లు అందుబాటులో ఉండగా, తొలి దశ కౌన్సెలింగ్‌లో 79,891 సీట్లను కేటాయించారు. 8,162 సీట్లు మిగిలిపోయాయి. 8 యూనివర్సిటీలు, 79 ప్రైవేటు కాలేజీల్లో వంద శాతం సీట్ల కేటాయింపు జరిగింది. ఈ నెల 14లోగా సీటు వచ్చిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సాంకేతిక విద్యా మండలి తెలిపింది. రెండో దశ కౌన్సెలింగ్ పూర్తయిన తర్వాత ఈ నెల 25 నుంచి 28 మధ్య కాలేజీల్లో రిపోర్టు చేయాల్సి ఉంటుంది.

**కంప్యూటర్ కోర్సుల్లో 4,144 సీట్లే మిగులు**

విద్యార్థులు ఈ ఏడాది కూడా కంప్యూటర్ కోర్సులనే ఎక్కువగా ఎంచుకున్నారు. సీఎస్ఈ, డేటాసైన్స్, ఏఐ, ఏఐఎంఎల్, సైబర్ సెక్యూరిటీ, ఐటీ వంటి కోర్సుల్లో కేటాయింపు ఎక్కువగా ఉంది. ఈ బ్రాంచీల్లో 62,509 సీట్లు ఉంటే, 58,376 సీట్లు భర్తీ అయ్యాయి. 4,144 సీట్లు మాత్రమే మిగిలిపోయాయి. ఈసీఈ, ఈఈఈతో పాటు వాటి అనుబంధ కోర్సుల్లో 17,054 సీట్లు ఉంటే, 14,688 సీట్లు భర్తీ అయ్యాయి. 2,366 సీట్లు మిగిలిపోయాయి. సివిల్, మెకానికల్ కోర్సుల్లో 7,455 సీట్లు ఉంటే, 1,487 సీట్లు భర్తీ అయ్యాయి. 80 సీట్లు మిగిలిపోయాయి.

# విద్యార్థుల నుంచి ఫీజుల వసూలొద్దు

**గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సవరించిన హైకోర్టు**

- వచ్చే నెల 20 వరకు ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి
- అడ్మిషన్లను కాలేజీలు యథావిధిగా కొనసాగించాలి
- 'ద్వితీయ, తృతీయ, నాలుగో'విద్యార్థులూ వివరాలివ్వాలి
- ఈ నెల 31లోగా ఈ విద్యార్థుల ఫీజు చెల్లించాలన్న హైకోర్టు
- కొత్త అడ్మిషన్ల ఫీజు చెల్లింపునకు ఆగస్టు 15 వరకు గడువు విధింపు



సాక్షి, హైదరాబాద్: ఫీజు వసూలు, రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి జీవో నంబర్–9లోని నాలుగు మార్గదర్శకాలపై ఇచ్చిన స్టేను హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. 2026–27 విద్యాసంవత్సరానికి విద్యార్థుల నుంచి ఎలాంటి ఫీజులు వసూలు చేయవద్దని స్పష్టం చేసింది. ఆగస్టు 15 వరకు అడ్మిషన్ల (తొలి ఏడాది) విద్యార్థుల ఫీజులు చెల్లిస్తామని.. ఈ నెలాఖరులోగా ఇతర సంవత్సరాల విద్యార్థుల ఫీజులు చెల్లిస్తామని ప్రభుత్వం చెప్పడంతో ఈ మేరకు ఉపశమనం ఇచ్చింది. ప్రవేశాలు యథావిధిగా కొనసాగించాలని కాలేజీలకు చెప్పింది. ద్వితీయ, తృతీయ, నాలుగో సంవత్సరం విద్యార్థుల వివరాలను వారం రోజుల్లో సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది. అనంతరం ప్రభుత్వం నిధుల విడుదల చర్యలు చేపట్టి.. జూలై 31లోగా ఫీజు చెల్లించాలని పేర్కొంది. ఇక మొదటి ఏడాది విద్యార్థులకు ఆగస్టు 15 డెడ్‌లైన్ విధించింది. ఆలోగా తొలిదశ ఫీజు చెల్లించాలని తేల్చిచెప్పింది. ఆ తర్వాత కాలేజీలు విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకోవడానికి వెసులుబాటు ఇచ్చింది. గురువారం సుదీర్ఘ వాదనలు విన్న ధర్మాసనం.. తదుపరి విచారణ వచ్చే నెల 20కి వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 6న జారీ చేసిన జీవో 9ను సవాల్ చేస్తూ 100కుపైగా కాలేజీలు హైకోర్టును ఆశ్రయించాయి. ఇది గత ఏప్రిల్‌లో హైకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధమని పేర్కొన్నాయి. విచారణ చేపట్టిన న్యాయమూర్తి.. జీవో నంబర్ 9లోని నాలుగు పేరాలపై గత నెల స్టే ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రవేశాలు ప్రారంభమైన నేపథ్యంలో స్టే ఎత్తివేయాలని కోరుతూ ప్రభుత్వం వెకేట్ స్టే పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది.

**ఏళ్లుగా బకాయిలు పెడితే కాలేజీలు ఎలా నడపాలి..**

కాలేజీల తరఫున న్యాయవాదులు వాదిస్తూ 'విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకోవాలని హైకోర్టు చెప్పిన తర్వాత.. ప్రభుత్వం ఆ ఉత్తర్వులకు విరుద్ధంగా జీవో 7 తెచ్చింది. జీవో 7పై స్టే ఇస్తే.. జీవో 8, 9 తీసుకొచ్చింది. వాటిపైనా స్టే ఇవ్వడంతో వెకేట్ పిటిషన్ వేసింది. ఇదంతా చేసిన ప్రభుత్వంపై మాకు నమ్మకం ఎలా ఉంటుంది? విద్యార్థుల భవిష్యత్ కోసం అని చెబుతున్న ప్రభుత్వం.. తొలి దశగా రూ. 1,500 కోట్లు కూడా విడుదల చేయలేదా? ఈ ఏడాది కాలేజీల్లో చేరుతున్న ఫస్ట్ ఇయర్ వారికి ఇస్తామంటే.. మిగతా వాళ్ల పరిస్థితి ఏంటి? ఆగస్టు 27 వరకు చివరి అడ్మిషన్లకు అవకాశం ఉంది. ఒకవేళ ఆగస్టు 15న ప్రభుత్వం చెల్లిస్తే ఆ తర్వాత విద్యార్థులు చేరొచ్చు. జీవోపై స్టే ఉపసంహరించవద్దు. ఒకవేళ స్టేను సడలిస్తే అడ్మిషన్లకు సంబంధించి చెల్లింపుపై ఆగస్టు 19 వరకే అవకాశం ఇవ్వండి. అప్పటిలోగా కాలేజీలకు చెల్లించని పక్షంలో ఆగస్టు 20 నుంచి కాలేజీలు విద్యార్థుల నుంచి వసూలు చేసుకునేలా ఆదేశించండి'అని కోరారు. అనంతరం ప్రభుత్వం తరఫున న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ 'అన్ని సంవత్సరాల విద్యార్థుల కోసం రూ. 250 కోట్లు విడుదల చేస్తున్నాం. తొలి దశలోని మిగతా ఫీజు ఆగస్టు 15న విడుదల చేస్తాం. ఫీజు చెల్లిస్తేనే అడ్మిషన్ ఇస్తామని కాలేజీలు చెబితే.. పేద విద్యార్థుల భవిష్యత్ అంధకారంలో పడుతుంది. ఇతర సంవత్సరాల విద్యార్థుల ఫీజుల చెల్లింపుపైనా ఈ నెలాఖరులోగా చర్యలు తీసుకుంటాం. గతంలో ఇచ్చిన మధ్యంతర స్టేను సడలించి.. ఉపశమనం కల్పించాలి'అని విజ్ఞప్తి చేశారు.

శుక్రవారం । 10 । జూలై । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# ఇంటర్ ల్యాబ్‌లు ఎక్కడ.. ప్రాక్టికల్స్ ఎప్పుడు?

- పరికరాలు ఉండవు... రసాయనాలు సున్నా
- మూడేళ్లుగా ఇదే తంతు.. పట్టించుకోని డీఐఓలు
- ఇంటర్ బోర్డు పరిశీలనలో వెల్లడి

సాక్షి, హైదరాబాద్: ఈ ఏడాది నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు కూడా ప్రాక్టికల్స్ ఉంటాయి. ఇంటర్ బోర్డు ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకూ రెండో ఏడాది సైన్స్ విద్యార్థులకే ప్రాక్టికల్స్ ఉన్నాయి. ఇవి కూడా నామమాత్రంగా జరుగుతున్నాయి. ప్రైవేటు కాలేజీల్లో ప్రాక్టికల్ పరీక్షలకు వచ్చే ఇన్విజిలేటర్లను యాజమాన్యాలు ఎంతోకొంత ముట్టజెప్పి దారికి తెచ్చుకుంటున్న ఫిర్యాదులూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రెండో ఏడాదే కాదు..మొదటి సంవత్సరం ప్రాక్టికల్స్ విద్యారంభం నుంచి నిర్వహించడం సాధ్యమేనా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**ప్రాక్టికల్స్ జరుగుతున్నాయా?**

రాష్ట్ర వ్యాప్తంగా 3,830 ఇంటర్ కాలేజీలున్నాయి. ఇందులో ప్రభుత్వపరిధిలో 430 ఉన్నాయి. మిగిలిన కాలేజీలన్నీ ప్రైవేట్ యాజమాన్యాలవే. ఇంటర్ మొదటి, రెండో ఏడాది కలిపి 9.5 లక్షల మంది వరకూ చదువుతున్నారు. ప్రభుత్వ కాలేజీల్లో చదివేది కేవలం 1.70 లక్షల మంది మాత్రమే. మిగతా వారంతా ప్రైవేటు కాలేజీలకు చెందినవారే. ఇంటర్ చదివే వారిలో 78 శాతం బైపీసీ, ఎంపీసీ విద్యార్థులే ఉన్నారు. ప్రతీ ప్రాక్టికల్‌కు సంబంధించి రికార్డు నిర్వహించాలి. వీటిని సంబంధిత అధ్యాపకుడు పరిశీలించి, ఆమోదం తెలపాలి. రికార్డుకు కూడా మార్కులు వేస్తారు. ఇంటర్ బోర్డు జరిపిన పరిశీలనలో గత మూడేళ్లుగా కాలేజీల్లో ప్రాక్టికల్స్‌కు సంబంధించిన ఉపకరణాలే లేవు. 2,500 కాలేజీల్లో లేబొరేటరీలు పేరుకు మాత్రమే ఉన్నాయి. ఎలాంటి రసాయనాలు తెప్పించినట్టు రికార్డులు కూడా లేవు. వాస్తవానికి రసాయనాలు ఎక్కడ కొన్నారు? ఎంతమేర కొన్నారు? అనే వివరాలతో రికార్డులు ఉండాలి. వీటిని జిల్లా ఇంటర్ బోర్డు అధికారులు పరిశీలించాలి. ఎక్కడా ఈ ప్రక్రియ పూర్తవ్వడం లేదు. ప్రైవేటు కాలేజీలకు అనుకూలంగా అధికారులు అన్నీ ఉన్నాయని సంతకాలు పెడుతున్నారు. గత ఏడాది ఇంటర్ బోర్డు అధికారులు ప్రాక్టికల్ పరీక్షలను నేరుగా పరిశీలించారు. ఇచ్చిన ప్రయోగం గురించి 900 మంది విద్యార్థులను ప్రశ్నిస్తే సరైన సమాధానం చెప్పలేకపోయారని బోర్డు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రాక్టికల్స్ నిర్వహణను బలోపేతం చేయాలని బోర్డు భావిస్తోంది.

ప్రభాత వెలుగు
శుక్రవారం | హైదరాబాద్
10.07.2026
www.v6velugu.com

### ప్రైవేట్ వర్సిటీలపై విచారణకు

# హైలెవల్ కమిటీ ఏర్పాటు

## నిబంధనల అమలు తీరుపై నిగ్గుతేల్చాలని సర్కార్ ఆదేశం

- ప్రతి వర్సిటీని విజిట్ చేసి రిపోర్ట్ ఇవ్వాలని ఉత్తర్వులు జారీ
- సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో తనిఖీల ప్రక్రియ స్పీడప్



**హైదరాబాద్, వెలుగు:**

రాష్ట్రంలోని ప్రైవేట్ యూనివర్సిటీల నిబంధనల ఉల్లంఘనలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రైవేట్ వర్సిటీల పనితీరుపై సమగ్ర విచారణ జరిపేందుకు విద్యాశాఖ ఒక హైలెవల్ ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేసింది. ప్రైవేట్ వర్సిటీలు ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటిదాకా పాటిస్తున్న నిబంధనలు, విద్యా ప్రమాణాలపై క్షుణ్ణంగా పరిశీలన జరిపి నివేదిక ఇవ్వాలని కమిటీకి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశారు. దేశవ్యాప్తంగా ప్రైవేట్ యూనివర్సిటీల నిర్వహణలో జరుగుతున్న అక్రమాలపై దాఖలైన ఓ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఇటీవల తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ముఖ్యంగా ప్రైవేట్ వర్సిటీల మౌలిక సదుపాయాలు, విద్యార్థుల భద్రతతో కూడిన 9 కీలక అంశాలపై పూర్తి వివరాలు ఇవ్వాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశించిన ఆ 9 అంశాలపై లోతుగా స్టడీ చేసి.. వాస్తవాలను కోర్టు ముందుంచే బాధ్యతను మన రాష్ట్ర ప్రభుత్వం హైలెవల్ ఎక్స్‌పర్ట్ కమిటీకి అప్పగించింది.

### క్షేత్రస్థాయి విజిట్ తప్పనిసరి

ఈ హైలెవల్ ఎక్స్‌పర్ట్ కమిటీ కేవలం కాగితాల పరిశీలనకే పరిమితం కాకుండా.. రాష్ట్రంలోని ప్రతి ప్రైవేట్ యూనివర్సిటీని స్వయంగా క్షేత్రస్థాయిలో సందర్శించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించనుంది. వర్సిటీల ఏర్పాటుకు చట్ట ప్రకారం అవసరమైన భూమి, భవనాలు, ల్యాబ్‌లు, ఇతర మౌలిక సదుపాయాలు నిజంగా ఉన్నాయా లేదా అనే కోణంలో అధికారులు తనిఖీలు చేస్తారు. దాంతో పాటు విద్యార్థులకు అందిస్తున్న అకడమిక్ ప్రమాణాలు ఎలా ఉన్నాయి? ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ఫ్యాకల్టీ నియామకాలు జరిగాయా? వర్సిటీల రోజువారీ ఆర్థిక, పరిపాలన నిర్వహణలో పారదర్శకత ఉందా లేదా? అనే విషయాలను కమిటీ సభ్యులు నిగ్గుతేల్చనున్నారు. ఈ తనిఖీల ద్వారా నిబంధనలు ఉల్లంఘించి కేవలం వ్యాపార ధోరణితో నడుపుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల అసలు రంగు బయటపడే అవకాశం ఉంది.

### వీలైనంత త్వరగా నివేదిక

ప్రైవేట్ వర్సిటీల పనితీరుపై సుప్రీంకోర్టు తదుపరి విచారణ ఈ నెల 24వ తేదీన ఉంది. ఈ నేపథ్యంలో విచారణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. తనిఖీలు పూర్తి చేసి వీలైనంత త్వరగా నివేదికను సమర్పిస్తే.. దాని ఆధారంగానే ప్రభుత్వం సుప్రీంకోర్టులో పూర్తి వివరాలతో కూడిన అఫిడవిట్ దాఖలు చేయనుంది. ఈ ఉన్నత స్థాయి కమిటీకి కాలేజీయేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ చైర్మన్‌గా వ్యవహరించనుండగా.. ఉన్నత విద్యామండలి కార్యదర్శి మెంబర్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. వీరితో పాటు జేఎన్‌టీయూ రిజిస్ట్రార్, పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్, ఉస్మానియా యూనివర్సిటీ ఫైనాన్స్ ఆఫీసర్, సాంకేతిక విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు కమిటీలో కీలక సభ్యులుగా ఉండి విచారణ జరపనున్నారు.

ప్రభాత వెలుగు
శుక్రవారం | హైదరాబాద్
10.07.2026
www.v6velugu.com

# నెలాఖరులోగా ఫీజు రీయింబర్స్‌మెంట్

## ఫస్టియర్ విద్యార్థులకు మాత్రం ఆగస్టు 15లోగా చెల్లిస్తాం.. హైకోర్టుకు ప్రభుత్వం హామీ



జీవో–9లోని గైడ్‌లైన్స్‌పై స్టే ఎత్తివేసిన కోర్టు

కొత్త స్టూడెంట్ల నుంచి ఫీజులు వసూలు చేయొద్దని యాజమాన్యాలకు ఆదేశం

**హైదరాబాద్, వెలుగు:**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను గడువులోగా చెల్లిస్తామని హైకోర్టుకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీంతో ఫీజు వసూలు, రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన జీవో నంబర్ 9లోని నాలుగు మార్గదర్శకాలపై గతంలో ఇచ్చిన స్టేను హైకోర్టు తాత్కాలికంగా ఎత్తివేసింది. 2026-27 విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు తీసుకునే విద్యార్థుల నుంచి ఎలాంటి ఫీజులు వసూలు చేయరాదని యాజమాన్యాలకు స్పష్టం చేసింది. తొలి ఏడాది విద్యార్థుల ఫీజులను ఆగస్టు 15లోగా, ద్వితీయ, తృతీయ, నాలుగో సంవత్సరం విద్యార్థుల ఫీజులను ఈ నెలాఖరులోగా చెల్లిస్తామని ప్రభుత్వం హైకోర్టుకు హామీ ఇచ్చింది. దీంతో అడ్మిషన్ల ప్రక్రియ యథావిధిగా కొనసాగించాలని కాలేజీలకు హైకోర్టు ఆదేశాలను జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 20కి వాయిదా వేసింది.

మిగతా 2లో

# ..ఫీజు రీయింబర్స్‌మెంట్

(మొదటి పేజీ తరువాయి)

ఈమేరకు జస్టిస్ జువ్వాడి శ్రీదేవి గురువారం ఆదేశాలు జారీ చేశారు. జూన్ 6న రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9ను సవాల్ చేస్తూ వందకు పైగా ప్రైవేటు కాలేజీలు హైకోర్టులో సవాల్ చేశాయి. ఈ జీవో గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులకు విరుద్ధమని పేర్కొంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు గత నెల జీవో-9లోని నాలుగు పేరాల అమలుపై స్టే ఇచ్చింది. కానీ అడ్మిషన్లు ప్రారంభమైన నేపథ్యంలో ఆ స్టేను ఎత్తివేయాలని కోరుతూ ప్రభుత్వం వెకేట్ స్టే పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై గురువారం సుదీర్ఘంగా విచారణ జరిపిన న్యాయస్థానం ఆ స్టే ఉత్తర్వులను తాత్కాలికంగా నిలివేసింది. ద్వితీయ, తృతీయ, నాలుగో సంవత్సరం విద్యార్థుల వివరాలను వారం రోజుల్లో సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని కాలేజీలను ఆదేశించింది. అనంతరం ప్రభుత్వం నిధుల విడుదల ప్రక్రియ పూర్తి చేసి జూలై 31లోగా ఆయా విద్యార్థుల ఫీజులను చెల్లించాలంది. తొలి ఏడాది విద్యార్థుల ఫీజుల తొలి విడతను ఆగస్టు 15లోగా విడుదల చేయాలని సూచించింది. ఆ గడువు ముగిసిన తర్వాత మాత్రమే అవసరమైతే కాలేజీలు విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకునే వెసులుబాటును కల్పించింది. ప్రభుత్వ హామీని పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు గతంలో విధించిన స్టే ఉత్తర్వుల అమలును తాత్కాలికంగా నిలిపివేస్తూ విచారణను ఈ నెల 20కి వాయిదా వేసింది.

**ప్రభుత్వ వాదన ఇదీ..**

ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది శ్రీరఘురామ్, ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది రాహుల్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, రూ.250 కోట్ల విడుదల కేవలం కొత్త అడ్మిషన్లకే కాకుండా అన్ని సంవత్సరాల విద్యార్థుల ఫీజుల చెల్లింపుల ప్రక్రియలో భాగ మన్నారు. తొలి విడత నిధులు విడుదల చేస్తున్నామని, మిగిలిన మొత్తాన్ని ఆగస్టు 15లోగా విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. అడ్మిషన్ల సమయంలో విద్యార్థులపై ఫీజుల భారం పడకుండా చూడడమే ప్రభుత్వ ఉద్దేశమని, ఫీజులు చెల్లించకపోతే అడ్మిషన్లు ఇవ్వబోమని కాలేజీలు చెబితే పేద విద్యార్థుల భవిష్యత్‌కు తీవ్ర నష్టం జరుగుతుందని చెప్పారు. ఇతర సంవత్సరాల విద్యార్థుల ఫీజుల చెల్లింపునకు కూడా ఈ నెలాఖరులోగా చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు.



**కాలేజీల వాదన ఇలా..**

కాలేజీల తరపున సీనియర్ న్యాయవాదులు శ్రీరామ్, ఎల్. రవిచందర్, అవినాశ్ దేశాయ్ వాదించారు. ప్రభుత్వంపై విశ్వాసం కలగడంలేదని, గత కొన్నేళ్లుగా వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. 2020 నుంచి చెల్లించాల్సిన బకాయిలు ఇప్పటికీ విడుదల కాలేదని వాదించారు. చదువు పూర్తిచేసి కాలేజీలను విడిచి వెళ్లిన విద్యార్థుల నుంచి కాలేజీలు ఫీజులు ఎలా వసూలు చేయగలవని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రతి సారి కొత్త జీవోలు తీసుకొస్తూ కాలం గడుపుతోందని, దీని వల్ల ఫీజులు కాలేజీలకు అందడం లేదని, ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. జీవో-7, జీవో-8, జీవో-9లపై వరుసగా వివాదాలు తలెత్తాయని, స్టే ఎత్తివేస్తే కనీసం ఆగస్టు 19 వరకు గడువు ఇచ్చి, ప్రభుత్వం చెల్లించని పక్షంలో ఆగస్టు 20 నుంచి విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకునేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

# ఆగస్టు 15లోగా కొత్త విద్యార్థుల ఫీజులు జమ

- ప్రభుత్వ హామీ మేరకు హైకోర్టు ఆదేశాలు
- విద్యార్థుల ఖాతాల ద్వారానే వసూలు చేసుకోవాలని ఇంజినీరింగ్ కాలేజీలకు స్పష్టీకరణ



ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్ కాలేజీల్లో మొదటి సంవత్సరం అడ్మిషన్ తీసుకునే కొత్త విద్యార్థుల ఖాతాల ద్వారానే ఫీజులు వసూలు చేసుకోవాలంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మొదటివిడత కౌన్సెలింగ్ పూర్తయిన వెంటనే జులై 31లోగా విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటే.. ఆగస్టు 15లోగా వారి ఖాతాల్లో ఫీజులు జమ చేస్తామంటూ ప్రభుత్వం హామీ ఇవ్వడంతో దీన్ని అమలు చేయాలంటూ ఆదేశాలిచ్చింది. ఈ మేరకు గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సవరించింది. ప్రభుత్వ హామీ నేపథ్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి విద్యార్థుల నుంచి ఫీజు వసూలుకు పట్టుపట్టకుండా కళాశాలలు అడ్మిషన్లు ఇవ్వాలని ఆదేశించింది. ఫీజు మొత్తాలను విద్యార్థులు కాలేజీకి చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది. 2, 3, 4 సంవత్సరాల విద్యార్థుల ఫీజుల చెల్లింపునకూ ప్రభుత్వం అంగీకరించగా.. వారంతా ఈ నెల 15లోగా పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని, 29లోగా వారి ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ నెల 13లోగా విద్యార్థుల వివరాలను సమర్పించాలని, అందిన వెంటనే ఏవైనా అభ్యంతరాలుంటే స్పష్టత తీసుకున్నాక 14 రోజుల్లో విద్యార్థుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి ప్రభుత్వం జారీచేసిన జీవోలను సవాల్ చేస్తూ పలు కాలేజీలు పిటిషన్లు దాఖలు చేశాయి. విద్యార్థుల నుంచే ఫీజు వసూలు చేసుకోవాలన్న మధ్యంతర ఉత్తర్వులను సవరించాలంటూ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. వీటన్నింటిపై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి గురువారం ఉదయం నుంచి సాయంత్రం దాకా సుదీర్ఘ విచారణ చేపట్టారు. వాదనల అనంతరం.. ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన జీవో ప్రకారమే విద్యార్థుల ఖాతాల ద్వారా ఫీజులు వసూలు చేసుకోవాలంటూ కాలేజీలకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థుల నుంచి ఫీజు వసూలు చేసుకోవాలంటూ గతంలోఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సవరిస్తూ విచారణను ఆగస్టు 20కి వాయిదా వేశారు.

# తెలుగు విశ్వవిద్యాలయం ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదల

నారాయణగూడ, న్యూస్‌టుడే: సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం 2026-27 విద్యా సంవత్సరం ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌ను గురువారం విడుదల చేసింది. ఈ నెల 23న హైదరాబాద్ నాంపల్లిలోని వర్సిటీ ప్రాంగణంలో ఉదయం 11-12 గంటల వరకు బీఎఫ్ఏ, ఎంపీఏ డ్యాన్స్, ఎంపీఏ ఫోక్ ఆర్ట్స్ కోర్సులకు, అదే రోజు మధ్యాహ్నం 2-3:30 గంటల వరకు ఎంఏ. కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం కోర్సుల్లో చేరేందుకు ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయం సెంట్రల్ అడ్మిషన్స్ కమిటీ డైరెక్టర్ డా.వనజాఉదయ్ తెలిపారు. బీఎఫ్ఏ, ఎంపీఏ డ్యాన్స్, ఎంపీఏ ఫోక్ ఆర్ట్స్ కోర్సుల అభ్యర్థులకు అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి ప్రాయోగిక పరీక్షలు కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బీఎఫ్ఏ అభ్యర్థులు డ్రాయింగ్ బోర్డు, పెన్సిళ్లను వెంట తీసుకురావాలని సూచించారు. హాల్ టికెట్లను జులై 16 నుంచి www.pstucet.org వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని అధికారులు సూచించారు.

# వచ్చే నెల 15లోపు ఫస్టియర్ ఫీజులు చెల్లిస్తాం

- ఈ నెలాఖరుకు ఇతర సంవత్సరాల విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్
- హైకోర్టుకు తెలియజేసిన ప్రభుత్వం

హైదరాబాద్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఫీజుల రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వానికి, ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలకు మధ్య నెలకొన్న వివాదం కొలిక్కి వచ్చింది. ఆగస్టు 15వ తేదీలోపు విద్యార్థుల ఫస్టియర్ ఫీజులు చెల్లిస్తామని, ఈ నెల చివరిలోగా ఇతర సంవత్సరాల విద్యార్థుల ఫీజులు చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో అడ్మిషన్లు యథావిధిగా కొనసాగించాలని కాలేజీలకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇంజనీరింగ్ 2వ, 3వ, 4వ సంవత్సరాల విద్యార్థుల వివరాలను వారం రోజుల్లో సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని పేర్కొంది. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఈ నెల 31లోగా ఫీజులు చెల్లించాలని, ఫస్టియర్ విద్యార్థులకు ఆగస్టు 15లోగా చెల్లించాలని స్పష్టం చేసింది. ఫీజుల జీవోలపై స్టేను ఆగస్టు 20 వరకు తాత్కాలికంగా ఎత్తేసింది. అప్పటివరకు విద్యార్థుల నుంచి ఫీజు వసూలు చేయవద్దని ప్రైవేటు కాలేజీలను ఆదేశించింది. విద్యార్థుల ఖాతాలో ఫీజులు జమ అయిన తర్వాతే వారి నుంచి ఫీజులు తీసుకోవాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఆగస్టు 20వ తేదీకి వాయిదా వేసింది.

## సుదీర్ఘ వాదనలు

ఫీజుల జీవోలను సవాల్ చేస్తూ 100కుపైగా ప్రైవేటు ఇంజనీరింగ్, డిగ్రీ, ఇతర కాలేజీలు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ జీవోలపై హైకోర్టు స్టే ఇవ్వడంతో ప్రభుత్వం వెకేట్ స్టే పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌లు అన్నింటిపై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ధర్మాసనం గురువారం దాదాపు ఐదు గంటలపాటు విచారణ కొనసాగించింది. ప్రైవేటు కాలేజీల తరఫున సీనియర్ న్యాయవాదులు ఎస్ శ్రీరామ్, ఎల్ రవిచందర్, అవినాశ్ దేశాయ్, తరణ్ జీ రెడ్డి, స్రింగారపు సాహిల్‌రెడ్డి తదితరులు వాదించారు. 'విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకోవచ్చని హైకోర్టు చెప్పిన తర్వాత.. ఆ ఉత్తర్వులను ధిక్కరించేలా ప్రత్యామ్నాయ జీవోలు తెచ్చారు. వాటిపై కూడా స్టే ఇవ్వడంతో ప్రస్తుతం వెకేట్ స్టే పిటిషన్ ద్వారా దిగివచ్చారు. ఇదంతా చేసిన ప్రభుత్వంపై నమ్మకం ఎలా ఉంటుంది. తొలిదశగా కనీం రూ.1500 కోట్లు విడుదల చేయలేరా? దాదాపు రూ.10 వేల కోట్లు పాత బకాయిలు ఉన్నాయి. కాలేజీలు ఎలా నడపాలి. జీతాలు కూడా ఇవ్వలేకపోతున్నాం. విద్యార్థులు కాలేజీల నుంచి వెళ్లిపోయారు. ఆ ఫీజులు ఎలా వసూలు చేసుకోవాలి?' అని ప్రశ్నించారు. ఆగస్టు 27 వరకు చివరి అడ్మిషన్లకు అవకాశం ఉందని, ఆగస్టు 15లోపు ప్రభుత్వం చెల్లిస్తే.. ఆ తర్వాత విద్యార్థులు కోర్సుల్లో చేరొచ్చని తెలిపారు.

## విద్యార్థులు ఇబ్బంది పడొద్దనే ఆ జీవోలు

రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది పమిడిఘంటం శ్రీ రఘురాం, ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది రాహుల్‌రెడ్డి వాదనలు వినిపించారు. 'రూ.10 వేల కోట్లు పాత బకాయిలు ఉన్నాయని ఎవరు నిర్ధారించారు? అది వెయ్యి కోట్లే కావొచ్చు. ప్రస్తుతం రూ.250 కోట్లు ఎస్క్రో ఖాతాలో ఉంచుతున్నాం. ఈ నిధులను విడుదల చేస్తున్నాం. మరో వెయ్యి కోట్లు ఇవ్వడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆగస్టు 15 నాటికి ఫస్టియర్ ఫీజులు, ఈనెల చివరలో ఇతర సంవత్సరాల విద్యార్థుల ఫీజులు ఇస్తాం. అడ్మిషన్ల సమయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు ఇబ్బందులు పడొద్దన్నది ప్రభుత్వం ఆందోళన. ఫీజు చెల్లిస్తేనే అడ్మిషన్ ఇస్తామని ప్రైవేటు కాలేజీలు చెబితే.. పేద విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిపోతుంది. ఈ మేరకు ఫీజుల జీవోలపై విధించిన మధ్యంతర స్టేను సడలించి విద్యార్థులకు ఉపశమనం కల్పించాలి' అని ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు.

# ప్రైవేటు వర్సిటీలకు సర్కారు షాక్

- వాటిపై ఆరోపణల పరిశీలనకు ఉన్నతస్థాయి నిపుణుల కమిటీ

హైదరాబాద్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రైవేటు యూనివర్సిటీలపై వస్తున్న ఆరోపణల పరిశీలనకు రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతస్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. దీనికి కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్‌ను చైర్మన్‌గా నియమించింది. ఉన్నత విద్యామండలి కార్యదర్శి మెంబర్ కన్వీనర్, జేఎన్‌టీయూ, పాలమూరు వర్సిటీల రిజిస్ట్రార్‌లు, ఉస్మానియా వర్సిటీ చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్, సాంకేతిక విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు సభ్యులుగా ఉన్న ఈ కమిటీ.. 20 రోజుల్లో తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది. ప్రైవేటు వర్సిటీలపై నివేదిక ఇవ్వాలని గత నెలలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 10 ప్రైవేటు యునివర్సిటీలు ఉండగా.. 2020లో 5, ఆ తర్వాత మరో 5 వర్సిటీలకు ప్రభుత్వం అనుమతించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 2018లో తెచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ యూనివర్సిటీల చట్టం-2018కి అనుగుణంగా ఈ వర్సిటీలు అనుమతులు పొందాయి. అయితే వీటిపై ప్రభుత్వ అజమాయిషీ, నియంత్రణ, పర్యవేక్షణ లేకపోవడంతో అవి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయన్న ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా వర్సిటీల్లో ఈ ఉన్నతస్థాయి నిపుణుల కమిటీ ప్రత్యక్ష తనిఖీలు చేపటి, వాటిని వివరణ కోరనుంది.

దిశ శుక్రవారం, జులై 10, 2026

# ఆగస్టు 15లోగా చెల్లిస్తాం..

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై హైకోర్టుకు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం
- తదుపరి విచారణ నేటికి వాయిదా




**దిశ, తెలంగాణ బ్యూరో:**

రాష్ట్రంలోని ఇంజినీరింగ్, తదితర వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులకు అందజేసే ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీలోపు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు వెల్లడించింది. కొత్తగా అడ్మిషన్లు పొందే వారితో పాటు ప్రస్తుతం 2, 3, 4వ సంవత్సరాల్లో చదువుతున్న విద్యార్థులకూ ఫీజులు చెల్లిస్తామని స్పష్టం చేసింది. మొత్తం బకాయిలు దాదాపు రూ.వెయ్యి కోట్ల వరకు ఉండొచ్చని అంచనా వేస్తున్నట్లు పేర్కొంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడం లేదని, విద్యార్థుల ఖాతాల్లో నేరుగా ఫీజులు జమ చేసేందుకు జారీ చేసిన జీవో 9ని సవాలు చేస్తూ పలు ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జువ్వాడి శ్రీదేవి బుధవారం విచారణ చేపట్టారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. తదుపరి విచారణను శుక్రవారానికి(ఇవాళ్టికి) వాయిదా వేశారు.

## జీవో 9పై స్టే ఎత్తివేయాలి..

విచారణ సందర్భంగా ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది శ్రీరఘురాం వాదనలు వినిపిస్తూ.. ఈ నెల 10 నుంచి ఇంజినీరింగ్ అడ్మిషన్లు ప్రారంభం కానున్నందున తక్షణ చర్యలు అవసరమన్నారు. గత విచారణలో జీవో 9లోని పలు నిబంధనలపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిందని, దీంతో కాలేజీలు విద్యార్థుల నుంచి నేరుగా ఫీజులు వసూలు చేసుకునే వెసులుబాటు లభించిందని తెలిపారు. స్టే వల్ల కొత్తగా చేరిన పేద విద్యార్థులు ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత విద్యాసంవత్సరపు తొలి విడత అడ్మిషన్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, విద్యార్థుల ఖాతాల్లో నిధులు జమ చేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్ట్యా జీవో 9పై స్టే ఎత్తివేసి, మధ్యంతర ఉత్తర్వులను సవరించాలని అభ్యర్థించారు. అప్పటి వరకు కాలేజీలు వేచి ఉండేలా ఆదేశాలివ్వాలని కోరారు.

## చాలాకాలంగా చెల్లించడం లేదు

అయితే, ప్రభుత్వ విజ్ఞప్తిని పిటిషనర్ల కాలేజీ యాజమాన్యాల తరఫు సీనియర్ న్యాయవాదులు వ్యతిరేకించారు. ప్రధాన పిటిషన్లలో ప్రభుత్వం ఇంతవరకు కౌంటర్ దాఖలు చేయకుండానే మధ్యంతర ఉత్తర్వులను సవరించాలని కోరడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. ఫీజు నిధులను విద్యార్థుల ఖాతాల్లో జమ చేసిన తర్వాత, వారంలోపు వారు కళాశాలలకు చెల్లించాలని ప్రభుత్వం నిబంధన చెబుతోందని.. ఒకవేళ విద్యార్థులు ఆ ఫీజు కట్టకపోతే, ఆ బాధ్యతను ఎవరు తీసుకుంటారో ప్రభుత్వం స్పష్టం చేయాలని నిలదీశారు. ప్రభుత్వం చాలా కాలంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడం లేదని ఆరోపించారు. 2023 నుంచి బకాయిలు పేరుకుపోతూ వస్తున్నాయని, ప్రస్తుతం వీటి విలువ దాదాపు రూ.10 వేల కోట్ల వరకు ఉందని కోర్టుకు తెలిపారు. ప్రస్తుత ఫీజుల చెల్లింపులకే సుమారు రూ.2,800 కోట్లు అవసరమవుతుండగా, ప్రభుత్వం బడ్జెట్‌లో కేవలం రూ.250 కోట్లు మాత్రమే కేటాయించిందని ఆక్షేపించారు. కొంత గడువు విధించి అయినా ఈ మొత్తం పాత బకాయిలను పూర్తిగా చెల్లించేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. ఇరుపక్షాల వాదనలు నమోదు చేసుకున్న న్యాయస్థానం విచారణను నేటికి వాయిదా వేసింది.

# ప్రవేశాల గడువు పెంపు

- 16 వరకు ఎంఈ, ఎంటెక్, ఎంఆర్క్ సర్టిఫికెట్ వెరిఫికేషన్



**దిశ, తెలంగాణ బ్యూరో:**

రాష్ట్రంలోని ఎంఈ, ఎంటెక్, ఎంఆర్క్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ గడువును ఈ నెల 16 వరకు పొడిగించినట్లు టీజీ సెట్స్ అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ ఐ.పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 16లోగా తమ సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి, రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థుల జాబితా ప్రదర్శనలో ఏవైనా సవరణలు ఉంటే ఈ-మెయిల్ ద్వారా తెలిపేందుకు ఈ నెల 18న అవకాశం కల్పించారు. ఈ నెల 19 నుంచి 21 వరకు వెబ్ ఆప్షన్ల నమోదు, 22న వెబ్ ఆప్షన్ల సవరణ ఉంటుందన్నారు. మొదటి విడత సీట్ల కేటాయింపు ఈ నెల 26న ఉంటుంది. సంబంధిత కాలేజీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్, రిపోర్టింగ్‌కు ఈ నెల 27 నుంచి 30 వరకు అవకాశం కల్పించారు. పూర్తి వివరాలకు tgcetsadmissions2026@gmail.com ద్వారా సంప్రదించవచ్చని కన్వీనర్ తెలిపారు.

నవతెలంగాణ
శుక్రవారం 10 జులై 2026

# ప్రభుత్వ హామీతో ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు మార్గం

## జీవో–9 మార్గదర్శకాలపై స్టే తాత్కాలిక ఎత్తివేత

## విచారణ ఈ నెల 20కి వాయిదా

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను నిర్దిష్ట గడువులోగా విడుదల చేస్తామంటూ హైకోర్టుకు హామీ ఇవ్వడంతో, ఫీజు వసూలు, రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన జీవో నంబర్–9లోని నాలుగు మార్గదర్శకాల అమలుపై గతంలో విధించిన స్టేను హైకోర్టు తాత్కాలికంగా ఎత్తేసింది. 2026–27 విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు తీసుకునే విద్యార్థుల నుంచి ఎలాంటి ఫీజులు వసూలు చేయకూడదని స్పష్టం చేసిన కోర్టు, ద్వితీయ, తృతీయ, నాలుగో సంవత్సరం విద్యార్థుల ఫీజులను జూలై 31లోగా, తొలి ఏడాది విద్యార్థుల ఫీజులను ఆగస్టు 15లోగా ప్రభుత్వం విడుదల చేయాలని ఆదేశించింది. ప్రభుత్వ హామీని నమోదు చేసిన జస్టిస్ జువ్వాడి శ్రీదేవి తదుపరి విచారణను ఈ నెల 20కి వాయిదా వేశారు. జూన్ 6న ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్–9ను వందకు పైగా ప్రయివేటు కాలేజీలు హైకోర్టులో సవాల్ చేశాయి. ఈ జీవో గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులకు విరుద్ధంగా ఉందని పేర్కొంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన కోర్టు, జీవో–9లోని నాలుగు పేరాల అమలుపై స్టే విధించింది. అయితే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఆ స్టేను ఎత్తేయాలని కోరుతూ ప్రభుత్వం వెకేట్ స్టే పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సుదీర్ఘ విచారణ జరిపిన హైకోర్టు ప్రభుత్వ హామీని పరిగణనలోకి తీసుకుని స్టేను తాత్కాలికంగా నిలిపివేసింది.

ద్వితీయ, తృతీయ, నాలుగో సంవత్సరం విద్యార్థుల వివరాలను వారం రోజుల్లో సంబంధిత వెబ్‌సైట్‌లో కాలేజీలు అప్‌లోడ్ చేయాలని కోర్టు ఆదేశించింది. అనంతరం ప్రభుత్వం నిధుల విడుదల ప్రక్రియ పూర్తి చేసి జూలై 31లోగా ఆయా విద్యార్థుల ఫీజులను




చెల్లించాలని స్పష్టం చేసింది. తొలి ఏడాది విద్యార్థుల ఫీజుల తొలి విడతను ఆగస్టు 15లోగా విడుదల చేయాలని పేర్కొంది. ఆ గడువు ముగిసిన తర్వాత కూడా ప్రభుత్వం చెల్లింపులు చేయకపోతే మాత్రమే కాలేజీలు విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకునే అవకాశం ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది. అడ్మిషన్ల ప్రక్రియ ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగించాలని కూడా ఆదేశించింది.

ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది శ్రీరఘురామ్, ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది రాహుల్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, రూ.250 కోట్ల విడుదల కేవలం కొత్త అడ్మిషన్లకే కాకుండా అన్ని సంవత్సరాల విద్యార్థుల ఫీజుల చెల్లింపు ప్రక్రియలో భాగమని తెలిపారు. తొలి విడత నిధులను విడుదల చేస్తున్నామని, మిగిలిన మొత్తాన్ని ఆగస్టు 15లోగా విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. అడ్మిషన్ల సమయంలో విద్యార్థులపై ఫీజుల భారం పడకుండా చూడడమే ప్రభుత్వ ఉద్దేశమని, ఫీజులు చెల్లించకపోతే అడ్మిషన్లు నిరాకరించడం వల్ల పేద విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని వాదించారు. ఇతర సంవత్సరాల విద్యార్థుల ఫీజుల చెల్లింపులు కూడా ఈ నెలాఖరులోగా పూర్తి చేస్తామని కోర్టుకు వివరించారు. కాలేజీల తరఫున సీనియర్ న్యాయవాదులు శ్రీరామ్, అవినాశ్ దేశాయ్, రవిచందర్ వాదిస్తూ, గత కొన్నేండ్లుగా వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, 2020 నుంచి చెల్లించాల్సిన బకాయిలు ఇప్పటికీ విడుదల కాలేదని తెలిపారు. చదువు పూర్తిచేసి వెళ్లిపోయిన విద్యార్థుల నుంచి కాలేజీలు ఫీజులు ఎలా వసూలు చేయగలవని ప్రశ్నించారు. ప్రభుత్వం వరుసగా జీవో–7, జీవో–8, జీవో–9లను తీసుకొస్తూ కాలం గడుపుతోందని, దీని వల్ల కాలేజీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. స్టేను ఎత్తివేస్తే కనీసం ఆగస్టు 19 వరకు ప్రభుత్వం చెల్లింపులకు గడువు ఇచ్చి, ఆ తర్వాత కూడా చెల్లించకపోతే ఆగస్టు 20 నుంచి విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకునేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోర్టును కోరారు.

**చెరువు ఆక్రమణలపై హైకోర్టు ఆదేశాలు**

హైదరాబాద్‌లోని సల్కం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో బారిస్టర్ ఫాతిమా ఓవైసీ ఎడ్యుకేషనల్ క్యాంపస్ నిర్మాణాలపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చెరువు పరిధిలో నిర్మాణాలు ఎలా చేపట్టారని ప్రశ్నించింది. హైడ్రా, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, లేక్ ప్రొటెక్షన్ కమిటీ, పాఠశాల విద్యాశాఖ అధికారులు నాలుగు వారాల్లో కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది. సల్కం చెరువును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని న్యాయవాది విజయ్‌గోపాల్ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యంపై జస్టిస్ ఎన్.వి. శ్రవణ్‌కుమార్ విచారణ జరిపారు. ఇప్పటికే నోటీసులు జారీ చేసి 90 రోజులు దాటినా అధికారులు స్పందించకపోవడాన్ని కోర్టు తప్పుబట్టింది. చెరువుల పరిరక్షణ రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన అంశమని, అలాంటి అంశాన్ని ఎవరైనా ప్రశ్నించే హక్కు ఉందని స్పష్టం చేసింది. పిటిషనర్‌ను సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారన్న అంశాన్ని కోర్టు దృష్టికి తీసుకురాగా, అవసరమైతే ఆయనకు భద్రత కల్పించాల్సిన బాధ్యత

ప్రభాత వెలుగు
గురువారం | హైదరాబాద్
09.07.2026
www.v6velugu.com

### ఫీజు రీయింబర్స్‌మెంట్

# ఆర్డర్‌ను సవరించండి

- ఇంజనీరింగ్ అడ్మిషన్ల నేపథ్యంలో హైకోర్టును కోరిన రాష్ట్ర ప్రభుత్వం
- ప్రభుత్వ పిటిషన్‌పై నేడు విచారణ

**హైదరాబాద్, వెలుగు:** విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి గతంలో జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును కోరింది. ఇంజినీరింగ్ కళాశాలల్లో ఈ నెల 10 నుంచి అడ్మిషన్లు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రస్తుతం అమల్లో ఉన్న మధ్యంతర ఉత్తర్వులను సవరించాలంది. ఈ ఉత్తర్వుల కారణంగా పేద, మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉండటంతో పాటు, ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రభుత్వ జీవోలను సవాలు చేస్తూ పలు ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు హైకోర్టులో సవాలు చేశాయి. ఆ పిటిషన్లపై హైకోర్టు గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సవరించాలని ప్రభుత్వం తాజాగా మరో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరుపుతామని న్యాయమూర్తి జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ప్రకటించారు. విచారణ సందర్భంగా కళాశాలల తరపు సీనియర్ న్యాయవాదులు ప్రభుత్వ విజ్ఞప్తిని తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రధాన పిటిషన్లలో ఇప్పటికీ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులను సవరించాలని కోరడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఉన్న ఉత్తర్వులను అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోర్టును కోరారు. ప్రభుత్వం విద్యార్థుల ఖాతాల్లో నిధులు జమ చేసిన తర్వాత వారంలోపు కళాశాలలకు చెల్లించాలని సూచిస్తున్నప్పటికీ, విద్యార్థులు చెల్లించకపోతే ఆ బాధ్యత ఎవరు తీసుకుంటారో ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు. ఫీజుల చెల్లింపులకు సుమారు రూ.2,800 కోట్లు అవసరమవుతుండగా, ప్రభుత్వం కేవలం రూ.250 కోట్లు మాత్రమే కేటాయించిందని, పాత బకాయిల చెల్లింపుపై కూడా స్పష్టత లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది రఘురాం వాదనలు వినిపించారు. అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్నందున తక్షణ చర్యలు అవసరమన్నారు. ప్రభుత్వం విద్యార్థుల ఖాతాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు జమ చేసేందుకు సిద్ధంగా ఉందని, అప్పటి వరకు కళాశాలలు వేచి ఉండాలని కోరారు. ప్రస్తుత విద్యాసంవత్సరపు తొలి విడత అడ్మిషన్లకు అవసరమైన నిధులను విడుదల చేస్తామని కూడా కోర్టుకు తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.



## విద్యార్థుల ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్ తప్పనిసరి

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థుల ఆధార్ మ్యాండేటరీ బయోమెట్రిక్ అప్‌డేట్ ప్రక్రియను వేగవంతం చేయాలని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఆదేశించారు. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లు, ఇంటర్మీడియెట్ కాలేజీలు సహకరించాలని స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, యూఐడీఏఐ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఆధార్ అప్‌డేట్ చేస్తున్న ఆపరేటర్లను కొన్ని ప్రైవేటు స్కూళ్లు, ఇంటర్ కాలేజీలు లోపలికి అనుమతించడం లేదని విద్యాశాఖ దృష్టికి వచ్చింది. దీనిపై డైరెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆధార్ రికార్డులను సక్రమంగా నిర్వహించడానికి, విద్యార్థులకు అందాల్సిన వివిధ సేవలకు బయోమెట్రిక్ అప్‌డేట్ ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.

### దేశంలో అత్యధిక కాలేజీలు ఉన్న

# టాప్ 10 జిల్లాల్లో తెలంగాణ

- రాష్ట్రం నుంచి హైదరాబాద్, రంగారెడ్డికి చోటు

**న్యూఢిల్లీ, వెలుగు:** దేశంలోనే అత్యధిక సంఖ్యలో కాలేజీలు కలిగిన తొలి పది రాష్ట్రాల జాబితాలో తెలంగాణ చోటు దక్కించుకుంది. ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్(ఏఐఎస్‌హెచ్ఈ) 2023-24 రిపోర్ట్ ప్రకారం... రాష్ట్రంలో మొత్తం 2,160 కళాశాలలు ఉన్నట్లు తెలింది. ఈ మేరకు బుధవారం ఏఐఎస్ హెచ్ఈ మొత్తం 358 పేజీలతో 2022-23 రిపోర్ట్‌ను విడుదల చేసింది. రాష్ట్రంలో 18 నుంచి 24 ఏండ్ల మధ్య ప్రతి లక్ష మంది అర్హులైన జనాభాకు 56 కాలేజీలు ఉన్నట్లు సంస్థ వెల్లడించింది. జాతీయ సగటు 32 శాతం కంటే చాలా ఎక్కువని వెల్లడించింది. ముఖ్యంగా హైదరాబాద్(465 కాలేజీలు), రంగారెడ్డి(338 కాలేజీలు) ఉన్నట్లు సర్వే వెల్లడించింది. కాగా... తెలంగాణలో 84,568 మంది ఉపాధ్యాయలతో రాష్ట్రం 8వ స్థానంలో ఉంది. వీరిలో 9,596 మంది ఎస్సీ, 2,996 ఎస్టీ, 35,066 మంది ఓబీసీలు ఉన్నట్లు రిపోర్టు వెల్లడించింది. ప్రతి ఒక్క లక్ష మంది అర్హులైన విద్యార్థులకు అత్యధిక కాలేజీల జాబితాలో తెలంగాణ (56 కాలేజీలు) సెకండ్ ప్లేస్ లో, ఏపీ(51) మూడో స్థానంలో నిలిచాయి. కాగా, 108354 మందితో అత్యధికంగా టీచర్లు ఉన్న రాష్ట్రాల్లో ఏపీ ఐదో స్థానంలో నిలిచింది. ఎస్సీ వర్గానికి చెందిన 16,578 మంది, ఎస్టీ వర్గానికి చెందిన 1,907 మంది, ఓబీసీకి చెందిన 39,723 మంది ఉపాధ్యాయులు ఏపీలో ఉన్నారు. అయితే ఏపీలోని కాలేజీ స్టూడెంట్స్ ఎనరోల్‌మెంట్ సగటు 517 కాగా, తెలంగాణలో 618గా సర్వే లో వెల్లడైంది.



ప్రభాత
వెలుగు
గురువారం | హైదరాబాద్
09.07.2026
www.v6velugu.com

# మల్టీ యూనివర్సిటీ క్యాంపస్ పెట్టండి

## కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్‌ను కోరిన సీఎం రేవంత్ రెడ్డి

- కెనడా పెట్టుబడులకు తెలంగాణ కేరాఫ్‌గా మారిందని వ్యాఖ్య
- డిసెంబర్‌లో జరిగే గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమిట్‌కు రావాలని క్రిస్‌కు ఆహ్వానం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల్లో భాగస్వామ్యానికి కెనడా సుముఖత
- సీఎం రేవంత్ రెడ్డి బృందాన్ని కెనడాకు ఆహ్వానించిన హైకమిషనర్

**హైదరాబాద్, వెలుగు:** కెనడా యూనివర్సిటీలతో హైదరాబాద్‌లో మల్టీ యూనివర్సిటీ క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. బుధవారం కెనడా హైకమిషనర్ ఇండియా క్రిస్ కూటర్‌తో ఎంసీహెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో మర్యాదపూర్వకంగా భేటీ అయిన సందర్భంగా సీఎం ఈ ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. ఇరు దేశాల మధ్య వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక బంధాన్ని మరింత బలోపేతం చేయడంపై ఈ సమావేశంలో చర్చించారు. తెలంగాణలో ఐటీ, లైఫ్ సైన్సెస్, రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో సాధించిన పురోగతిని వివరించిన సీఎం, కెనడా కంపెనీలు, పెట్టుబడిదారులను ఈ ఏడాది డిసెంబర్‌లో నిర్వహించనున్న 'తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమిట్'కు ఆహ్వానించారు. తెలంగాణను ప్రపంచ స్థాయి 'నాలెడ్జ్ హబ్'గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని సీఎం తెలిపారు. ప్రపంచంలోని ప్రముఖ యూనివర్సిటీలు హైదరాబాద్‌లో క్యాంపస్‌ల ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నాయని, అందుకే కెనడాకు చెందిన టాప్ వర్సిటీలు సైతం ఇక్కడ మల్టీయూనివర్సిటీ క్యాంపస్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న ప్రతిభావంతులైన యువత, పారిశ్రామికాభివృద్ధి, ఉద్యోగాల కల్పనలో తెలంగాణ అనుసరిస్తున్న విధానాలు ఆదర్శప్రాయమని హైకమిషనర్ ఈ సందర్భంగా ప్రశంసించారు.

**మౌలిక వసతుల ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం..**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు, హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ, ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీ వంటి మెగా మౌలిక వసతుల ప్రాజెక్టులపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. మూసీ నదీ తీరాన్ని అభివృద్ధి చేసి సరికొత్త ఆర్థిక వ్యవస్థను నిర్మించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని



సీఎం రేవంత్ వివరించారు. ఈ ప్రాజెక్టులతో పాటు హరిత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి, సౌర విద్యుత్ విస్తరణకు కెనడా సహకారం అందించాలని ఆయన కోరారు. ప్రభుత్వ చొరవను అభినందించిన హైకమిషనర్, ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో భాగస్వామ్యానికి ఉన్న అవకాశాలపై సానుకూలంగా స్పందించారు.

**తెలంగాణపై కెనడా కంపెనీల నమ్మకం..**

ఇటీవల కాలంలో కెనడాకు చెందిన ప్రముఖ అంతర్జాతీయ సంస్థలు తెలంగాణను తమ పెట్టుబడుల కేంద్రంగా ఎంచుకోవడంపై క్రిస్ కూటర్ సంతోషం వ్యక్తం చేశారు. ఫిరాన్ టెక్నాలజీ గ్రూప్ హైదరాబాద్‌లో తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించడం, సీఐబీసీ తన గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్‌ను ఇక్కడే ప్రారంభించడం తెలంగాణపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే, ప్రముఖ క్యాపిటల్ సంస్థ సీపీపీ ఇన్వెస్ట్‌మెంట్స్.. హైదరాబాద్‌కు చెందిన కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకొని సుమారు ఒక బిలియన్ కెనడియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడం రాష్ట్ర పెట్టుబడి సామర్థ్యాన్ని మరింత పెంచిందని కొనియాడారు.

**సీఎంకు కెనడా ఆహ్వానం..**

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కెనడా ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహకారం ఉంటుందని హైకమిషనర్ క్రిస్ కూటర్ హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర అధికారిక ప్రతినిధి బృందాన్ని కెనడా పర్యటనకు రావాల్సిందిగా ఆహ్వానించారు. రాబోయే నెలల్లో కెనడాకు చెందిన ఉన్నత స్థాయి వాణిజ్య ప్రతినిధి బృందం తెలంగాణలో పర్యటించి.. ఇంధన, పట్టణాభివృద్ధి, రక్షణ, ఏరోస్పేస్ తదితర రంగాల్లో కొత్త పెట్టుబడులు, భాగస్వామ్యాలపై క్షేత్రస్థాయి చర్చలు జరుపుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు, ఎక్స్‌అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ బి.అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ శశాంక, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

కుప్తంగా...

# రేపు ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపు



సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ తొలి విడత సీట్లను ఈ నెల 10వ తేదీన కేటాయిస్తారు. అధికారులు ఇందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 4వ తేదీన సీట్ల కేటాయింపు మాక్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆ తర్వాత విద్యార్థులు భారీగా ఆప్షన్లు మార్చుకున్నారు. ఈ అవకాశం మంగళవారం రాత్రితో ముగిసింది. కౌన్సెలింగ్‌కు రాష్ట్రవ్యాప్తంగా 89, 785 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరిలో 88, 053 మంది ఆప్షన్లు ఇచ్చారు. ఒక్కొక్కరు కాలేజీలు, బ్రాంచ్‌ల వారీగా లెక్కకు మించిన సంఖ్యలో ఆప్షన్లు ఇచ్చారు. మొత్తంగా 55, 14, 891 ఆప్షన్లు అందాయి. 175 కాలేజీల్లో 88, 053 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా 79, 313 సీట్లను మాక్ కౌన్సెలింగ్ ద్వారా కేటాయించారు. విద్యార్థులు ఈసారి కూడా కంప్యూటర్ సైన్స్ కోర్సులకే ప్రాధాన్యమిచ్చారు. తొలి దశ సీట్ల కేటాయింపు తర్వాత వారం రోజుల్లో రెండో దశ కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభిస్తారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఉన్నత విద్యాసంస్థల జోరు

- **ఏపీలో 2,587, తెలంగాణలో 2,160 కళాశాలలు**
- **ఏఐఎస్‌హెచ్‌ఈ 2023-24 నివేదిక**

న్యూఢిల్లీ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): దేశంలో ఉన్నత విద్యా రంగంపై కేంద్రం బుధవారం విడుదల చేసిన 'ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఏఐఎస్‌హెచ్‌ఈ) 2023-24' నివేదికలో రెండు తెలుగు రాష్ట్రాలు తమదైన ముద్ర వేశాయి. కళాశాలల సాంద్రత, విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్, అధ్యాపకుల సంఖ్యలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ జాతీయ సగటు కంటే మెరుగైన ప్రదర్శన కనబరిచాయి. ఉన్నత విద్యకు అర్హులైన 18-23 ఏళ్ల వయస్సు గల ప్రతి లక్ష మంది విద్యార్థులకు అందుబాటులో ఉన్న కళాశాలల సంఖ్యను పరిగణనలోకి తీసుకుంటే తెలుగు రాష్ట్రాలు టాప్ 10 రాష్ట్రాల జాబితాలో చోటు దక్కించుకున్నాయి. ఈ జాబితాలో తెలంగాణ (56 కళాశాలలు) రెండో స్థానంలో నిలవగా, ఆంధ్రప్రదేశ్ (51 కళాశాలలు) మూడో స్థానంలో ఉంది. ఇది జాతీయ సగటు (32) కంటే గణనీయంగా ఎక్కువగా ఉండటం విశేషం. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 2,587 ఉన్నత విద్య కళాశాలలు ఉండగా, దేశంలో అత్యధిక కళాశాలలు కలిగిన టాప్ 10 రాష్ట్రాల జాబితాలో ఏడో స్థానంలో నిలిచింది. తెలంగాణ 2,160 కళాశాలలతో 9వ స్థానంలో నిలిచింది. దేశంలోనే అత్యధిక కళాశాలలు ఉన్న టాప్ 10 జిల్లాల జాబితాలో హైదరాబాద్ నాలుగో స్థానం (465 కళాశాలలు), రంగారెడ్డి తొమ్మిదో స్థానం (338 కళాశాలలు) దక్కించుకున్నాయి. కాగా, 2022-23 నివేదిక ప్రకారం హైదరాబాద్‌లో 485, రంగారెడ్డిలో 354 కళాశాలలు ఉండగా తాజాగా ఆయా జిల్లాల్లో కళాశాలల సంఖ్య తగ్గడం గమనార్హం. విద్యార్థుల ఎన్‌రోల్‌మెంటు విషయానికి వస్తే ఏపీలో సగటు 517గా ఉండగా, తెలంగాణలో 618గా నమోదైంది. ఏపీలో అబ్బాయిల కంటే అమ్మాయిల ఎన్‌రోల్‌మెంట్ తక్కువగా ఉంది. ఏపీలో 9.3 లక్షల మంది అబ్బాయిలు, 8.8 లక్షల మంది అమ్మాయిలు చేరారు. అబ్బాయిల కంటే అమ్మాయిల ఎన్‌రోల్‌మెంట్ ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ మూడో స్థానంలో నిలిచింది. అబ్బాయిలు 8.7 లక్షల మంది, అమ్మాయిలు 9.1 లక్షల మంది చేరారు. అత్యధికంగా ఉపాధ్యాయులు ఉన్న రాష్ట్రాల్లో ఏపీ 1,08,354 మందితో ఐదో స్థానంలో ఉంది.

### పీజీఐలో మెరుగైన తెలంగాణ స్థానం

కేంద్రం విడుదల చేసిన పనితీరు ఆధారిత గ్రేడింగ్ సూచీ(పీజీఐ)లో తెలంగాణ మెరుగైన స్థానాన్ని సాధించిందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. తెలంగాణ స్కోరు 2024-25లో 552.5గా ఉండగా 2025-26లో 599.7కు చేరిందని, ఫలితంగా అంతకు ముందు 28 స్థానంలో ఉన్న రాష్ట్రం 10 స్థానాలు అధిగమించి 18వ స్థానానికి చేరుకుందని తెలిపింది. విద్యా రంగంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపుతున్న ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్రం మెరుగైన స్థానం సాధించిందని తెలిపింది.

# 'ఫీజు' జీవోలపై స్టే ఎత్తివేయండి

- **పాత బకాయిలకు, డీబీటీ స్కీంకు సంబంధం లేదు**
- **హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్**

హైదరాబాద్, జూలై 8(ఆంధ్రజ్యోతి): కొత్తగా అమలు చేయతలపెట్టిన 'నేరుగా విద్యార్థుల ఖాతాల్లో ఫీజుల జమ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్-డీబీటీ) పథకం' జీవోలపై స్టే ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో వెకేట్ స్టే పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది పీఎస్ రఘురాం, ప్రభుత్వ న్యాయవాది రాహుల్ రెడ్డి వాదనలు వినిపిస్తూ పాత బకాయిలకు, డీబీటీ పథకానికి సంబంధం లేదని తెలిపారు. పాత బకాయిలతో కొత్త పథకానికి ముడిపెట్టి పిటిషనర్లు అయిన ప్రైవేటు కాలేజీలు అయోమయానికి గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. పాత బకాయిలపై సమాధానం ఇవ్వడానికి, హైకోర్టు ఉత్తర్వులు పాటించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. సీట్ల కేటాయింపు ప్రక్రియ ఈ నెల 10నుంచి ప్రారంభం కానుందని, ఈ దశలో ఫీజు కట్టందే సీట్లు ఇవ్వబోమని ప్రైవేటు కాలేజీలు పేర్కొనడం సబబు కాదన్నారు. నేరుగా విద్యార్థుల ఖాతాలో జమ పథకం దేశవ్యాప్తంగా అమలవుతోందని, ఆ పథకం అమలు కాకపోతే కేంద్రం జమ చేసే 60% నిధులు రావని తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. బకాయిల వివాదాన్ని పరిష్కరించడానికి ప్రభుత్వం ఎంతో కొంతైనా నిధులు ఇవ్వాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించింది. దీనికి ప్రభుత్వ న్యాయవాదులు సమాధానం ఇస్తూ కొన్ని నిధుల విడుదలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ వివరణను అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని ధర్మాసనం సూచిస్తూ విచారణను గురువారానికి వాయిదా వేసింది.

# డిగ్రీ 30 వేలు.. ఇంటర్ 20 వేలు

- **నకిలీ సర్టిఫికెట్లు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్**

హైదరాబాద్ సిటీ/చార్మినార్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): నకిలీ విద్యా ధ్రువీకరణ పత్రాలు తయారు చేసి విక్రయిస్తున్న కేటుగాడిని హైదరాబాద్ మీర్‌చౌక్ పోలీసులు అరెస్ట్ చేశారు. డిగ్రీ సర్టిఫికెట్‌ను రూ. 30 వేలకు, ఇంటర్ సర్టిఫికెట్‌ను రూ. 20 వేలకు నిరుద్యోగులకు, విదేశాలకు వెళ్లే వారికి అమ్ముతున్నట్లు గుర్తించారు. నిందితుడి వద్ద నుంచి వివిధ యూనివర్సిటీలకు చెందిన 15 నకిలీ సర్టిఫికెట్లు స్వాధీనం చేసుకున్నారు. చాంద్రాయణగుట్టకు చెందిన అబ్దుల్ రషీద్‌ఖాన్ (38) సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఈ దందాకు తెరలేపాడు. విద్యార్హత ఎక్కువగా ఉంటే మంచి ఉద్యోగం, ఆదాయం వస్తుందని నమ్మిస్తూ.. నకిలీ ధ్రువపత్రాలను విక్రయించేవాడు. రషీద్‌ఖాన్ దందాపై పక్కా సమాచారంతో నిఘా పెట్టిన మీర్‌చౌక్ పోలీసులు.. ఏతేబార్ చౌక్ ప్రాంతంలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న సర్టిఫికెట్లలో డిగ్రీ, బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీతో పాటు పది, ఇంటర్ బోర్డు సర్టిఫికెట్లు ఉన్నాయని డీసీపీ కారే కిరణ్ ప్రభాకర్ వెల్లడించారు. దందాలో ఇతడికి సహకరించిన మరో ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారని, త్వరలో వారిని కూడా అరెస్ట్ చేస్తామని తెలిపారు. 'నిందితుడు ఎంతమందికి నకిలీసర్టిఫికెట్లు విక్రయించాడు?' అనే కోణంలో లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈనాడు

గురువారం జులై 9, 2026

# ఓయూలో పీహెచ్‌డీ కేటగిరి-2 ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ ప్రవేశాల కేటగిరి-1 కింద తాత్కాలికంగా ఎంపికైన అభ్యర్థుల జాబితాతో పాటు కేటగిరీ-2 ప్రవేశాల నోటిఫికేషన్, కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (సీఏఎస్)-2026 నోటిఫికేషన్‌ను ఉపకులపతి ఆచార్య కుమార్ బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటగిరి-1 కింద తాత్కాలికంగా ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 15లోగా సంబంధిత ఫ్యాకల్టీ డీన్ కార్యాలయంలో విద్యార్హతల ధ్రువపత్రాల పరిశీలన, ప్రవేశాల ప్రక్రియకు సంబంధించి లాంఛనాలను పూర్తి చేయాలని సూచించారు. పీహెచ్‌డీ కేటగిరి-2 ప్రవేశాలకు సంబంధించిన షెడ్యూల్, మార్గదర్శకాలు, ఇతర వివరాలను ఈ నెల 16న విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రవేశాలకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు తాజా సమాచారం కోసం ఓయూ అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, గురువారం 9 జూలై 2026

# సాఫీగా 'సీపీగెట్' ప్రారంభం

## రోజుకు మూడు విడతల్లో పరీక్ష

హనుమకొండ చౌరస్తా, జూలై 8: రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పీజీ కోర్సుల ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న సీపీగెట్-2026 ఆన్‌లైన్ (కంప్యూటర్ ఆధారిత) ప్రవేశ పరీక్షలు సాఫీగా ప్రారంభమైనట్టు కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్, సీపీగెట్-2026 చైర్మన్ ఆచార్య కే ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 8 నుంచి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా మూడు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. మొదటి రోజు (జూలై 8) నిర్వహించిన పరీక్షల ప్రశ్న పత్రాల సెట్‌ను వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని సీపీగెట్-2026 కార్యాలయం నుంచి ఉదయం ఎంపిక చేశారు. రోజూ పరీక్షలు మూడు విడుతల్లో నిర్వహించనున్నామని, ఉదయం 9.30 నుంచి 11 వరకు, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2.30 వరకు, సాయంత్రం 4.30 నుంచి 6 వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న వీసీ ప్రతాప్‌రెడ్డి

దిశ
బుధవారం, జులై 08, 2026

# 10 నుంచి వెబ్ ఆప్షన్లు..

- దోస్త్ ఇంట్రా కాలేజ్ ఫేజ్ షెడ్యూల్ విడుదల

**దిశ, తెలంగాణ బ్యూరో:** డిగ్రీ కాలేజీల్లో చేరిన విద్యార్థులు తమ కోర్సులను మార్చుకునేందుకు వీలుగా తెలంగాణ ఉన్నత విద్యామండలి(టీజీసీహెచ్ఈ) దోస్త్ ఇంట్రా కాలేజ్ ఫేజ్ షెడ్యూల్‌ను మంగళవారం విడుదల చేసింది. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా ఈ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఉన్నత విద్యామండలి చైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, కళాశాల విద్య కమిషనర్ ఎ.శ్రీదేవసేన ఒక ప్రకటనలో తెలిపారు. ఇంట్రా కాలేజ్ ఫేజ్ షెడ్యూల్‌కు సంబంధించి వెబ్ ఆప్షన్లు ఈ నెల 10 నుంచి 13 వరకు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. 14న సీట్ల కేటాయింపు ఉంటుంది. సంబంధిత కోర్సుల్లో సీట్లు ఖాళీగా ఉంటేనే, మెరిట్, రిజర్వేషన్ల ఆధారంగా ఇంట్రా కాలేజ్ సీట్ల కేటాయింపు జరుగుతుంది. ఒకవేళ ఇంట్రా-కాలేజ్ ఫేజ్‌లో కొత్తగా సీటు అలాట్ కాకపోతే, విద్యార్థికి గతంలో వచ్చిన పాత సీటు అలాగే ఉంటుంది.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, బుధవారం 8 జూలై 2026

# 'దోస్త్' ఇంట్రా కాలేజీ స్లైడింగ్ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, జూలై 7 (నమస్తే తెలంగాణ): డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ఇంట్రా కాలేజీ స్లైడింగ్ షెడ్యూల్‌ను విడుదల చేసినట్టు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి తెలిపారు. ఈనెల 10 నుంచి 13వరకు ఇంట్రా కాలేజీ వెబ్ ఆప్షన్లు ఎంచుకోవచ్చని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 14న సీట్లను కేటాయిస్తామని తెలిపారు. ఒక కాలేజీలో సీటు పొందిన విద్యార్థి, అదే కాలేజీలో మరో బ్రాంచీలో ఆప్షన్లు ఎంచుకోవచ్చని తెలిపారు.

## బీ క్యాటగిరీ సీట్లను భర్తీ చేయాలి : ఎస్ఎఫ్ఐ

హైదరాబాద్, జూలై 7 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లో బీ క్యాటగిరీ(మేనేజ్‌మెంట్ కోటా) సీట్లను ఆన్‌లైన్ ద్వారా భర్తీని చేయాలని, ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో బీబీఏ రెండో సెమిస్టర్ పరీక్షల టైమ్ టేబుల్‌ను విద్యార్థులకు తగిన ప్రిపరేషన్ సమయం కల్పించేలా సవరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం ఎస్ఎఫ్ఐ లీడర్లు విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బీ బాలకిష్టారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లోని మేనేజ్‌మెంట్ కోటా సీట్ల భర్తీలో భారీ అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బీ కేటగిరీ సీట్ల వివరాలు, సంఖ్య, దరఖాస్తు ప్రక్రియ, ఎంపిక విధానం తదితర సమాచారం ప్రజలకు అందుబాటులో ఉంచడంలేదని పేర్కొన్నారు. విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 15 వరకు గడువు ఉన్నప్పటికీ, అనేక కాలేజీలు ఇప్పటికే బీ కేటగిరీ సీట్లను విక్రయించినట్లు ఫిర్యాదులు వస్తున్నట్టు తెలిపారు.

## థియరీ తక్కువ.. ప్రాక్టికల్స్ ఎక్కువ

### జర్మనీ విద్యావిధానంపై అధ్యయనం

హైదరాబాద్, జూలై 7 (నమస్తే తెలంగాణ): 'థియరీ తక్కువ.. ప్రాక్టికల్స్ ఎక్కువ' ఇది జర్మనీ విద్యావిధానం ప్రత్యేకత. ఆ దేశంలో మనలా పుస్తకాలతో నిరంతరం కుస్తీపట్టడం ఉండదు. సంబంధిత రంగంలో ఇంటర్న్‌షిప్ తప్పనిసరిగా చేస్తూ.. ఇండస్ట్రీలో పనిచేయాల్సిందే. ఇలాంటి ప్రత్యేకతలు గల జర్మనీ విద్యా విధానంపై ఇటీవల విద్యాశాఖ అధ్యయనం చేయించింది. 35 మందితో కూడిన బృందాన్ని జర్మనీకి పంపించింది. ఈ బృందం జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాల్లో జూన్ 28 నుంచి ఈనెల 6 వరకు పర్యటించింది. ఈ సందర్భంగా యూనివర్సిటీలను సందర్శించి అధ్యయనం చేసింది. సోమవారం స్వదేశానికి చేరుకున్న ఈ బృందం నివేదికను రూపొందించే పనిలో నిమగ్నం అయింది.

మన తెలంగాణ
బుధవారం 8, జులై 2026

# 10 నుంచి దోస్త్ ఇంట్రా కాలేజ్ కౌన్సెలింగ్

మనతెలంగాణ/హైదరాబాద్ : డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలు విద్యార్థులు తమ కోర్సులను మార్చుకునేందుకు వీలుగాదోస్త్ ఇంట్రా కాలేజ్ ఫేజ్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి చైర్మన్, దోస్త్ కన్వీనర్ వి.బాలకిష్టారెడ్డి విడుదల చేశారు. అదే కాలేజీలో కోర్సును మార్చుకోవాలనుకునే విద్యార్థులు ఈనెల 10 నుంచి 13 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఈ నెల 14న సీట్లు కేటాయించనున్నారు. సంబంధిత కోర్సుల్లో సీట్లు ఖాళీగా ఉంటేనే.. మెరిట్, రిజర్వేషన్ల ఆధారంగా ఇంట్రా కాలేజ్ సీట్ల కేటాయింపు జరుగుతుంది.

ఒకవేళ ఇంట్రా కాలేజ్ కౌన్సెలింగ్‌లో కొత్తగా సీటు కేటాయింపు జరగకపోతే, విద్యార్థికి గతంలో కేటాయించిన పాత సీటు అలాగే ఉంటుంది.

ప్రభాత
వెలుగు
బుధవారం | హైదరాబాద్
08.07.2026
www.v6velugu.com



## బీటెక్ మేనేజ్‌మెంట్ సీట్లు ఆన్‌లైన్‌లోనే భర్తీ చేయాలి

### టీజీసీహెచ్ఈ చైర్మన్‌కు ఎస్ఎఫ్ఐ వినతి

**హైదరాబాద్, వెలుగు:** ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లో బీటెక్ మేనేజ్‌మెంట్ కోటా సీట్లను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. మేనేజ్‌మెంట్ కోటా పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని కోరింది. ఈ మేరకు మంగళవారం టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డిని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు ఆధ్వర్యంలోని బృందం కలిసి వినతిపత్రం ఇచ్చింది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. కొన్ని ప్రైవేట్ కాలేజీలు అర్హులైన విద్యార్థులకు సీట్లు ఇవ్వకుండా మేనేజ్‌మెంట్ కోటా పేరుతో రూ.8 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. సీట్ల భర్తీలో పారదర్శకత కోసం అన్ని కాలేజీల బీకేటగిరీ సీట్లను ఒకే ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా భర్తీ చేయాలని కోరారు. అలాగే మెరిట్ జాబితాను అందరికీ అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఇక ఉస్మానియా యూనివర్సిటీ బీబీఏ రెండో సెమిస్టర్ పరీక్షల టైమ్‌టేబుల్‌ను మార్చాలని కూడా ఎస్ఎఫ్ఐ విజ్ఞప్తి చేసింది. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నేతలు లెనిన్ గువేరా, రమేశ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## 10 నుంచి దోస్త్ ఇంట్రా కాలేజీ అడ్మిషన్లు

**హైదరాబాద్, వెలుగు:** దోస్త్ ద్వారా సీట్లు పొందిన విద్యార్థులు తాము చేరిన కాలేజీలోనే కోర్సు మార్చుకునేందుకు ఇంట్రా కాలేజీ ఫేజ్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 10 నుంచి 13 వరకు విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలని టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. ఈ నెల 14న సీట్ల కేటాయింపు ఉంటుందని చెప్పారు. విద్యార్థులు కోరుకున్న కోర్సులో సీట్లు ఖాళీగా ఉంటేనే, మెరిట్, రిజర్వేషన్ల ఆధారంగా సీట్లు కేటాయిస్తారు. ఒకవేళ ఇంట్రా కాలేజీ ఫేజ్‌లో కొత్త కోర్సు రాకపోతే, ప్రస్తుతం ఉన్న పాత సీటు అలాగే కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

నవతెలంగాణ బుధవారం 08 జులై 2026

# నేటి నుంచి పీజీ ఎంట్రెన్స్ పరీక్షలు

## 15 వరకు కొనసాగింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని 9 యూనివర్సిటీల్లో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీఈటీ)-2026 పరీక్షలు నేటి(బుధవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 15 వరకు పరీక్షలు కొనసాగుతాయి. పరీక్షలను. ప్రతి రోజు మూడు సెషన్లలో నిర్వహించనున్నారు. ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 1 గంటల నుంచి 2.30 వరకు, చివరి సెషన్ సాయంత్రం 4.30 నుంచి 6 గంటల వరకు జరుగుతాయి. సీపీఈటీని గతేడాది వరకు ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించగా ఈ ఏడాది ఆ బాధ్యతను ఉన్నత విద్యా మండలి కాకతీయ యూనివర్సిటీకి అప్పగించింది. సీపీఈటీ-2026కి ఈ ఏడాది సుమారు 53 వేల మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, తెలంగాణ, మహాత్మాగాంధీ, పాలమూరు, జేఎన్టీయూహెచ్, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం, డాక్టర్ మున్నూర్ స్టీన్ ఎల్క్ సైన్స్ విశ్వవిద్యాలయాల్లో పీజీ ప్రవేశాలకు సీపీఈటీని నిర్వహిస్తున్నారు. ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ, పీజీ డిప్లొమా కోర్సులతోపాటు 44 కోర్సుల్లో అడ్మిషన్ కోసం ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించనున్నారు. హైదరాబాద్‌తో పాటు వరంగల్, ఖమ్మం, కోదాడ, కరీంనగర్, ఆదిలాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.

ఈనాడు
సోమవారం జులై 6, 2026

# బీటెక్ కోర్ బ్రాంచీల సీట్లకు డిమాండ్

- ఈసీఈ, ఈఈఈ, సివిల్‌లకు అధికం
- యాజమాన్య కోటాలో అడిగేవారు భారీగా పెరిగారంటున్న కళాశాలలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఎన్నడూ లేనంతగా ఈసారి యాజమాన్య కోటా(బీ కేటగిరీ) కింద కోర్ బ్రాంచీలకు డిమాండ్ పెరిగింది. ముఖ్యంగా ఈసీఈతోపాటు ఈఈఈ, సివిల్ సీట్లు అడిగేవారు గణనీయంగా పెరిగారు. ఇప్పటివరకు సీఎస్ఈ, ఏఐఎంఎల్, డేటా సైన్స్ తదితర సీట్లకు యాజమాన్య కోటా కింద సాధారణ కళాశాలల్లో సైతం రూ.లక్షలు చెల్లించేవారు. ప్రస్తుత పరిస్థితి దానికి భిన్నంగా మారిందని కళాశాలల యాజమాన్యాలు చెబుతున్నాయి. కృత్రిమ మేధ ప్రభావం నేపథ్యంలో సాఫ్ట్‌వేర్ రంగంలో అనిశ్చితి నెలకొనడంతో పలువురు ఉద్యోగాల్లో స్థిరత్వాన్ని కోరుకుంటున్నారు. ఫలితంగా కోర్ బ్రాంచీల వైపు చూస్తున్నారని ఖమ్మంలోని ఓ కళాశాల యజమాని చెప్పారు. హైదరాబాద్, చుట్టుపక్కల కళాశాలలతోపాటు వరంగల్, కరీంనగర్, ఖమ్మం తదితర నగరాల్లోని కళాశాలల్లో కూడా వాటికి డిమాండ్ పెరిగినట్లు చెబుతున్నారు.

## ఇదీ పరిస్థితి...

✦ గతేడాది మెకానికల్ బ్రాంచీలో కన్వీనర్, యాజమాన్య కోటా కలిపి 12 సీట్లు నిండాయని, ఈసారి ఇప్పటివరకు యాజమాన్య కోటా కింద తొమ్మిది సీట్లు నిండాయని ఓ కళాశాల యజమాని చెప్పారు. 'గతంలో ఫస్టియర్‌లో నిండకపోతే.. ఈసెట్ ద్వారా వచ్చే పాలిటెక్నిక్ విద్యార్థులను లేటరల్ ఎంట్రీ ద్వారా భర్తీ చేసుకునేవాళ్లం. అంటే రెండో ఏడాదిలో చేరేవారు. ఒక ఏడాది ఫీజు నష్టపోయేవాళ్లం. ఈసారి ప్రథమ సంవత్సరంలో అధికంగా నిండే అవకాశం కనిపిస్తోంది. గతేడాది మెకానికల్ సీట్లు 30 నుంచి 60కి పెంచాం. అదిప్పుడు మంచిదైంది' అని ఆయన తెలిపారు.

✦ ఈసీఈలో కన్వీనర్, యాజమాన్య కోటా కలిపి మొత్తం సీట్లు సుమారు 17 వేల వరకు ఉన్నాయి. ఇక ఈఈఈలో 7 వేల లోపు, సివిల్‌లో 5 వేలు, మెకానికల్‌లో 4,500 మాత్రమే ఉన్నాయి. ఫలితంగా కొద్దిగా డిమాండ్ పెరిగినా మొత్తం సీట్లు భర్తీ అవుతాయి. గతేడాది కూడా ఈసీఈలో 80 శాతం భర్తీ అయ్యేవి. ఈసారి మరికొంత పెరగొచ్చు. కాకపోతే ఈఈఈ, సివిల్‌లో సీట్లు అధికంగా నిండే అవకాశముందని హైదరాబాద్‌కు చెందిన ఓ కళాశాల యజమాని అభిప్రాయపడ్డారు.

✦ పాలిటెక్నిక్ డిప్లొమాలో సైతం ఈసారి 4,500 సీట్లు పెంచినా కోర్ బ్రాంచీల్లో అధిక శాతం సీట్లు భర్తీ అయ్యాయని ఎప్‌సెట్ క్యాంపు అధికారి బి.శ్రీనివాస్ తెలిపారు. ఇంజినీరింగ్‌లో కూడా బి కేటగిరీ కింద కోర్ బ్రాంచీల సీట్లను అడుగుతున్నారని ఆయన పేర్కొన్నారు.

✦ ఈసారి సీఎస్ఈ, ఐటీ సంబంధిత బ్రాంచీ సీట్లకు చిన్న కళాశాలల్లో డొనేషన్లు కొంతమొత్తం తగ్గాయని చెబుతున్నారు. ఈసీఈ సీట్లను గతేడాది డొనేషన్ లేకుండా ఇచ్చిన పలు కళాశాలలు ఈసారి రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నాయి. ఓ ప్రముఖ కళాశాల మెకానికల్ సీట్లకు సైతం డొనేషన్ రూపంలో రూ.5లక్షలు తీసుకుంటోంది.

# ప్రథమ ర్యాంకర్‌కు సీబీఐటీలో సీటు

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రథమ ర్యాంకు సాధించిన ఎం.రుషికి మాక్ సీట్ల కేటాయింపులో సీబీఐటీలో బీటెక్ సీటు దక్కింది. సీఎస్ఈలో సీటు పొందారు. ఒకవేళ ఈనెల 7వ తేదీలోపు ఆప్షన్లు మార్చుకుంటే తొలి విడత సీట్ల కేటాయింపులో కళాశాల మారేందుకు అవకాశం ఉంటుంది. తెలంగాణ ఏర్పాటు తర్వాత తొలి ర్యాంకర్ రాష్ట్రంలో చేరటం ఇదే మొదటిసారని చెబుతున్నారు. జేఈఈ మెయిన్ తొలి విడతలో అర్హత సాధించకపోవడం, తుది విడతకు హాజరుకాకపోవడంతో రుషి రాష్ట్రంలోనే ఇంజినీరింగ్ చదవనున్నారు.

# జేఎన్‌టీయూ సిరిసిల్ల కళాశాల టెక్స్‌టైల్ టెక్నాలజీ కోర్సు ఎత్తివేత

## విద్యార్థుల నుంచి ఆదరణ లేకపోవడమే కారణం

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని సిరిసిల్ల ఇంజినీరింగ్ కళాశాలలో ప్రవేశపెట్టిన బీటెక్ టెక్స్‌టైల్ టెక్నాలజీ కోర్సును ఎత్తివేశారు. విద్యార్థుల నుంచి ఆదరణ లేకపోవడంతో ఈ విద్యా సంవత్సరం(2026-27) నుంచి ఈ కోర్సుకు స్వస్తి పలుకుతూ జేఎన్‌టీయూహెచ్ నిర్ణయం తీసుకుంది. చేనేత వస్త్రాలకు సిరిసిల్ల ప్రసిద్ధి దృష్ట్యా ఈ కళాశాలలో 2021లో బీటెక్ టెక్స్‌టైల్ టెక్నాలజీ కోర్సును ప్రారంభించారు. తొలి ఏడాది నుంచి ఈ కోర్సుకు విద్యార్థుల నుంచి ఆదరణ లేకుండా పోయింది. ఆ కోర్సులో ఈడబ్ల్యూఎస్‌తో కలుపుకొని 66 సీట్లుండగా ఏ సంవత్సరం కూడా 10 మందికి మించి చేరలేదు. దానికితోడు ఆ కళాశాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నడుస్తుండటం, ఇప్పటికీ సొంత స్థలం కేటాయించకపోవడం, కనీసం కాంట్రాక్టు అధ్యాపకులను నియమించకపోవడంతో ఆ కళాశాలలో టెక్స్‌టైల్ టెక్నాలజీతోపాటు ఇతర కోర్సుల్లోనూ చేరే విద్యార్థుల సంఖ్య ఏటా తక్కువగా ఉంటోంది. తాజా మాక్ కౌన్సెలింగ్‌లో మెకానికల్‌లో 25 సీట్లే భర్తీ కావడం గమనార్హం.

ప్రభాత
వెలుగు
ఆదివారం | హైదరాబాద్
05.07.2026
www.v6velugu.com

# ఎప్ సెట్ 'మాక్' అలాట్ మెంట్

- 79,313 మందికి సీట్ల కేటాయింపు
- 5 నుంచి 7 వరకు ఆప్షన్ల మార్పు

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన ఎప్ సెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా 'మాక్' అలాట్ మెంట్ ఫలితాలను టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన విడుదల చేశారు. విద్యార్థులు https://tgeapcet.nic.in వెబ్‌సైట్‌లో తమ అలాట్ మెంట్ వివరాలను చూసుకోవచ్చని సూచించారు. తాము ఎంచుకున్న ఆప్షన్ల ప్రకారం ఏ కాలేజీలో సీటు వచ్చే చాన్స్ ఉందో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకే ఈ మాక్ అలాట్ మెంట్ నిర్వహించినట్టు తెలిపారు.



### సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు 89,785 మంది

**ఈ ఏడాది కౌన్సెలింగ్‌లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు 89,785 మంది హాజరుకాగా, 88,062 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చుకున్నారు. వీరంతా కలిసి మొత్తం 55,14,891 ఆప్షన్లను నమోదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్న 88,053 సీట్లకు గాను.. మాక్ అలాట్‌మెంట్‌లో 79,313 సీట్లను కేటాయించారు. ఇంకా 8,740 సీట్లు ఖాళీగా ఉన్నాయి.రెండు ప్రైవేట్ వర్సిటీల్లోని 1,367 సీట్లు 100 శాతం భర్తీ అయ్యాయి.**

**కంప్యూటర్ సైన్స్ కోర్సులకు జై**

కోర్సుల వారీగా చూస్తే.. కంప్యూటర్ సైన్స్ అనుబంధ కోర్సులకే విద్యార్థులు జై కొట్టారు. సీఎస్ఈ, ఐటీ విభాగంలో 93 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. ఏఐ, కంప్యూటర్ ఇంజినీరింగ్ కోర్సుల్లో 100 శాతం సీట్లు నిండాయి. ఎలక్ట్రానిక్స్ విభాగంలో 85 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. సివిల్ అండ్ మెకానికల్‌లో 80 శాతం సీట్లు భర్తీ కాగా.. కెమికల్, అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ లాంటి ఇతర కోర్సుల్లో 82 శాతం సీట్లు నిండాయి. కాగా, మాక్ అలాట్ మెంట్ అనేది కేవలం అవగాహన కోసం మాత్రమేనని అధికారులు ప్రకటించారు. మాక్ అలాట్ మెంట్ చూసుకున్న తర్వాత విద్యార్థులు తమ ఆప్షన్లలో ఏవైనా మార్పులు చేయాలనుకుంటే ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు అవకాశం ఉంటుంది. ఒకవేళ మాక్ అలాట్‌మెంట్‌లో వచ్చిన కాలేజీపై సంతృప్తిగా ఉంటే, ఎలాంటి మార్పులు చేయాల్సిన అవసరం లేదు. పాత ఆప్షన్లనే మొదటి విడత ఫైనల్ అలాట్ మెంట్ కోసం పరిగణనలోకి తీసుకుంటారు.

మన తెలంగాణ
ఆదివారం 5, జులై 2026

# మాక్ కౌన్సెలింగ్‌లో 79వేల ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు

- 7 వరకు వెబ్ ఆప్షన్లు మార్చుకునేందుకు అవకాశం
- 10న తొలి విడత సీట్ల కేటాయింపు

మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌లో శనివారం(జులై 4) మాక్ సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తయ్యింది. ఎప్‌సెట్ ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా సీట్ల భర్తీ ప్రక్రియపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు గత ఏడాది నుంచి జెఇఇ అడ్వాన్స్‌డ్ తరహాలో మాక్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ మాక్ కౌన్సెలింగ్‌లో సీట్ల కేటాయింపు కూడా చేశారు. అయితే ఇది తుది సీట్ల కేటాయింపు కాదు. ఈ సీట్ల కేటాయింపును ఎప్‌సెట్ తొలి విడత సీట్ల కేటాయింపుగా భావించవద్దని ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన వివరించారు. శనివారం సాయంత్రం బి.టెక్ మాక్ సీట్ల కేటాయింపు చేయగా, ఆదివారం(జులై 5) నుంచి ఈ నెల 7వ తేదీ వరకు విద్యార్థులు వెబ్ ఆప్షన్లు మార్చుకోవడానికి అవకాశం కల్పించారు. మాక్ సీట్ల కేటాయింపు తర్వాత అవసరమైతే విద్యార్థులు వెబ్ ఆప్షన్లు మార్చుకోవచ్చు. ప్రాథమిక అంచనా ప్రకారం వచ్చే అవకాశమున్న సీటు నచ్చకపోయినా, ఇతర కళాశాలలో మెరుగైన సీటు కోరుకున్నా వెబ్ ఆప్షన్లను పునఃసమీక్షించుకుని విద్యార్థులు ప్రాధాన్య క్రమాన్ని మార్చుకోవచ్చు. ఒకవేళ అభ్యర్థి ప్రాథమిక సీట్ల కేటాయింపులో మార్పులు అవసరం లేదని భావిస్తే తొలుత ఇచ్చిన ఆప్షన్లనే పరిగణనలోకి తీసుకుని సీట్లు కేటాయిస్తారు. ఈ నెల 10వ తేదీన సీట్ల కేటాయింపు జరుగనుంది.

## మాక్ కౌన్సెలింగ్‌లో 90 శాతం సీట్లు భర్తీ

ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో మాక్ సీట్ల కేటాయింపులో 90 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. రాష్ట్రంలో కన్వీనర్ కోటా కింద 175 కాలేజీల్లో మొత్తం 88,053 సీట్లు అందుబాటులోకి ఉండగా, 79,313 సీట్ల కేటాయింపు జరిగింది. 8740 ఇంజనీరింగ్ సీట్లు ఖాళీగా మిగిలాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 21 యూనివర్సిటీ కళాశాలల్లో 6348 సీట్లు అందుబాటులో ఉండగా, 5381 సీట్లు కేటాయించారు. 967 సీట్లు ఖాళీగా మిగిలాయి. రెండు ప్రైవేట్ యూనివర్సిటీలలో 1367 సీట్లు అందుబాటులో ఉండగా, 100 శాతం సీట్లు కేటాయించారు. 151 ప్రైవేట్ కళాశాలల్లో 80,127 సీట్లు అందుబాటులో ఉండగా, 72,458 సీట్లు కేటాయించారు. ప్రైవేట్ కళాశాలల్లో 7,669 సీట్లు ఖాళీగా మిగిలాయి. మాక్ కౌన్సెలింగ్‌లో 8,740 మంది విద్యార్థులు ఆప్షన్లు ఇచ్చినా వారికి ఏ కాలేజీలోనూ సీటు రాలేదు.

## రికార్డు స్థాయిలో వెబ్ ఆప్షన్లు నమోదు

రికార్డు స్థాయిలో 5514891 వెబ్ ఆప్షన్లు నమోదయ్యాయి. ఈసారి విద్యార్థులు గతంలో కంటే ఎక్కువ వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నారు. అంటే విద్యార్థులు ఈసారి ఎక్కువ ఛాయిస్ ఇస్తూ ఆప్షన్లు నమోదు చేసుకున్నట్లు అర్థమవుతోంది. ఈ విద్యాసంవత్సరం మొత్తం 89,785 మంది విద్యార్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కాగా, అందులో 88,062 మంది వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నారు.

## కంప్యూటర్ సైన్స్.. కోర్సులకు మొగ్గు

మొదటి విడత ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపులో కంప్యూటర్ సైన్స్, ఐటి అనుబంధ బ్రాంచీలకే విద్యార్థులు అత్యధికంగా వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నట్లు తెలిసింది. అధిక శాతం మంది కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్(సిఎస్ఇ)కోర్సులను, టాప్ టెన్ కాలేజీలను మొదటి ఆప్షన్‌గా ఎంపిక చేసుకున్నట్లు కనిపిస్తోంది. అందులోనూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డాటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ బ్రాంచీలకు ప్రాధాన్యమిచ్చారు.

హైదరాబాద్, ఆదివారం 5 జూలై 2026

నమస్తే తెలంగాణ

# ఇంజినీరింగ్‌లో 79,313 సీట్లు భర్తీ

**7వ తేదీ వరకు ఆప్షన్ల మార్పునకు చాన్స్**

హైదరాబాద్, జూలై 4 (నమస్తే తెలంగాణ) : ఇంజినీరింగ్ కోర్సుల్లో ఈసారి 90% కన్వీనర్ కోటా సీట్లు భర్తీ అయ్యాయి. 88,053 సీట్లకు 79,313 సీట్లు నిండాయి. శనివారం ఎప్‌సెట్ మొదటి విడత మాక్ సీట్లను కేటాయించారు. 89,785 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకాగా, 88,062 మంది వెబ్ ఆప్షన్లు ఎంచుకున్నారు. మాక్ సీట్ల కేటాయింపు తర్వాత 8,740 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఇది తాత్కాలిక కేటాయింపు మాత్రమే. విద్యార్థులు ఈ సీట్ల పట్ల సంతృప్తికరంగా లేకపోతే ఈ నెల 7వ తేదీలోగా ఆప్షన్లు మార్చుకోవచ్చు. ఈ నెల 10లోపు తొలి విడత అలాట్‌మెంట్ ఉంటుంది.

# డిగ్రీ ఫస్టియర్‌లో 1.38లక్షల సీట్లు భర్తీ

హైదరాబాద్, జూలై 4 (నమస్తే తెలంగాణ) : డిగ్రీ ఫస్టియర్‌లో ఇప్పటి వరకు 1.38లక్షల సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్) రిపోర్టింగ్ గడువు శనివారంతో ముగిసింది. మూడు విడతల కౌన్సెలింగ్ తర్వాత ఆన్‌లైన్‌లో 1,17 658 మంది, ఆఫ్‌లైన్‌లో 21,024 చొప్పున మొత్తంగా 1,38,692 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు. ఈ నెలలోనే ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు జరుగనున్నది. ఆ తర్వాత సీట్లు రాని వారు డిగ్రీ వైపు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. 708 కాలేజీల్లో 3,70,509 సీట్లకు ప్రస్తుతం 1.38లక్షల సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. 1.56,531 మంది సెల్ఫ్‌రిపోర్ట్ చేసినా.. కాలేజీల్లో రిపోర్ట్ చేసిన వారు 1,38,692 మంది మాత్రమే కావడం గమనార్హం. అంటే 17,839 మంది సీట్లు వదులుకున్నారు.

నవతెలంగాణ ఆదివారం 5 జులై 2026

# ఇంజినీరింగ్ మాక్ సీట్ల కేటాయింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంజినీరింగ్ సీట్ల తొలి విడత కౌన్సిలింగ్ కు సంబంధించిన మాక్ సీట్ల అలాట్ మెంట్ ను ఉన్నత విద్యా మండలి అధికారులు శనివారం సాయంత్రం ప్రకటించారు. రాష్ట్రంలో 179 కళాశాలల్లో కన్వీనర్ కోటా కింద 88,553 సీట్లు ఉండగా, అందులో 79,658 సీట్లను కేటాయించారు. వెబ్ ఆప్షన్ ఇచ్చినప్పటికీ 8,700 మందికి సీట్లను కేటాయించలేదు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు (ఈడబ్ల్యూఎస్) కేటగిరీలో 6,120 సీట్లు కేటాయించారు. మాక్ సీట్ల కేటాయింపు ఆధారంగా అభ్యర్థులు ఈ నెల 10వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లను మార్చుకునేందుకు అవకాశం కల్పించారు. ఈ నెల 10న మొదటి విడత సీట్లను కేటాయించనున్నారు. విద్యార్థులు తమ లాగిన్ వివరాలను ఎంటర్ చేయడం ద్వారా మాక్ సీట్ అలాంట్ మెంట్ ఆర్డర్ ను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. కాలేజీ, కోర్సుల వారీగా మాక్ సీట్ల కేటాయింపు వివరాలను వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచారు.

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ ● ఆదివారం 5 జూలై 2026

# ఇంజనీరింగ్‌లో 90శాతం సీట్లు భర్తీ!

- ఎప్‌సెట్ మాక్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు
- కోస్గి ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో సగం సీట్లే భర్తీ
- ప్రైవేటు వర్సిటీల్లో 100శాతం, కాలేజీల్లో 90శాతం భర్తీ
- మిగిలిన 8,740 సీట్లు.. సీట్లు రాని 8,740 మంది

హైదరాబాద్ సిటీ, జూలై 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ విద్యా సంస్థల్లో ప్రాథమిక సీట్ల కేటాయింపు (మాక్ అలాట్‌మెంట్) జాబితాను సాంకేతిక విద్యా మండలి శనివారం విడుదల చేసింది. దీని ప్రకారం.. రాష్ట్రంలో మొత్తం 175 ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో కన్వీనర్ కోటా కింద 88,053 సీట్లుండగా.. సీట్లు 79,313 సీట్లు భర్తీ అవుతున్నట్లు అధికారులు తెలిపారు. 8,740 సీట్లు మిగలగా, ఆప్షన్లు పెట్టుకున్న అభ్యర్థుల్లో 8,740 మందికి సీట్లు రాలేదు. అయితే ఇది కేవలం అభ్యర్థుల అవగాహన కోసమే (ప్రాబబుల్ అలాట్‌మెంట్) నని.. ఏదైనా మార్పు చేసుకోవాలనుకునే అభ్యర్థులు ఈ నెల 7వ తేదీ లోగా ఆప్షన్లు ఇచ్చుకోవాలని అధికారులు సూచించారు. 10వ తేదీ నాటికి తొలివిడత కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు ఉంటుందని వెల్లడించారు. అభ్యర్థులు పెద్దగా మార్పులేమీ చేసుకోకుంటే.. దాదాపుగా ఇవే కేటాయింపులు ఉండే అవకాశం ఉందని తెలిపారు. కాగా, విద్యార్థులు పెట్టుకున్న ఆప్షన్ల ప్రకారం.. మొత్తంగా 90శాతం ఇంజనీరింగ్ సీట్లు భర్తీ అవుతున్నాయి. అయితే రాష్ట్రంలోని ఏకైక ప్రభుత్వ (కోస్గి) ఇంజనీరింగ్ కళాశాలో సగం సీట్లే భర్తీకాగా.. రెండు ప్రైవేటు యూనివర్సిటీల్లోని 100శాతం సీట్లు నిండుతున్నాయి. ప్రభుత్వ వర్సిటీల్లోని సీట్లలో 85శాతం, ప్రైవేటు కాలేజీల్లో 90శాతం సీట్లు భర్తీ అవుతున్నాయి. మాక్ అలాట్‌మెంట్ ప్రకారం.. ఈ ఏడాది 6,261 మంది అభ్యర్థులు ఈడబ్ల్యూఎస్ కోటా కింద 10శాతం సీట్లు పొందుతుండటం గమనార్హం.

### అభ్యర్థుల చూపు కంప్యూటర్ సైన్స్ వైపే..

ఐటీ రంగంలో జాబ్ మార్కెట్ బాగోలేదన్న అభిప్రాయాలున్నా.. చాలా మంది కంప్యూటర్ సైన్స్, సంబంధిత కోర్సుల వైపే మొగ్గు చూపుతున్నట్లు స్పష్టమవుతోంది. కోర్సుల వారీగా చూస్తే.. సీఎస్ఈ సీట్లు 95శాతం, సీఎస్ఈ ఏఐఎంఎల్ 93శాతం, సీఎస్ఈ సైబర్ సెక్యూరిటీ 98శాతం, సీఎస్ఈ బిజినెస్ సిస్టమ్ సీట్లు 99శాతం నిండుతున్నాయి. కొద్దిమొత్తంలో ఉన్న సీఆర్‌సీ, సీఐటీ సీట్లతోపాటు బయో మెడికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలిమాటిక్స్, వీఎల్ఎస్ఐ డిజైన్, ఇన్‌స్ట్రుమెంటేషన్, మెటలర్జికల్ ఇంజనీరింగ్, మెకట్రానిక్స్, ఆటోమొబైల్ వంటి కోర్సుల్లో 100శాతం సీట్లు భర్తీ అయ్యాయి. ఇక చాలా కాలం తర్వాత అత్యధికంగా మెకానికల్ ఇంజనీరింగ్ సీట్లలో 76శాతం, సివిల్ ఇంజనీరింగ్‌లో 81శాతం సీట్లు భర్తీ కావడం గమనార్హం.

# జేఎన్‌టీయూ కళాశాలలకు కొత్తకళ

## 6 కాలేజీల్లో 67మంది కాంట్రాక్టు అధ్యాపకుల నియామకం

హైదరాబాద్ సిటీ, జూలై 4 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలు సోమవారం నుంచి కొత్త కళను సంతరించుకోనున్నాయి. ప్రభుత్వ అనుమతితో హైదరాబాద్ క్యాంపస్‌లో గత రెండురోజులుగా జరుగుతున్న 67మంది కొత్త కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామక ప్రక్రియ శనివారంతో ముగిసింది. రాత పరీక్షలో ఎంపికైన అభ్యర్థులకు వర్సిటీ అడ్మిషన్ల విభాగంలో ఇంటర్వ్యూలను (ఇన్-కెమెరా) నిర్వహించారు.



ఇంటర్వ్యూకు హాజరైన అభ్యర్థితో మాట్లాడుతున్న జేఎన్‌టీయూ వీసీ, ఇతర ఉన్నతాధికారులు

### 185 మంది పోటీ..

67 కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల ఖాళీల భర్తీకి ఆన్‌లైన్ పరీక్షల అనంతరం 185మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. తుది ఎంపిక కోసం ఇంటర్వ్యూలు నిర్వహించగా, ఈ ప్రక్రియను పర్యవేక్షించేందుకు కంప్యూటర్ సైన్స్, మెకానికల్ విభాగాలకు చెందిన ఇద్దరు ప్రొఫెసర్లను స్పెషల్ అబ్జర్వర్లుగా వీసీ నియమించారు. ఈ సందర్భంగా వీసీ కిషన్‌కుమార్ రెడ్డి 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ, కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో అనుబంధ కళాశాలలకు ఆచార్యుల కొరత లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పీహెచ్‌డీ డాక్టరేట్లు, జాతీయ, రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ అర్హతా పరీక్షలు పాసైన అధ్యాపకులు కూడా జేఎన్‌టీయూ అనుబంధ ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో పనిచేసేందుకు మొగ్గుచూపడం విశేషమన్నారు. కొత్త అధ్యాపకుల నియామకంతో అనుబంధ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కంప్యూటర్ సైన్స్‌కే తొలి ప్రాధాన్యం

- ఇంజినీరింగ్‌లో 79,313 సీట్లకు మాక్ కేటాయింపులు
- తొలివిడత.. 7 వరకు ఆప్షన్లు మార్చుకునే అవకాశం
- 10లోగా ఎప్‌సెట్ తొలివిడత తుది కేటాయింపులు
- మాక్ కేటాయింపులన్నీ తాత్కాలిక అంచనాలే: కన్వీనర్ ఎ.శ్రీదేవసేన

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజినీరింగ్ కోర్సుల్లో కంప్యూటర్ సైన్స్, ఐటీ ఆధారిత కోర్సులకు ఎక్కువ డిమాండ్ ఉంది. కొత్తగా ప్రవేశాలు కోరుకుంటున్న విద్యార్థులు కంప్యూటర్‌సైన్స్, అనుబంధ కోర్సులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎప్‌సెట్ ఇంజినీరింగ్ సీట్ల భర్తీకి నిర్వహించిన తొలివిడత కౌన్సెలింగ్ మాక్‌సీట్ల కేటాయింపు వివరాలు శనివారం వెల్లడయ్యాయి. రాష్ట్రంలోని 175 కళాశాలల్లో కన్వీనర్ కోటాలో అన్ని బ్రాంచీల్లో కలిపి మొత్తం 88,053 సీట్లు అందుబాటులో ఉంటే.. మాక్ కేటాయింపుల్లో 79,313 సీట్ల(90శాతం) కేటాయించినట్లు కన్వీనర్ ఎ.శ్రీదేవసేన తెలిపారు. ఇంజినీరింగ్‌లో 8,740 సీట్లు ఖాళీగా ఉన్నట్లు వివరించారు. సీట్ల కోసం 8,740 మంది ఆప్షన్లు ఇచ్చినా సీటు లభించలేదని, ఈడబ్ల్యూఎస్ కోటాలో 6261మంది సీట్లు పొందారని పేర్కొన్నారు. మాక్‌సీట్ల కేటాయింపు తాత్కాలిక అంచనా మాత్రమే అని స్పష్టం చేశారు. విద్యార్థులు ఈనెల 5 నుంచి 7 వరకు తమ ఆప్షన్లు మార్చుకోవచ్చని, ఈ ఆప్షన్లకు అనుగుణంగా ఈ నెల 10లోగా తొలివిడత సీట్ల కేటాయింపులు జరుగుతాయన్నారు.

## మాక్ కేటాయింపులు ఇలా...

■ కంప్యూటర్‌సైన్స్, అనుబంధ కోర్సులు: ఈ కేటగిరీలో మొత్తం 19 రకాల కోర్సులు ఉన్నాయి. వీటిలో మొత్తం 62,509 సీట్లు ఉంటే.. మాక్ కేటాయింపుల్లో 58,052 సీట్లు(93 శాతం) భర్తీ అయ్యాయి. ఇంకా 4457 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ సీట్ల భర్తీలో ఏఐ, సీఎంఈ, సీఎస్ఎన్, ఆర్ఏఐ, సీఎస్‌బీ, సీఎస్‌సీ, సీఎస్‌ఈ, సీఎస్‌వో, సీఎస్‌ఎం, సీఎస్‌డీ, ఏఐఎం, ఐఎన్‌ఎఫ్, ఏఐడీ, సీఐసీ కోర్సుల్లో 75 శాతానికిపైగా సీట్లు భర్తీ అయ్యాయి. డేటాసైన్స్‌లో 66 సీట్లు ఉంటే.. 6 సీట్లు కేటాయించింది. 60 ఖాళీగా ఉన్నాయి. అత్యధికంగా కంప్యూటర్ సైన్స్(సీఎస్ఈ) కోర్సులో మొత్తం 29,519 సీట్లకు 28,009 సీట్లు భర్తీ అయ్యాయి.

■ ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ విభాగాలకు చెందిన ఎనిమిది కోర్సుల్లో కలిపి 17,054 సీట్లు ఉంటే.. మాక్‌సీట్లలో 14,469(85శాతం) కేటాయింపులు జరిగాయి. ఇంకా 2585 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ ఏడాది ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ కోర్సులో మొత్తం 11,725 సీట్లుంటే, 10,453 సీట్లు భర్తీ అయ్యాయి.

■ సివిల్, మెకానికల్, ఇతర అనుబంధ కోర్సులు మొత్తం పది విభాగాల్లో కలిపి 7455 సీట్లు ఉంటే, 5947 సీట్లు(80శాతం) భర్తీ అయ్యాయి. ఇంకా 1508 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

■ ఇతర ఇంజినీరింగ్ విభాగంలో 11 కోర్సులు ఉన్నాయి. ఇందులో 1035 సీట్లు ఉంటే.. 845 సీట్లు (82 శాతం) భర్తీ అయ్యాయి. కెమికల్, జియో ఇన్ఫర్మాటిక్స్, అగ్రికల్చర్ ఇంజినీరింగ్, ఫుడ్ టెక్నాలజీ, టెక్స్‌టైల్ టెక్నాలజీలో సీట్లన్నీ భర్తీ అయ్యాయి.

మరికొన్ని వివరాలు www.eenadu.netలో...

ఈనాడు
శనివారం జులై 4, 2026

నేడు ఇంజినీరింగ్

# మాక్ సీట్ల కేటాయింపు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజినీరింగ్ సీట్ల భర్తీకి నిర్వహించిన తొలివిడత కౌన్సెలింగ్‌లో శనివారం మాక్‌సీట్లు కేటాయించనున్నారు. రాష్ట్రంలోని 179 కళాశాలల్లో కన్వీనర్ కోటా కింద విద్యార్థులకు 89వేలకు పైగా సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఎప్‌సెట్-26 కౌన్సెలింగ్ కోసం దాదాపు 94వేల మంది స్లాట్‌బుకింగ్ చేసుకున్నారు. సీట్ల కోసం 88వేల మంది అభ్యర్థులు ఆన్‌లైన్లో ఆప్షన్లు నమోదు చేశారు. షెడ్యూలు ప్రకారం ఈ నెల 4న మాక్‌సీట్ల కేటాయింపు జరుగుతుంది. అభ్యర్థికి వచ్చిన ర్యాంకు, కేటగిరీ, రిజర్వేషన్ ఆధారంగా ప్రాథమికంగా ఏ కళాశాల, ఏ కోర్సులో సీటు వస్తుందో తెలుస్తుంది. ప్రాథమిక అంచనా ప్రకారం వచ్చే అవకాశమున్న సీటు నచ్చకున్నా, ఇతర కళాశాలలో మెరుగైన సీటు కోరుకుంటే ఆప్షన్లను పునఃసమీక్షించుకుని ప్రాధాన్య క్రమాన్ని మార్చుకోవచ్చు. ఈ పునస్సమీక్ష కోసం ఈ నెల 5 నుంచి 7 వరకు అవకాశం ఉంటుంది. ఒకవేళ అభ్యర్థి ప్రాథమిక సీట్ల కేటాయింపులో మార్పులు అవసరం లేదని భావిస్తే తొలుత ఇచ్చిన ఆప్షన్లనే పరిగణనలోకి తీసుకుని సీట్లు కేటాయిస్తారు. తొలివిడత సీట్ల కేటాయింపు ఈ నెల 10న వెల్లడిస్తామని, ప్రవేశాలకు 14 తుది గడువుగా ఉంటుందని ఇప్పటికే షెడ్యూలులో తెలిపారు.

హైదరాబాద్ ● శనివారం 4 జూలై 2026 ఆంధ్రజ్యోతి

# బీటెక్ విద్యార్థులకు గ్రేస్ మార్కులు!

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ అనుబంధ, ప్రైవేటు అఫిలియేటెడ్ ఇంజనీరింగ్ కాలేజీల్లో చదువుతున్న బీటెక్ విద్యార్థులకు గ్రేస్ మార్కులు ఇవ్వాలని వర్సిటీ యాజమాన్యం నిర్ణయించింది. విద్యార్థి సంఘాలు చేసిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. వర్సిటీ ఆర్22 రెగ్యులేషన్స్‌ను వర్సిటీ అధికారులు తాజాగా సవరించారు. బీటెక్‌తో పాటు ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల విద్యార్థులకు కూడా మొత్తం మార్కుల్లో 0.15% గ్రేస్‌మార్కులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

ఈనాడు

శుక్రవారం జులై 3, 2026

# 8 నుంచి పీజీ ప్రవేశ పరీక్షలు

## తొలిసారి నిర్వహిస్తున్న కేయూ



కన్వీనర్
కట్ల రాజేందర్

కేయూ క్యాంపస్, కేయూ సర్కిల్: రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లోని పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి పీజీ ప్రవేశ పరీక్ష (సీపీ గెట్-2026) నిర్వహణకు కాకతీయ విశ్వవిద్యాలయం ఏర్పాట్లు చేసింది. వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం చొరవతో సీపీ గెట్ నిర్వహించే అవకాశం తొలిసారి కేయూకు దక్కింది. వాణిజ్యశాస్త్ర ఆచార్యుడు, పరీక్షల నియంత్రణాధికారి కట్ల రాజేందర్‌ను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సీపీ గెట్-2026 కన్వీనర్‌గా నియమించింది.

**52,929 మంది:** రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, తెలంగాణ, మహాత్మాగాంధీ, పాలమూరు, జేఎన్టీయూ, వీరనారి చాకలి ఐలమ్మ, డా.మన్మోహన్‌సింగ్ ఎర్త్‌సైన్సెస్ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ, పీజీ ఐదేళ్ల కోర్సుతోపాటు 44 కోర్సులకు ప్రవేశ పరీక్ష రాసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 52,929 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 8 నుంచి 15 వరకు రోజుకు మూడు విడతలుగా కంప్యూటర్ ఆధారిత (ఆన్‌లైన్) పరీక్షలు నిర్వహించనున్నారు.

**12 కేంద్రాలు:** హైదరాబాద్ ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్, వరంగల్, ఖమ్మం, కోదాడ, కరీంనగర్, ఆదిలాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. దరఖాస్తుదారులు https://cpget.tgche.ac.in/ నుంచి హాల్‌టికెట్లు పొందవచ్చని కన్వీనర్ కట్ల రాజేందర్ తెలిపారు.

హైదరాబాద్ • శుక్రవారం 3 జూలై 2026

ఆంధ్రజ్యోతి

# అడ్మిషన్ దరఖాస్తుల గడువు పొడిగించాలి

ఖైరతాబాద్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): టీజీసీహెచ్ఈ బీ కేటగిరి అడ్మిషన్ గడువును మరో 10 రోజులపాటు పొడగించాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ విద్యార్థి, యువజన నాయకులు కోరారు. గురువారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ సింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులు తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సైదులు, రాంకిషన్, సందీప్, భాను, శేఖర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ | హైదరాబాద్
శుక్రవారం 03 జులై 2026

# టీజీసీహెచ్ఈబీ-కేటగిరీ అడ్మిషన్ అప్లికేషన్ గడువు పొడిగించాలి

## హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మెన్‌కు ఎస్సీ, ఎస్టీ విద్యార్థి, యువజన సంఘం వినతి

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీజీసీహెచ్ఈ బీ-కేటగిరీ అడ్మిషన్ గడువు మరో పదిరోజులు పొడిగించాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ విద్యార్థి యువజన సంఘం డిమాండ్ చేసింది. ఈమేరకు గురు వారం సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ సింగ్ ఆధ్వర్యంలో తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి డిమాండ్ పత్రం అందజేశారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ సింగ్ మాట్లాడుతూ పిజిఈఏపిసెట్ ఫస్ట్ఫేజ్ రిలీజ్ కాకముందే బి-కేటగిరీ నోటిఫికేషన్ రావడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో గందరగోళం నెలకొందన్నారు. కావున బికేటగిరి ఆన్లైన్ అప్లికేషన్ గడువు మరో 10రోజులు పొడిగించి, మెరిట్ విద్యార్థులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి విద్యార్థి ప్రతి ఇంజనీరింగ్ కళాశాలలో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని కోరగా చైర్మన్ సానుకూలంగా స్పందించి, బాధ్యతగా బహిరంగ ర్యాటిఫికేషన్ చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసిన సందర్భంగా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యార్థులు, తల్లిదండ్రుల తరుపున సర్దార్ సింగ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సైదులు, రాంకిషన్, సందీప్, బాను, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



దిశ
గురువారం, జులై 02, 2026




# రూ.15 వేలకే ఫేక్ సర్టిఫికెట్లు!

- ఓయూ పరిధిలో భారీ ప్రాజెక్టు స్కామ్
- ఎంబీఏ, ఎంసీఏ కాలేజీలపై వరుస ఫిర్యాదులు
- 26 కాలేజీల్లో నకిలీ వ్యవహారంపై అధికారులకు అండదండలు

**దిశ, తెలంగాణ బ్యూరో:**
ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పలు ఎంబీఏ, ఎంసీఏ కాలేజీల్లో జరుగుతున్న అక్రమాలు ఇప్పుడు తీవ్ర సంచలనం రేపుతున్నాయి. విద్యార్థులు కోర్సు పూర్తి చేయడానికి సమర్పించాల్సిన ప్రాజెక్టు రిపోర్టులు, ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్ల చుట్టూ ఒక పెద్ద నకిలీ దందా నడుస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందుతున్నాయి.

## డబ్బులిస్తే కష్టపడకుండానే..

విశ్వసనీయ సమాచారం ప్రకారం.. విద్యార్థులు ఎలాంటి కష్టం పడకుండా, ఇంటర్న్‌షిప్ చేయకుండానే కేవలం రూ.15వేలు చెల్లిస్తే చాలు సిద్ధంగా ఉన్న నకిలీ ప్రాజెక్టు రిపోర్టులు, నకిలీ ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్లను చేతిలో పెడుతున్నారు. కొన్ని కాలేజీ యాజమాన్యాలు, కన్సల్టెంట్లు కలిసి ఈ దందాను యథేచ్ఛగా సాగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. హైదరాబాద్ దిల్‌సుఖ్ నగర్‌లోని మూడు జీరాక్స్ సెంటర్లు, అమీర్‌పేట్‌లోని ఒక ప్రముఖ ఎంబీఏ కాలేజీల్లో ఈ దందాను ఇద్దరు ఏజెంట్ల సహకారంతో నడుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఓయూ పరిధిలో మొత్తం 109 ఎంబీఏ, 33 ఎంసీఏ కాలేజీలు అనుబంధంగా కొనసాగుతున్నాయి. అందులో సుమారు 70 నుంచి 80 కాలేజీల్లో ఈ ప్రాజెక్టు దందా బహిరంగంగానే సాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ దందా ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ఉద్యోగాల వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు ఎదుర్కోక తప్పదంటూ ఆయా కంపెనీల హెచ్ఆర్ మేనేజ్మెంట్లు హెచ్చరిస్తున్నాయి.

## ఓయూ వీసీకి ఫిర్యాదు

ప్రస్తుతం ఓయూ పరిధిలోని దాదాపు 26 కళాశాలల్లో ఈ నకిలీ ప్రాజెక్టుల వ్యవహారం జోరుగా సాగుతున్నట్లు ఓయూ వీసీకి సీజేఎస్ అధ్యక్షుడు డా.మాసారం ప్రేమ్ కుమార్ ఫిర్యాదు చేయడం అధికారిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంలో కొందరు యూనివర్సిటీ అధికారుల హస్తం కూడా ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సదరు కాలేజీలకు అధికారుల పూర్తి అండదండలు ఉండటం వల్లే, ఎలాంటి భయం లేకుండా ఈ నకిలీ సర్టిఫికెట్ల మార్కెట్ నడుస్తోందని పలుమార్లు ఫిర్యాదులు అందుతున్నాయి. సదరు విద్యాసంస్థలు కేవలం ఫీజు రీయింబర్స్‌మెంట్ లబ్ధిని పొందడమే ధ్యేయంగా నడుస్తున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. రెగ్యులర్ క్లాసులు నిర్వహించకుండా, అర్హులైన అధ్యాపకులను నియమించకుండా విద్యార్థులకు నకిలీ అటెండెన్స్ రికార్డులను సృష్టిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా, కేవలం యూనివర్సిటీ తనిఖీల సమయంలో మాత్రమే ప్రొఫెసర్లను చూపిస్తున్నారని, అధ్యాపకులకు జీతాలు చెల్లిస్తున్నట్లు తప్పుడు బ్యాంక్ స్టేట్‌మెంట్లను కూడా సృష్టిస్తున్నారని పేర్కొన్నారు.

ఈనాడు

గురువారం జులై 2, 2026

# తెలుగు అకాడమీ డైరెక్టర్‌గా భట్టు రమేశ్!

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ తెలుగు అకాడమీ నూతన డైరెక్టర్‌గా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఆచార్యుడు భట్టు రమేశ్ నియమితులుకానున్నారు. ఆ వర్సిటీ రిజిస్ట్రార్‌గా కూడా ఆయన పనిచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే ఆమోదం తెలిపినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో వారం రోజుల్లో జీఓ వెలువడనుందని తెలుస్తోంది.

హైదరాబాద్ • బుధవారం 1 జూలై 2026 ఆంధ్రజ్యోతి

# ఎప్‌సెట్ కౌన్సెలింగ్‌కు 50 వేల మంది దూరం

- ఫీజు చెల్లించి రాలేకపోయిన 3,500 మంది
- ధ్రువపత్రాల పరిశీలనకు గడువు పెంచాలని డిమాండ్

హైదరాబాద్ సిటీ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా ర్యాంకులు పొందిన అభ్యర్థులకు ధ్రువపత్రాల పరిశీలన మంగళవారంతో ముగిసింది. అయితే, ఈ కౌన్సెలింగ్ ప్రక్రియకు సుమారు 50 వేల మంది అభ్యర్థులు దూరంగా ఉండడం విద్యాశాఖ అధికారులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ ఏడాది ఎప్‌సెట్ ఇంజనీరింగ్ స్ట్రీమ్ పరీక్షలో మొత్తం 1.44 లక్షల మంది అర్హత సాధించగా, రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ కేంద్రాల్లో ధ్రువపత్రాల పరిశీలనకు 93,046 మందే స్లాట్స్ బుక్ చేసుకున్నారు. మరోవైపు, ఫీజు చెల్లించి తమ స్లాట్లు బుక్ చేసుకున్న వారిలోనూ సుమారు 3,500 మంది అభ్యర్థులు వెరిఫికేషన్‌కు హాజరు కాకపోవడం గమనార్హం. సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం విద్యార్హతలతో పాటు కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు అవసరం. అయితే, వివిధ జిల్లాల్లో ఆయా ధ్రువపత్రాల కోసం తహసీల్దారు కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించినప్పటికీ, వందలాదిమంది అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందలేదని తెలిసింది. కొత్తగా కుల ధ్రువీకరణ పత్రాల జారీకి రెవెన్యూ అధికారులు సుమారు నెలరోజుల సమయం తీసుకుంటున్నందున సదరు అభ్యర్థులకు సకాలంలో అవి అందలేదు. కీలకమైన ధ్రువపత్రాలు చేతికి అందకపోవడంతో వారంతా కౌన్సెలింగ్ ప్రక్రియకు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కొందరు అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు కౌన్సెలింగ్ కేంద్రాల వద్దకు వచ్చి, వెరిఫికేషన్ ప్రక్రియ గడువును మరింత పొడిగించాలని కోరుతున్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ జీవోపై స్టే పొడిగింపు

విద్యార్థి బ్యాంకు ఖాతాలోనే నేరుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్ము జమ చేసేలా ప్రత్యక్ష నగదు బదిలీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్-డీబీటీ) విధివిధానాలను ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో9 పై ఇచ్చిన స్టే ఉత్తర్వులను హైకోర్టు మంగళవారం పొడిగించింది. ఈ జీవోలోని పలు క్లాజులపై జూన్ 25న హైకోర్టు స్టే విధించగా దానిని జూలై 6వరకు పొడిగించింది. అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్‌రెడ్డి అందుబాటులో లేకపోవడం, ప్రభుత్వ న్యాయవాదులు దీనిపై స్పష్టత ఇవ్వకపోవడంతో స్టే ఉత్తర్వులను పొడిగిస్తూ ఆదేశాలు జారీచేసింది. తదుపరి విచారణ జూలై 6కు వాయిదాపడింది.

# ఇవేం ఇంటర్ కళాశాలలు?

**లైబ్రరీల్లో పుస్తకాల్లేవు.. ల్యాబ్‌లలో పరికరాలు లేవు ◆ ఇంటర్‌బోర్డు కార్యదర్శి అభిలాష అభినవ్**

ఈనాడు, హైదరాబాద్: "శౌచాలయాలకు తలుపు వేసి ఫొటోలు పెడుతున్నారు. కాగితంపై గ్రంథాలయం అని రాసి గోడలకు అతికించి దాన్ని లైబ్రరీ అంటున్నారు. ల్యాబ్‌లలో పరికరాలు కనిపించడం లేదు. నిబంధనల ప్రకారం పీజీ చదివిన వారే జూనియర్ కళాశాలల్లో అధ్యాపకులుగా అర్హులు. అందుకు భిన్నంగా డిగ్రీ చదివిన వారే పనిచేస్తున్నట్లు వివరాలు పంపారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా, నిబంధనలు పాటించకుండా ఉన్నాయి. అసలు ఇవేం ప్రైవేటు జూనియర్ కళాశాలలు?" అని ఇంటర్‌బోర్డు కార్యదర్శి అభిలాష అభినవ్ ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 1424 ప్రైవేటు కళాశాలలుండగా ఇప్పటివరకు 256కు మాత్రమే అనుబంధ గుర్తింపు(అఫిలియేషన్) ఇచ్చారు. దీనిపై ఇటీవల 'ఈనాడు' ప్రధాన పత్రికలో ఇంటర్‌బోర్డు ఇష్టారాజ్యం శీర్షికన కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. దీనిపై అభిలాష అభినవ్ స్పందించారు. కొన్ని కళాశాలలు అగ్నిమాపక శాఖ ఇచ్చినట్లుగా నకిలీ ఎన్‌ఓసీలు కూడా పంపించాయని చెప్పారు. క్రీడా స్థలాలు లేవని, పార్కింగ్ సౌకర్యం లేదని.. ముఖ్యంగా కనీస సదుపాయాలైన శౌచాలయాలు లేవని ఫొటోలను చూస్తే అర్థమవుతోందని తెలిపారు. అందుకే ఆయా డీఐఈఓలను మళ్లీ పరిశీలించాలని ఆదేశించామన్నారు. కొన్ని కళాశాలలకు సంబంధించి ఫైళ్లను తిరిగి వెనక్కి పంపామని తెలిపారు. అయితే డీఐఈఓలు మాత్రం తమకు ఇంకా ఆదేశాలు రాలేదని చెబుతుండటం గమనార్హం. మరి అఫిలియేషన్‌కు తుది గడువు లేదా అని ప్రశ్నించగా.. జులై 15వరకు చూస్తామని, ఆ తర్వాత కూడా నిబంధనల ప్రకారం ధ్రువపత్రాలు సమర్పించకపోతే జరిమానా విధిస్తామని అభినవ్ స్పష్టంచేశారు.

## 6 నుంచి బీఆర్క్ ప్రవేశాలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ఆర్కిటెక్చర్ కళాశాలల్లో ఈ విద్యా సంవత్సరానికి(2026-27) బీఆర్క్ ప్రవేశాల ప్రక్రియ జులై 6 నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్క్ ప్రవేశాల కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జులై 3న నోటిఫికేషన్ జారీ చేయాలని నిర్ణయించారు. రెండు విడతల ప్రవేశాల షెడ్యూల్‌ను ఖరారు చేశారు. తొలి విడత ప్రక్రియ ఆగస్టు 12వ తేదీతో ముగుస్తుంది. రెండో విడత ప్రక్రియ ఆగస్టు 19 నుంచి 25 వరకు కొనసాగుతుంది. ఆ తర్వాత కూడా సీట్లు ఖాళీగా ఉంటే స్పాట్ ప్రవేశాలు నిర్వహిస్తామని ప్రవేశాల కన్వీనర్ ఆచార్య డి.శర్మిల తెలిపారు. సెప్టెంబరు 1 నుంచి తరగతులు మొదలుకానున్నాయి.

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై మధ్యంతర ఉత్తర్వుల పొడిగింపు

- కౌంటరు దాఖలుకు గడువు కోరిన ప్రభుత్వం
- హైకోర్టులో విచారణ 6కు వాయిదా

ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్ కాలేజీల ఫీజులకు సంబంధించిన మార్గదర్శకాలతో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో 9లోని నాలుగు నిబంధనల అమలును తాత్కాలికంగా నిలిపివేస్తూ గత వారం ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు మంగళవారం మరోసారి పొడిగించింది. దీనికి సంబంధించి దాఖలైన పిటిషన్లలో కౌంటరు దాఖలు చేస్తామని, పిటిషనర్లకు ప్రతులు ఇవ్వడానికి జులై 6 వరకు గడువు కోరడంతో విచారణను అదే తేదీకి వాయిదా వేస్తూ అప్పటివరకు మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. ప్రభుత్వ కౌంటర్లపై రిప్లయ్ ఉంటే ఆలోగా దాఖలు చేయాలని పిటిషనర్లకు ఆదేశాలు జారీ చేసింది. దీర్ఘకాలం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకపోవడంతోపాటు, ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఫీజుల వసూలుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవోలను సవాలు చేస్తూ పలు కాలేజీలు పిటిషన్‌లు దాఖలు చేశాయి. వీటిపై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి మంగళవారం మరోసారి విచారణ చేపట్టారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్. రాహుల్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ కౌంటర్ల దాఖలుకు, ప్రతులు ఇవ్వడానికి మరికొంత గడువు కావాలని కోరారు. ఈ దశలో పిటిషనర్ల తరఫు న్యాయవాదులు జోక్యం చేసుకుంటూ.. అలాగైతే గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగించాలని కోరారు. వాదనలను విన్న న్యాయమూర్తి అన్ని పిటిషన్‌లపై జులై 6న విచారణ చేపడతామంటూ వాయిదా వేశారు.

## నేటితో ఇంజినీరింగ్ వెబ్ ఆప్షన్ల గడువు పూర్తి

**3 లేదా 4న మాక్ సీట్ల కేటాయింపు**

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ ధ్రువపత్రాల కౌన్సెలింగ్‌కు హాజరైన విద్యార్థులు కళాశాలలు, కోర్సులు ఎంచుకునే వెబ్ ఆప్షన్ల గడువు బుధవారం అర్ధరాత్రికి ముగియనుంది. మొత్తం 93,046 మంది ధ్రువపత్రాల పరిశీలనకు స్లాట్ బుక్ చేసుకోగా... వారిలో 89,516 మంది మాత్రమే హాజరయ్యారు. వారిలో మంగళవారం సాయంత్రం నాటికి 75,720 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చుకున్నారు. కన్వీనర్ కోటా కింద బీటెక్ సీట్లు 89,252 ఉన్నాయి. ఈ నెల 3 లేదా 4వ తేదీన మాక్ సీట్ల కేటాయింపు జరగనుంది. దాంతో విద్యార్థులు తమ ర్యాంకుకు ఎక్కడ సీట్లు వస్తుందో ప్రాథమికంగా నిర్ణయానికి రావొచ్చు. అంతేకాకుండా వెబ్ ఆప్షన్లు మార్చుకోవచ్చని ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు.

## రేపు కళాశాలల బంద్: జాజుల

నారాయణగూడ, న్యూస్‌టుడే: పాత పద్ధతిలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ ఐకాస ఆధ్వర్యంలో జులై 2న రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంద్ చేపట్టనున్నట్లు బీసీ ఐకాస ఛైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ వెల్లడించారు. గన్‌పార్కులోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద మంగళవారం బీసీ ఐకాస ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కళాశాలల బంద్ గోడపత్రికను ఆవిష్కరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడు బడ్జెట్‌లు ప్రవేశపెట్టినా 14 లక్షల మంది పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు రావాల్సిన రూ.7 వేల కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయలేదన్నారు. ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, సీపీఐ సీనియర్ నేత అజీజ్ పాషా, బీసీ నేతలు గుజ్జ కృష్ణ, కుల్కచర్ల శ్రీనివాస్, తాటికొండ విక్రమ్‌గౌడ్, జాజుల లింగంగౌడ్, కనకాల శ్యామ్ కుర్మా, నరేశ్ ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

దిశ®
బుధవారం
01-07-2026
హైదరాబాద్

# ఫీజు వసూళ్లపై మధ్యంతర ఉత్తర్వులు

**దిశ, తెలంగాణ బ్యూరో:**



ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు విచారణను ఈ నెల 6వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసులో విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని. గత విచారణలో జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులు తదుపరి విచారణ జరిగేంత వరకు కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఫీజు వసూళ్ల వ్యవహారంపై హైకోర్టు స్టే కొనసాగింపుతో సంబంధిత విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో నెలకొన్న అనిశ్చితి తాత్కాలిక ఉపశమనం లభించినట్లైంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన జీవో నంబర్ 9లోని పలు నిబంధనలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయరాదనే అంశానికి సంబంధించి ఆ జీవోలోని నాలుగు నిబంధనల అమలుపై హైకోర్టు గత విచారణలోనే తాత్కాలికంగా స్టే విధించింది. తాజాగా మంగళవారం జరిగిన విచారణలో.. ఆ మధ్యంతర ఉత్తర్వులు ఈ నెల 6న జరిగే తదుపరి విచారణ వరకు యథాతథంగా అమల్లో ఉంటాయని కోర్టు తేల్చిచెప్పింది.

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, బుధవారం 01 జూలై 2026



మాసబ్ ట్యాంక్‌లో ఉన్నత విద్యామండలి ఆఫీస్‌ను ముట్టడించిన ఏబీవీపీ కార్యకర్తలు

# ఫీజు బకాయిల కోసం విద్యార్థుల రణం

## ఉన్నత విద్యామండలిని ముట్టడించిన ఏబీవీపీ

హైదరాబాద్, జూన్ 30 (నమస్తే తెలంగాణ) : ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మంగళవారం మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలిని ముట్టడించింది. కార్యకర్తలను పోలీసులు గేట్ ఎదుటే ఆపగా కొందరు లోపలికి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొన్నది. కొందరు కార్యకర్తలకు స్వల్ప గాయాలయ్యాయి. ఎట్టకేలకు పోలీసులు కార్యకర్తలను అదుపులోకి తీసుకొన్నారు. రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా సర్కార్ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నదని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు ఆరోపించారు. అడ్మిషన్ సమయంలో పూర్తి ఫీజులు వసూలు చేయడం అన్యాయమని వాపోయారు. విద్యార్థి నాయకులపై లాఠీచార్జ్ చేయడాన్ని ఖండించారు.

మన తెలంగాణ
బుధవారం 1, జులై 2026

# ఉన్నత విద్యామండలి కార్యాలయాన్ని ముట్టడించిన ఎబీవీపీ



మనతెలంగాణ/ నాంపల్లి : ఎస్సీ ఎస్టీ,బీసీ విద్యార్థుల ఫీజుల రీఅంబర్స్‌మెంట్ స్కీంకి సంబంధించి బకాయిలు వెంటనే విడుదల చేయాలంటూ ఎబీవీపీ ఇచ్చిన పిలుపు ఉద్రిక్తతకు దారితీసింది. పేద విద్యార్థుల ఉన్నత చదువులను కాపాడాలి, పెండింగ్ ఫీజులు చెల్లించాలంటూ ఎబీవీపీ సోమవారం మాసాబ్ టాంక్ వద్ద రాష్ట్ర ఉన్నత విద్యామండలి ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా పోలీసులు వారిపై లాఠీలతో బాదడం, పలువురు గాయాలు, తోపులాటలు, వాగ్వావాదాలు, పరిస్థితి ఒక్కసారిగా గందరగోళంతో వేడెక్కింది. భారీగా ఆందోళనకారులు రావడం, రోడ్డుమీదనే బైఠాయించారు. అక్కడే విద్యార్థులు నినాదాలు చేస్తూ లోపలికి వెళ్లేందుకు యత్నించారు. ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమై వారిని నిలువరించారు. పోలీస్ జూలుం నశించాలంటూ ఆగ్రహం వెళ్లగక్కారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులను పోలీసులు బలవంతంగా ఈడ్చుకెళ్లి వ్యాన్‌లోకి తరలించి అరెస్టు చేశారు.

# TGCHE unveils new-age courses with NEP's local to global mission



## New courses come with multi-sectoral talent skill-sets tells TGCHE , Chief Prof Balakista Reddy enabler for high-growth sectors

VRC Phaniharan

HYDERABAD: The Telangana Council of Higher Education (TGCHE) goes into mission mode, launching new-age courses in line with the Telangana State government's ambitious agenda for a 1-trillion-USD economy.

Unlike the traditional BA,B.Com and B.Sc courses, the new courses range from food technology and agriculture to aviation, creating a multi-sectoral human capital pipeline to cater to the emerging industry demands in local and global markets.

When asked for the need for launching the new courses, TGCHE Chairman Prof Dr V Balakista Reddy said, "A degree must open doors to work, entrepreneurship, and public service, not just to another entrance test. The new courses share some common ground. Each one runs for six semesters. The new courses range from Airports, farms, hospitals, and ports to cybersecurity labs and tourist centres."

The main difference of the new courses from others is that they are multidisciplinary and trans-disciplinary, as each one integrates several disciplines rather than sticking to a single subject. Technology, law, management, public policy, and ethics enter the classroom together. Students regularly meet industry experts, government officials, and field practitioners.

The new course curriculum, embedded with internships, projects, study tours, and simulations, forms an essential part of the timetable, not a side activity. The programmes also align with the spirit of the National Education Policy 2020, placing greater emphasis on practical knowledge, flexible learning, and innovation. In short, the student moves through college as an active participant, not as a passive listener.

Take, for example, the BBA in Food Technology, Food Security, and Agricultural Management, which addresses national and international concerns related to emerging food security issues. The course covers food science, nutrition, processing, storage, packaging, quality standards, and retail operations. Learners gain exposure to artificial intelligence tools, smart farming equipment, and modern supply chains. This allows the development of a multi-sectoral-talent pool. This is aligned with the different industrial sector skill sets demanded by industries eyeing to set up their shops not only in Telangana but also anywhere in the country, as well as globally.

The TGCHE said that as part of the course, students visit farms, food factories, warehouses, and retail outlets. "They carry out projects on crop planning, waste reduction, safety checks, and market surveys. After graduation, they can look at roles in agribusiness firms, food processing companies, logistics operations, regulatory agencies, public nutrition schemes, and startups that work with farmers," Prof Balakista Reddy added.

Similarly, the BBA in Airport, Airline, Airspace, and Air Traffic Management turns the spotlight on aviation. Air travel across India continues to expand, and airports need professionals who understand the system from the runway to the cabin. The syllabus stretches across airport planning, airline operations, cargo management, safety regulations, digital navigation tools, and customer service. The students step into control rooms, terminals, and maintenance hangars. They use simulators that reproduce routine flights and emergency conditions. Frequent interaction with pilots, air traffic controllers, and ground staff adds real-world texture to classroom lessons.

In turn, it opens career options that include airport manager, airline operations executive, aviation safety officer, air cargo manager, ground handling supervisor, and aviation entrepreneur.

Likewise, cyber threats no longer stay hidden in technical corners. They reach banks, social media platforms, power grids, and government databases. The BA in Cybersecurity and Cyber Governance takes this new reality head-on. The new programme covers cyber law, digital evidence, online crime investigation, data protection, privacy rights, cyber risk management, and public policy. Students study how artificial intelligence tools support both attackers and defenders.

It was not just theoretical; rather, the students learn to track digital trails, assess vulnerabilities, and design response plans. The course encourages interaction with law enforcement agencies, regulators, banks, and technology firms. Graduates find opportunities as cybersecurity analysts, information security officers, data protection specialists, cybercrime investigators, and advisors to sectors such as fintech and telecom.

Until recently, what was being neglected for a long time was a highly in-demand field both in Telugu states and with a global perspective, which comes to the students of Telangana in the form of the BA in Defence and Security Studies. The programme looks at national and international security, strategic thought, military history, internal security, counterterrorism, border management, intelligence studies, and disaster response. Teaching combines theory with simulations, map exercises, and case studies of past conflicts and crises.

Students meet retired officers, strategic thinkers, and policy planners. They study how diplomacy, economics, technology, and media influence security decisions. Employment avenues include the armed forces, central armed police forces, intelligence and security agencies, disaster management organisations, think tanks, international bodies, and journalism, with a focus on defence and foreign affairs. In addition to the high-growth trajectory of the country's aviation and space sector, the TGCHE is introducing a new course aligned with another high-growth area: maritime trade. The maritime trade sector might seem distant to a landlocked state like Telangana. Yet it shapes the entire country's economy. The B.B.A. in Maritime Technology, Commerce, and Management brings the world of ports and ships into classrooms in Telangana. The syllabus spans shipping operations, marine logistics, and port management, as well as international trade law, marine insurance, environmental regulations, and digital tracking systems.

Prof Balakista Reddy said, "Students visit ports, dry ports, logistics parks, and export houses. They work on projects that study supply chains, cargo flows, and customs procedures. Career tracks open in port operations, shipping companies, freight-forwarding agencies, logistics firms, marine insurance, chartering, and international trade management."

The other programmes include the BBA in Hospital Administration and Healthcare Management, which covers hospital operations, health economics, human resource management, health institutions, quality assurance, accreditation, public health, insurance, digital health platforms, and patient safety.

The B.A. in Land, Agriculture, and Rural Development focuses on this vast field. The course covers land resources, soil science, irrigation, climate-resilient agriculture, natural resource management, farmer-producer organisations, rural entrepreneurship, gender issues, local governance, and digital land records. The BBA in Travel, Tourism and Hospitality Management builds new strengths for the growing sector with multi-sector skill sets. Behind these new offerings stands the Telangana Council of Higher Education, with a clear purpose. The council works with subject experts, industry partners, and academic leaders to shape curricula that stay current with technology and regulation. It encourages colleges to invest in laboratories, simulators, and digital tools. Higher education in the state need not follow old tracks that lead only to crowded job queues. These new undergraduate programmes open fresh routes into food systems, aviation, cyberspace, defence, hospitals, rural transformation, maritime trade, and tourism. The courses reward curiosity, discipline, and a spirit of service.

When students take full advantage of the new courses, and colleges keep the standard high, Telangana can look forward to a future in which "educated youth step out of campus ready for work, ready for innovation, and ready to contribute to the development of both the state and the nation," said Professor Balakista Reddy.